




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 46 వెల : 4 బుధవారం 29 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# తెలంగాణకు భారీగా పెట్టుబడులు రాక

## మంత్రులతో కలసి మీడియా సమావేశంలో సిఎం రేంవత్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి28:** తమ ప్రభుత్వం సాధించిన విజయాల్లో దావోస్ ఒప్పందాల సాధన అతి పెద్దదని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దావోస్ సదస్సు ద్వారా దాదాపు రూ. 1.80లక్షల కోట్ల పెట్టుబడులు సాధించినట్టు చెప్పారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. అయితే కొందరు దీనిని జీర్ణించుకోలేక వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నారని సిఎం మండిపడ్డారు. సచివాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఎం ర ఏవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడారు. ప్రభుత్వంపై కొందరు చేసిన దుష్ప్రచారం పటాపంచలు అయ్యింది. ప్రభుత్వంపై, రాష్ట్రంపై నమ్మకం ఉంచుతూ భారీ పెట్టుబడులకు చాలామంది ముందుకు వచ్చారు. ఈ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచుతూ అంతర్జాతీయ సంస్థలు భారీ పెట్టుబడులు పెడుతున్నాయని సీఎం వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది మా ప్రభుత్వం సాధించిన కీలక విజయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా కొందరు కుట్రలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు. దావోస్ పర్యటనతో రూ. 1.80 లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టేలా మన రాష్ట్రం ఆకర్షించగలిగిందని చెప్పుకొచ్చారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విష యంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దని హితవు పలికారు. పెట్టుబడులకు అవసరమైన భూ కేటాయింపులు చేసి అన్ని రకాలుగా ఆ సంస్థలను ప్రోత్సహిస్తామన్నారు. మనందరం కలిసి కష్టపడితేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సింగపూర్ ఆధ్వర్యంలో నడుస్తుస్తున్న ఐటీఈ సంస్థతో కూడా ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. ఇది భవిష్యత్‌లో మన సాంకేతికను పెంపొందించ దానికి ఉపయోగపడుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకుని రావాలనేది మా ప్రయత్నం అని అన్నారు వాళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు నిధులు తరలించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారు. మేం విఫలమైతే పైశాచిక ఆనందం పొందాలని కొందరు చూశారు. ఇతర రాష్ట్రాలకంటే గొప్పగా పెట్టుబడులు సాధించాం. అసూయతోనే మమ్మల్ని వారు అభినందించడం లేదు. భారీ పెట్టుబడులు తేవడం చూసి కొందరికి కడుపుమంటగా ఉందని పరోక్షంగా బిఆర్ఎస్ నేతలను ఉద్దేశించి అన్నారు. ప్రతిపక్షంలో ఓ నేత అటెన్షన్ డిజార్డర్‌తో బాధపడుతున్నారు.

# థియేటర్లకు హైకోర్టు షాక్

## 16 ఏళ్ల లోపు పిల్లలకు టైమింగ్స్

**ఉదయం 11 తరవాత..రాత్రి 11 లోపు మాత్రమే అనుమతి**



**హైదరాబాద్,జనవరి28:** పుష్ప 2' సినిమా ప్రీమియర్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన అనంతరం తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకుని ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచుకోవడాలు వంటి వెసులుబాటు ఉండదని స్పష్టంగా ప్రకటించింది. సంక్రాంతికి వచ్చిన 'గేమ్ చేంజర్' సినిమాకు టికెట్ల ధరను పెంచుకునే వెసులుబాటు కల్పించినా.. కోర్టు కలగజేసుకోవడంతో.. వెంటనే టికెట్ల ధరలను తగ్గించారు. దీంతో చిన్న సినిమాలకు ఏమోగానీ.. భారీ బ్జడెట్‌తో రూపొందే సినిమాలకు మాత్రం అంతే భారీగా ఇబ్బంది నెలకొంది. ఇదిలా ఉంటే.. తాజాగా హైకోర్టు.. ఫ్యామిలీ ఆడియన్స్‌కు, థియేటర్ సినిమాలకు మరో భారీ షాక్ ఇచ్చింది. ఇకపై థియేటర్స్‌లో పిల్లలు సినిమా చూడాలంటే నిర్దిష్ట సమయంలో మాత్రమే చూడాలనేలా తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 11 గంటల్లోపు, రాత్రి 11 గంటల తరువాత 16 ఏళ్లలోపు పిల్లలను సినిమాలకు అనుమతించరాదని థియేటర్లకు హైకోర్టు తెలిపింది.

# హైదరాబాద్‌లో మరో రెండు ఐటి పార్కులు

## వందకోట్ల పెట్టుబడితో ముందుకొచ్చిన

## 'డ్యూ' సాఫ్ట్‌వేర్ కంపెనీ

**ప్రతినిధులతో చర్చించిన ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్,జనవరి28:** నగర శివారుల్లో కొత్తగా రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొం దిస్తున్నట్టు రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు తెలిపారు. హైటెక్ సిటీ తరహా లోనే కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయిం చామ న్నారు. హైదరాబాద్ లో రూ. 100కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన 'డ్యూ' సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఐటీ రంగంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రముఖ కంపెనీలు ఇక్కడ పెట్టుబడి పెట్టేందుకు ముందుకొస్తున్నాయని తెలిపారు. . వీటిని ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలి? నగర శివారుల్లో ఏయే ప్రాంతాలు ఇందుకు అనుకూలంగా ఉన్నాయో సంబంధిత యంత్రాంగం అధ్యయనం చేస్తోందని తెలిపారు. ఐటీ పార్కుల్లో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని, రవాణా సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఎక్కడి నుంచైనా ఈ పార్కులకు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తామన్నారు.

# అమెరికాలో ఇన్‌కమ్ ట్యాక్స్ ఎత్తివేత

## కొత్త ప్రతిపాదనలు సిద్దంచేస్తున్న ట్రంప్



**వాషింగ్టన్,జనవరి28 :** అమెరికా పౌరులకు ఆదాయపు పన్ను నుంచి విముక్తి కల్పించేలా సోమవారం ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదనలు చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఖర్చు చేసి ఆర్థిక వ్యవ స్థలోకి నిధుల ప్రవాహాన్ని పెంచేందుకే ఈ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రజలను ధనవంతులు చేసే వ్యవస్థ పునరు ద్ధరణ దిశగా ఈ చర్య ఉపయోగ పడు తుం దని ట్రంప్ అభిప్రాయపడ్డారు. దుబాయ్‌లో పన్ను రహిత విధానం ఉంది. ప్రస్తుతం అమెరికా ప్రభుత్వానికి లభించే ఆదాయంలో ఇన్‌కమ్ ట్యాక్స్ నుంచి వచ్చే మొత్తం చెప్పుకోదగ్గ స్థాయిలోఉంది. ట్రంప్ నిర్ణయంతో ఆ మేరకు కోతపడితే.. దానిని భర్తీ చేసుకొనేందుకు దిగుమతి సుంకాలను

# ఎకో టూరిజం అభివృద్ధికి కృషి

**కో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి**

**ఇది సినిమా షూటింగ్‌లకు అద్భుతమని చెప్పిన నటుడు చిరంజీవి**

**రంగారెడ్డి,జనవరి28:** ప్రకృతి రమణీయతకు మారుపేరుగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఉన్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏటా కోటి మొక్కలు నాటాలన్న లక్ష్యంతో ఉన్నామని అన్నారు. తెలంగాణను ప్రకృతివనంగా మార్చాల్సి ఉంది. తల్లి పేరిట విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించే విధానం తీసుకొస్తాం. త్వరలో విధివిధానాలు ఖరారు చేస్తాంఅని సీఎం అన్నారు. రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ సినీనటుడు చిరంజీవి, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఈ పార్కును తీర్చిదిద్దారు. దీనిలో 25వేల జాతుల మొక్కలు ఉన్నాయి. 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్న అరుదైన వృక్షాలు, చెట్లు ఉన్నాయి. ఎక్స్ పీరియం



పార్కులో రూ.లక్ష నుంచి రూ. 3.5కోట్ల విలువ చేసే అరుదైన వృక్షాలను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే పలు వృక్షాలను సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కొనుగోలు చేశారు. రాందేవ్‌రావ్ ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఎక్స్ పీరియంను తీర్చిదిద్దారు. దీనిలో వివిధ ఆకృతుల్లో రాక్ గార్డెన్‌ను సిద్ధం చేశారు. 1500 మంది కూర్చునేలా యాంఫీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. రూ. 150 కోట్ల విలువైన మొక్కలు, చెట్లు, వృక్షాలు కలిగిన ఏకైక పర్యాటక ప్రాంతంగా ఇది నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. 'అటవీ ప్రాం తాల సందర్శనకు మధ్యప్ర దేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. మందిరాల దర్శనాల కోసం తమిళ నాడు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాం. అన్ని సహజ వనరులు ఉన్న తెలంగాణపై గత ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదన్నారు. ఎకో టూరిజంపై ఇటీవలే అసెంబ్లీలో చర్చించాం. పర్యాటక పాలసీ తీసుకువచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తాం అన్నారు. ఎకో టూరిజం కింద త్వరలో వికారాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో మరిన్ని పర్యాటక క్షేత్రాలు రావాల్సి ఉంది. వరితో పాటు వాణిజ్య పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.

# అవినీతిరహిత పాలన పేరుతో బురిడీ

## ఎన్నికల ప్రచారంలో విరుచుకుపడ్డ రాహుల్



**న్యూఢిల్లీ,జనవరి28:** అసెంబ్లీ ఎన్ని కలు సమీపిస్తోన్న తరుణంలో ఢిల్లీలోని ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. అధికారంలోని ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించారు. అవినీతిరహిత పాలన పేరుతో బురిడీ కొట్టించారని, కేజ్రీవాల్ అద్దాల మేడలో నివా సం ఉం టున్నారని, ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ విరుచుకుపడ్డారు. రాహుల్‌కేజీవ్రాల్ తనకు తోచిన విషయాన్ని మాట్లాడుతూ ఉంటారు. మొదట్లో ఢిల్లీలో అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పారు. దేశ రాజధానిలో మార్పులు చూపిస్తానని అన్నారు. కానీ, పేదలు కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రం కనిపించకుండా పోతారు. ఢిల్లీలో హింస జరిగే సమయంలో మాయం అయ్యారు. ఆయనకు కొత్తలో చిన్న కారు మాత్రమే ఉండేది. కానీ, తర్వాత శీష్ మహల 'లో (అద్దాల మేడ) నివసించారు' అంటూ ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న రాహుల్ గాంధీ విరుచు కుపడ్డారు. 'అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పి.. ఢిల్లీలో భారీ కుంభకోణమే చేశారు. కుంభకోణానికి కేజీవ్రాల్ రూపకల్పన చేశారు. కాబట్టి వాస్తవం బయటకి వచ్చింది. ఆప్ నేత మనీశ్ సిసోదియా జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం తమ పదవుల నుంచి తప్పుకున్నారు. పదవిలో ఉన్నప్పుడు ఆయన నివసించిన శీష్ మహల్‌ను మీరూ చూశారు. కేజీవ్రాల్ అత్యంత విలాసవంతమైన అద్దాల మేడలో నివాసం ఉన్నారు. ఇప్పుడు నిజాలు బయటపడ్డాయి. వారి రాజకీయాలు అందరికీ అర్థమయ్యాయి' అని అన్నారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. అధికారంలోని ఆప్‌ను గద్దె దింపేందుకు ప్రతిపక్షాలు తీవ్ర ప్రయత్నాలు

# నిజాం సర్కారును నిలదీసిన గడ్డ నల్గొండ

**నల్లగొండ రైతు ధర్నాలో కెటిఆర్ విమర్శలు**



**నల్గొండ,జనవరి28:** ఆనాడు నిజ ాం సర్కారును నిలదీసిన గడ్డ నల్గొండ అని బిఆ ర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నా రు. ఈ జిల్లాకు మాజీ సీఎం కేసీఆర్ ఏం చేశా రని అసెంబ్లీలో ఓ మంత్రి అడిగారన్న ఆ యన.. వరి ఉత్పత్తిలో జిల్లాను నెంబర్ వన్ చేశా రని చెప్పారు. ఇక్కడికి గోదావరి జలాలలను తరలించిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. నల్గొండ క్లాక్‌టవర్ కూడలిలో భా రాస రైతు మహా ధర్నాలో పార్టీ కార్యని ర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సహా పలువురు ముఖ్య నేతలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. తొలుత నాగార్జున కళాశాల వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి కేటీఆర్ నివాళులర్పించారు. అక్కడి నుంచి క్లాక్ టవర్ వరకు భారీ ర్యాలీ నిర్వహి ంచారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ..' రైతు బంధు కింద కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రూ. 73 వేల కోట్లు ఇచ్చింది. నల్గొండ బిడ్డలు జీవచ్ఛవంగా మారడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధుకు రాం రాం అవుతుందని కేసీఆర్ ఎప్పుడో చెప్పారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా రైతుబంధు నిధులు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోం దని కేటీఆర్ విమర్శిం చారు. రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని కొనసాగిస్తే ఆయనను ఎవరూ దేకరని, ఆ పథకాన్ని తీసుకొచ్చిన కేసీఆర్ పేరే నిలబడుతదనే భయం సీఎం రేవంత్ రెడ్డి లో ఉన్నదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. అందుకే రైతుబంధు ఇవ్వడంలేదని ఆరోపించారు. ఇప్పుడు స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల కోసం రేవంత్ మళ్లీ రైతుభరోసా నాటకం ఆడుతున్నాడని, ఎన్నికలు అయిపోంగనే రైతు బంధు మళ్లీ బందేనని ఆయన విమర్శించారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను జనం నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి అన్ని పంటలకు క్విం టల్‌కు రూ. 500 బోనస్ ఇస్తమన్నడు.

# నేడు మౌని అమావాస్య..

## పితృదేవతలకు ప్రీతికరం

**కుంభమేళాలో స్నానానికి నేడు పోటెత్తనున్న భక్తజనం**



**ప్రయాగరాజ్,జనవరి28:** ఈ నెల 29న మౌని అమావాస్య రానుంది. కుంభమేళా జరుగుతున్న వేళలో ఈ అమావాస్య ప్రత్యేక మైనదిగా పురాణాలు పేర్కొంటున్నాయి. మౌని అంటే సంస్కృతంలో మౌనంగా ఉండటం. ఈ దినాన మౌన దీక్ష పాటించాలి. ఎవరితోనూ మాట్లాడకుండా పూర్తిగా మౌనంగా ఉండాలి. మహాశివరాత్రి ముందు వచ్చే అమావాస్య కావడంతో సాధువులు, యోగసాధకులు దీన్ని పవిత్రంగా పరిగణిస్తారు. శాస్త్రాల ప్రకారం మన ఆలోచనలకు మూలబిందువు చంద్రుడు. అమావాస్య కావడంతో ఆ రోజున చంద్రుని ప్రభావం ఉండదు. అందుకనే మన నోటి నుంచి వచ్చే మాటలపై నియంత్రణ ఉండదు. వీటి నియంత్రణకే పూర్తిగా మౌనం పాటించాలి. మన మనసుపై నియంత్రణ లేకపోతే ఏం మాట్లాడుతామో ఏం చేస్తామో తెలియదు. అందుకే పూర్తిగా మౌనంగా ఉండాలి. దీంతో అంతఃశుద్ధీకరణ జరుగుతుంది.

# ఇంత క్రూరంగా కూడా చంపుతారా ?

## వెంకటమాధవి హత్య కేసులో నివ్వెరపోయే నిజాలు

**వివరాలు వెల్లడించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు**



**హైదరాబాద్,జనవరి28:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మీర్‌పేట హత్య కేసులో నిందితుడు గురుమూర్తిని పోలీసులు మంగళవారం మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. కేసు వివరాలను రాచకొండ సీపీ సుధీర్‌బాబు వెల్లడించారు. వెంకట మాధవి హత్య కేసు దర్యాప్తులో ఆధారాలు సేకరించేందుకు సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందన్నారు. 'ఒక మనిషిని ఇంత క్రూరంగా చంపుతారా?' అని మేం నివ్వెరపోయామన్నారు. భార్యను ఇంత దారుణంగా చంపిన గురుమూర్తిలో ఎలాంటి పశ్చాత్తాపం కనిపించడం లేదన్నారు.' క్షణికావేశంలో జరిగిన హత్య కాదు.. పథకం ప్రకారమే హత్య చేశాడు. గురుమూర్తి స్వతహాగానే క్రూరుడు' అని సీపీ వివరించారు. 'సంక్రాంతి పండగకు మాధవి, గురుమూర్తి తమ పిల్లల్ని తీసుకుని బంధువుల ఇంటికి వెళ్లారు. 15న పిల్లల్ని బంధువుల ఇంటి వద్దే వదిలేసి వెంకటమాధవి, గురుమూర్తి రాత్రి 10.41 గంటలకు ఇంటికి చేరుకున్నట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో గుర్తించాం. 16న ఉదయం 8 గంటలకు ఆమెతో అకారణంగా గొడవ పెట్టుకొని ఘర్షణకు దిగాడు. మాధవి తలను గోడకేసి కొట్టి కిందపడిపోయిన తర్వాత గొంతు నులిమి హతమార్చాడు. ఇంట్లో ఉన్న కత్తితో కాళ్లు, చేతులు, శరీరం, తల నాలుగు భాగాలుగా కట్ చేశాడు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ మృత దేహాన్ని ముక్కలు చేసినట్టు గుర్తించాం. వాటర్ హీటర్‌తో నీళ్లు మరిగించి శరీర భాగాలను ఉడక బెట్టాడు. ఆ తర్వాత వాటిని స్టవ్‌పై పెట్టి కాల్చాడు. రోకలి బండతో ఆ భాగాలను దంచి పొడి చేశాడు. ఆ పొడిని ప్లాస్టిక్ బకెట్‌లో తీసుకెళ్లి జిల్లెలగూడ చెరువులో పోశాడు. ఇంట్లో మొత్తం ఆనవాళ్లు లేకుండా చేసిన తర్వాత బంధువుల ఇంటికి వెళ్లి పిల్లల్ని తీసుకొచ్చాడు'

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

# సౌర విద్యుత్ యూనిట్ ఏర్పాటుకు స్థలాల పరిశీలన

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని



**మంథని,చేరాలరవీందర్, జనవరి -28 ( న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. కాలిదిని మంగళవారం మంథని మండలంలోని ఎక్లాస్పూర్, సిరిపురం, గుంజపడుగు గ్రామాలలో మహిళా సంఘాల ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు అనువైన ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని మాట్లాడుతూ...ప్రధాన మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్తన్ మహాభియాన్ స్కీమ్ లో మహిళల ఆర్థిక స్థితి పెంపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ కింద ప్రతి జిల్లాకు 2 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మహిళా సంఘాల ద్వారా డిఆర్డిఏ, టిజిరెడ్-కో టిజి ట్రాన్స్కో భాగస్వామ్యం తో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు మంథని మండలంలోని ఎక్లాస్పూర్, సిరిపురం గుంజపడుగు గ్రామాలలో ప్రభుత్వ భూములు పరిశీలించమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ, రెవెన్యూ , రెడ్ కో, ట్రాన్స్ కో డిఆర్డిఏ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం






**ఇబ్రహీంపట్నం :** మల్కిజ్ గూడ గ్రామం లో ఎం. బి జియన్ చర్చి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరని ప్రజలు సద్వినియోగిచుకున్నారు. ఈ యొక్క వైద్య శిబిరం ని సీసీ.ఎం షోలోవే, ఎస్తేర్ రంపొగు.తన సొంత డబ్బులతో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్తేర్ రంపొగు మాట్లాడుతూ అన్ని రకాల వ్యాధులు నివారణకు ప్రత్యేక వైద్య బృందం గ్రామానికి వచ్చి ఉచిత వైద్య ఏర్పాటు చేసాము. గ్రామ ప్రజలు సుమారు గా 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజే శారు అన్ని తెలియజేశారు. వైద్యుల సూచనలు తప్పకుండా పాటించి మందులు వాడితే వ్యాధి నయం అవుతుందాని ఆమె చేప్పారు.ఈ యొక్క కార్యక్రమం లో అల్లంపల్లి సామెల్ .ప్రమీల. టీ. శ్రీనివాస్. పి.జి.డి.హెల్త్ కేర్.బొర్రా సురేందేర్ (ఎంబిబిఎస్ ).ముచ్చట్ల రష్మిత.ఎంబిబిఎస్).జి.జే జాన్సన్. ఎండి (ఆయు)

# ఆర్థిక సహాయం



**ఇబ్రహీంపట్నం :** మల్కిజ్ గూడ గ్రామం లో గత కొని రోజుల క్రితం అయ్యప్ప మాల దీక్ష తీసుకున్న పలువురు కలిసి అదే సన్నిధానంలో గురు స్వామి2025 వ సంవత్సరం లో శ్రీ అయ్యప్ప 18 వ మహా పడి పూజా నిర్వహించిన శ్రీ గండికోట సత్యం కి కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ జరగడం వల్ల .శ్రీ గండికోట సత్యం ని కలిసి వారికి జరిగిన ఆక్సిడెంట్ గురుంచి మరియు అతని యోగక్షేమాలు అడిగి అతనికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం జమ చేసి అతనికి ఆర్థిక సహాయంగా 12 వేల రూపాయలు సహాయం చేసి. అలాగే సత్యం త్వరగా కోలుకోవాలని ఆ దేవున్ని కోరుకోవడం జరిగింది. వెంకటేష్. కృష్ణయ్య. యాదయ్య. అనంతరెడ్డి. సుధాకర్ రెడ్డి . జంగారెడ్డి. శ్రీశైలం. కృష్ణ.. తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానించిన గాజులరామారం,షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం



**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, షాపూర్ నగర్ లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మర్పన దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారిని గాజులరామారం, షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆహ్వానించడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారు వారి ఆహ్వానన్ని స్వీకరించి... వైశ్యకుల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు..
ఈ కార్యక్రమంలో గాజులరామారం ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పవన్ కుమార్ గుప్తా, షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వాస శ్రీనివాస్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ గుప్తా,శంకర్ గుప్తా, ప్రభాకర్ గుప్తా, జగదీష్, మూర్తి, సంతోష్, శేఖర్, ఉప్పలయ్య, హర్ష, ప్రియాంక, కవిత, గీత, మమత గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు వడివడిగా అడుగులు

## రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ





**నియోజకవర్గం లోని పలు డివిజన్ లలో రూ 1.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**వరంగల్ 28 జనవరి 2025 :** రాష్ట్రంలో హైద్రాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ తెలిపారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ బల్దియా పరిధిలోని 12, 21, 24, 32, 41 వ డివిజన్లలో కోటి 50 లక్షల రూపాయల బల్దియా సాధారణ నిధులతో సి సి రోడ్ లు డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్లు కావేటి కవిత, మహమ్మద్ పురా?న్, పోశాల పద్మ, పల్లం పద్మ, రామా తేజేశ్వి శిరీష్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, బల్దియా ఈ ఈ శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్ ,డి ఈ రాజ్ కుమార్ ఏ ఈ హరికుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో తెలంగాణ రూపురేఖలు మార్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు
ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిధుల వరద కురిపించారని మంత్రి శ్రీమతి కొండ సురేఖ తెలిపారు. ఒక వైపు మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతో పాటు మరోవైపు ప్రజల చిరకాల స్వప్నమైన భూగర్భ మురుగు కాలువల వ్యవస్థను సహకారం చేసేందుకు సర్వే చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోపే మొదటి విడతలో కొన్ని సంక్షేమ ఫలాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీ పై సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ చికిత్స పరిమతిని 10 లక్షల వరకు పెంచడం తదితర పథకాలనులబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. రెండో విడతలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టి ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఈనెల 26వ తేదీన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగిందన్నారు. అర్హులైన నిరుపేదలకు దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.
అనంతరం శాఖరాశి కుంట నుండి కీర్తి బార్ వరకు గల నాలను పరిశీలించి నాల కు ఆనుకొని ఉన్న స్థలం ఆక్రమణకు గురికాకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే నిర్వహించాలని, బల్దియా అధికారులను నాలను శుభ్రం చేయాలని మంత్రి ఆదేశించారు.

## ఫిబ్రవరి 4,5 తేదీల్లో జరుగు పి.డి.ఎస్.యు

# రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి

**-పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు**

**-కె.యు. మొదటి గేటు ముందు వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ**



**వరంగల్ 28 జనవరి 2025 :** ఫిబ్రవరి 4 ,5 తేదీల్లో భద్రాచలంలో జరుగు పిడిఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు కోరారు.మంగళవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పి.డి.ఎస్.యు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య రంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో 7500 కోట్ల రూపాయల స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో లక్షలాదిమంది పేద విద్యార్థులు ఆర్థికపరమైన అవస్థలు పడుతున్నారని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, యుజిసి అధికారులు రాష్ట్ర యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించకుండా దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల విద్యార్థులను మోసం చేస్తున్నారని తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదన భర్తీ చేయాలని, పీహెచ్డీ అడ్మిషన్ పొందిన పరిశోధక విద్యార్థులందరికీ ఫెలోషిప్ ఇవ్వాలని, హాస్టల్స్ లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.
విద్య రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో విద్యార్థి ప్రతినిధుల సమక్షంలో సమగ్రంగా చర్చించి, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించటం జరుగుతుందని తెలిపారు.పి.డి.ఎస్.యు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ ప్రారంభిస్తారని," మతోన్మాద ఫాసిజం -విద్యార్థులపై దాని ప్రభావం" అనే అంశాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు రమేష్ పట్నాయక్ బోధిస్తారని, "జాతీయ ఉద్యమంలో విప్లవ విద్యార్థుల పాత్ర" అనే అంశాన్ని పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ బోధిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకురాలు కావ్య, జిల్లా నాయకులు వినయ్, , పృధ్వీరాజ్, అనూష, సంగీత,పవన్ కళ్యాణ్, గణేష్, శ్రీజ, జ్యోతి, సాధన, మానస, సాత్విక ,చందన తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ నుంచి ఖమ్మం వరకు..

# తెలంగాణలో పెరుగుతున్న దొంగనోట్ల దందా!



**నిజామాబాద్ :**ఈ కాలం యువత రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావాలని కలలు కంటోంది. అందుకోసం అక్రమ మార్గాలను ఎంచుకుంటోంది. వాటిల్లో ప్రధానమైంది దొంగనోట్ల దందా. దీంట్లో చిక్కుకొని ఇప్పటికే చాలామంది కటకటాల పాలయ్యారు.అయినా పరిస్థితి మారడం లేదు. తెలంగాణలో ఇటీవల చాలాచోట్ల ఈ దందా జోరుగా సాగుతోంది. తాజాగా.. వరంగల్ పోలీసులు ఓ ముఠాను పట్టుకున్నారు. వారి నుంచి భారీగా నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు.
8 మంది అరెస్టు.. నకిలీ కరెన్సీని ముద్రించి, చలామణి చేస్తున్న ఎనిమిది మందిని కాకతీయ విశ్వవిద్యాలయ క్యాంపస్ పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ కరెన్సీ ముద్రణకు ఉపయోగించే కాగితంతో పాటు రూ.38.84 లక్షల నగదు, రూ.21 లక్షల విలువైన నకిలీ నోట్లు, ఒక కారు, తొమ్మిది మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
**నాలుగు రెట్లు..** లక్ష రూపాయల నిజమైన కరెన్సీకి.. నాలుగు రెట్లు విలువైన నకిలీ నోట్లను అందిస్తామని ఈ ముఠా ఆకర్షిస్తున్నట్టు.. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరించారు. ఈ ముఠాలో ప్రధాన నిందితుడిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మణికళ కృష్ణ (57) గా గుర్తించారు. త్వరగా డబ్బు సంపాదించాలనే తపనతో, నకిలీ కరెన్సీని చలామణి చేయడానికి ఇతను ప్లాన్ వేశాడు. దీని కోసం, హన్మకొండకు చెందిన ఎర్రగొల్ల శ్రీనివాస్తో జతకట్టాడు.
**పట్టుకున్న పోలీసులు..** శ్రీనివాస్ నకిలీ కరెన్సీని హన్మకొండలో తనకు అప్పగించాలని కోరాడు. కృష్ణ ఆ షరతుకు అంగీకరించి.. ఒప్పందం ప్రకారం, కృష్ణ, మరో నలుగురితో కలిసి శుక్రవారం రాత్రి వరంగల్ ఔటర్ రింగ్ రోడ్లోని పెగడపల్లి క్రాస్‌రోడ్‌కు కారులో వచ్చాడు. శ్రీనివాస్, మరో ఇద్దరు నిందితులు అప్పటికే అక్కడ ఉన్నారు. నోట్ల మార్పిడీ జరుగుతున్న సమయంలో పోలీసు పెట్రోలింగ్ బృందం వారిని పట్టుకుంది. వారిని ప్రశ్నించగా.. నిందితులు నేరం అంగీకరించారని కమిషనర్ చెప్పారు.
**గతంలోనే కేసులు..** ఈ ముఠాలోని ప్రధాన నిందితుడు కృష్ణపై గతంలో సత్తుపల్లి, వీఎం బంజర, లక్ష్మీదేవి పేట పోలీస్ స్టేషన్లలో రూ.500 నకిలీ నోట్లను ముద్రించి, తన స్నేహితులతో కలిసి చెలామణి చేసినందుకు కేసులు నమోదయ్యాయి. కేవలం వరంగల్ జిల్లాలోనే కాదు.. ఉత్తర తెలంగాణలో నిజామాబాద్ నుంచి ఖమ్మం వరకు.. అటు నల్గొండ నుంచి మహబూబ్ నగర్ వరకు ఇలాంటి దందాలే జరుగుతున్నాయే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల దేవుడి ఆలయ హుండీలోనూ నకిలీ కరెన్సీ బయటపడింది.
**హైదరాబాద్ టు బాన్సువాడ..**
ఇటీవల కామారెడ్డి జిల్లా బిచ్కుందలోని ఓ వ్యాపారి దొంగనోట్లు చలామణి చేస్తున్నాడని పోలీసులకు సమాచారం వచ్చింది. పోలీసులు అతడిపై నిఘా పెట్టారు. ఎవరెవరిని కలుస్తున్నాడు? దొంగనోట్లు ఎలా సమకూర్చుతున్నాడు అనే వివరాలు సేకరించారు. పూర్తి సమాచారం వచ్చిన తర్వాత గుట్టురట్టు చేశారు. అతను హైదరాబాద్ నుంచి బాన్సువాడకు, అక్కడి నుంచి బిచ్కుందకు నకిలీ కరెన్సీ తీసుకొస్తున్నట్టు పోలీసులు గుర్తించారు.
**మూలాలు ఎక్కడ..** అయితే.. ఈ వ్యవహారంపై మూలాలపై పోలీసులు ఫోకస్ పెట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి. చాలాచోట్ల నకిలీ కరెన్సీని పట్టుకుంటున్న పోలీసులు.. వాటి చలామణిని ఆపగలుగుతున్నారు. చలామణి చేస్తున్నవారిని అరెస్టు చేస్తున్నారు. కానీ.. ఎవరు తయారు చేస్తున్నారు.. ఎక్కడ తయారు చేస్తున్నారు.. చలామణి చేసేవారికి ఎక్కడి నుంచి దొంగనోట్లు వస్తున్నాయనేది మాత్రం తేల్చడం లేదు.
**అతను ఎవరు..** వరంగల్‌లో దొరికిన ముఠా వెనక మరో వ్యక్తి ఉన్నాడనే ప్రచారం జరుగుతోంది. అతనే నోట్లను ముద్రించి.. కృష్ణ వంటి వారికి సరఫరా చేస్తున్నాడని తెలుస్తోంది. పోలీసుల విచారణలో ముఠా సభ్యులు రవి అనే పేరును పోలీసులకు చెప్పారని తెలిసింది. కానీ.. ఆ రవి ఎవరో ఎవ్వరికీ తెలియదు. అతని దగ్గరే నోట్లను ముద్రించే మిషన్ ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. చలామణి చేస్తున్న వారినే కాకుండా.. మూమాలపై దెబ్బకొడితే.. నకిలీ కరెన్సీ దందా ఆగే అవకాశం ఉంది.

# దొంగకు బర్త్ డే చేసి పోలీసులకు అప్పగించారు

**ఢిల్లీ :**ఈ సమయంలో ఊహించని ట్విస్ట్ ఇచ్చారు ఆ ఇంటి జనాలు. ఇందులో భాగంగా... హ్యాపీ బర్త్ డే చోర్ అని రాయించి, ఓ కేక్ తీసుకొచ్చారు.ఓ ఆసక్తికర పరిణామానికి సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట హ ల్ చల్ చేస్తోంది. ఓ అపార్ట్మెంట్ లోని ఇంట్లో "హ్యాపీ బర్త్ డే చోర్" అంటూ బర్త్ డే సాంగ్ వినిపిస్తుంది. ఆ కేకుపైనా 'హ్యాపీ బర్త్ డే చోర్' అని రాసి ఉంది. అందరూ చాకుతో కేకును కోస్తే.. ఇక్కడ మాత్రం ఫెన్సింగులు కట్ చేసే కటింగ్ ప్లేర్ తో కేక్ కట్ చేసే ఏర్పాట్లు చేయబడి ఉన్నాయి.

అవును... తమ ఇంట్లో పట్టుబడిన దొంగకు బర్త్ డే సెలబ్రేషన్స్ చేశారు ఆ అపార్ట్మెంట్ వాసులు! దొంగ పట్టుబడిన రోజు అతడి బర్త్ డే కావడంతో.. కేకు తెప్పించి, అది కట్ చేయించి, ఆ ముక్కలు అతడి నోట్లో పెట్టి చాలా హంగామా చేశారు. ఈ సందర్భంగా.. "హ్యాపీ బర్త్ డే చోర్.." అంటూ బర్త్ డే సాంగ్ కూడా పాడారు. తర్వాత పోలీసులకు ఫోన్ చేశారు.వివరాల్లోకి వెళ్తే... ఢిల్లీలోని ఓ అపార్ట్మెంట్ లో దొంగతనానికని తాళంవేసి ఉన్న ఓ ఇంట్లో దూరారు ముగ్గురు యువకులు కం



స్నేహితులు! అయితే.. వీరు దొంగతనానికి వెళ్లిన అనంతరం ఇంట్లో వాళ్లు వచ్చేశారు. దీంతో.. ఇద్దరు స్నేహితులు చాకచక్యంగా తప్పించుకుని పారిపోగా.. మరో యువకుడు మాత్రం తప్పించుకునేందుకు ప్రయత్నించి ప్రయతించి దొరికిపోయాడు.ఈ సమయంలో... ఈ రోజు తన పుట్టిన రోజు అని, అందువల్ల క్షమించి వదిలేయాలని ఆ ఇంటివారిని వేడుకున్నాడు. అయితే... ఈ సమయంలో ఊహించని ట్విస్ట్ ఇచ్చారు ఆ ఇంటి జనాలు. ఇందులో భాగంగా... హ్యాపీ బర్త్ డే చోర్ అని రాయించి, ఓ కేక్ తీసుకొచ్చారు. అనంతరం అతడికి బర్త్ డే సాంగ్ పాడుతూ శుభాకాంక్షలు చెప్పారు.

ఈ సందర్భంగా ఆ ఇంట్లోని మహిళలు ఆప్యాయంగా అతడి తలను నిమురుతూ శుభాకాంక్షలు చెబుతూ, ఆశీర్వచనాలు అందజేశారు. ఇక ఇంతేనేమో అని ఆ దొంగ రిలాక్స్ అయ్యేలోపు... పోలీసులకు ఫోన్ చేసి, ఇతడిని వారికి అప్పగించారు. ఈ డిఫరెంట్ ఇష్యూకి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. వాస్తవానికి ఇది 2022కి సంబంధి ంచి నదిగా చెబుతున్నారు.ఇక.. వైరల్ అవుతున్న ఈ వీడియోకి ఆస క్తికర కామెంట్స్ తో స్పందిస్తున్నారు నెటిజన్లు. ఇందులో భాగంగా... "తన జీవితంలో ఈ పుట్టినరోజుని ఎప్పటికీ మరిచి పోలేదు" అని ఒకరంటే.. "వాళ్లంతా బర్త్ డే సాంగ్ పాడటం వేరే లెవెల్" అని ఇంకొకరు అన్నారు. ఇక.. ఈ దెబ్బతో ఆ దొంగ పూర్తిగా మారిపోయే అవకాశాలున్నాయని మరికొంతమంది అభిప్రాయపడ్డారు.

# నడి రోడ్డు మీద కాల్పులు జరుపుకున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే



**ఉత్తరాఖండ్ :**గ్యాంగ్ వార్ ను తలపించేలా మారిన ఈ ఉదంతానికి సంబంధించిన వీడియోలు వైరల్ గా మారాయి. 2022 నుంచి వీరి మధ్య రాజకీయ వైరం తీవ్రంగా ఉంది.ఇంతకు మించిన బరితెగింపు ఇంకేం ఉంటుంది? ఎంతటి రాజకీయ శత్రుత్వం అయితే మాత్రం.. ఇంతలానా? అంటూ అవాక్కు అవు తున్నారు. ఉత్తరాఖండ్ లోని రూర్కీలో ఒక ఎమ్మెల్యే.. మాజీ ఎమ్మెల్యే నడి రోడ్డు మీద కాల్పులు జురుపుకున్న వైనం సంచలనంగా మారింది. ఖాన్ పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉమేష్ కుమార్ (ఇండిపెండెంట్), మాజీ ఎమ్మెల్యే బీజేపీకి చెందిన లస్కర్ కన్వర్ ప్రణవ్ సింగ్ లు పిస్టల్ తో కాల్పులు జరుపుకున్నారు.గ్యాంగ్ వార్ ను తలపించేలా మారిన ఈ ఉదంతానికి సంబంధించిన వీడియోలు వైరల్ గా మారాయి. 2022 నుంచి వీరి మధ్య రాజకీయ వైరం తీవ్రంగా ఉంది. ఇటీవల వీరిద్దరూ సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఒకరిపై ఒకరు విమర్శలు.. ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ వివాదం అంతకంతకూ ముదిరి.. కాల్పుల వరకు వెళ్లింది. తనను దూషించారంటూ మాజీ ఎమ్మెల్యే.. అతని అనుచరులు ఎమ్మెల్యే ఇంటికి వెళ్లారు. అక్కడ ఘర్షణ పడ్డారు.ఈ క్రమంలో ఎమ్మెల్యే ఇంటి మీదా.. వారి వర్గం మీదా రాళ్లు విసిరారు. ఆపై కాల్పులు జరిపారు. జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కుమార్ పోలీసులతో పాటు అక్కడకు చేరుకున్నారు. దీనికి ప్రతిగా ఎమ్మెల్యే అను చరులు మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి రాళ్లు విసరటంతో పాటు. .కాల్పులు జరిపారు.ఈ ఉదంతంలో పిస్టల్ పట్టుకొచ్చిన ఎమ్మె ల్యే రోడ్డు మీదకు ఆవేశంతో రావటంతో.. పోలీసులు ఆయన్ను బలవం తంగా ఆపారు. సుమోటోగా కేసు నమోదు చేసిన పోలీ సులు ఈ ఇద్దరు నేతల్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. ఈ వ్యవహారంలో ఎమ్మెల్యేకు బెయిల్ లభించగా.. మాజీ ఎమ్మెల్యేకు మాత్రం 14 రోజుల రిమాండ్ చేసింది.

# విజయసాయికి సీబీఐ షాక్

**అమరావతి :**వైసీపీ మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డికి సీబీఐ షాక్ ఇచ్చింది. విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలన్న విజయసాయి అభ్యర్థనను తోసిపుచ్చింది.వైసీపీ మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డికి సీబీఐ షాక్ ఇచ్చింది. విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలన్న విజయసాయి అభ్యర్థనను తోసిపుచ్చింది. దీంతో వచ్చే నెల 10 నుంచి మార్చి 10 వరకు విదేశీ పర్యటనకు వెళ్లాలనుకున్న మాజీ ఎంపీ ఆశలపై నీళ్లు జల్లినట్లైంది.మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పిటిషన్ పై సీబీఐ కోర్టులో విచారణ జరిగింది. మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో విజయసాయిరెడ్డి నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఆయన విదేశీ పర్యటనకు కోర్టు అనుమతి తీసుకోవాల్సి ఉంది. వచ్చే నెల 10 నుంచి నెల రోజుల పాటు నార్వే దేశానికి వెళ్లాల్సివున్నందున అనుమతి ఇవ్వాలని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దీనికి కౌంటర్ వేసిన సీబీఐ తమకు అభ్యంతరాలు ఉన్నట్లు తెలియజేసింది.అయితే ఈ కేసులోనే ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. ఆయనకు కోర్టు అనుమతి ఇచ్చినట్లు విజయసాయిరెడ్డి తరఫు న్యాదవాదులు తెలిపారు. అదేవిధంగా ట్రయల్ కోర్టు కూడా విజయసాయి విదేశీపర్యటనకు అనుమతి ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సీబీఐ కోర్టు తీర్పును రిజర్వు చేసింది. ఈ నెల 29న తీర్పు వెల్లడిస్తామని తెలిపింది.కాగా, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ఈ నెల 24న ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక 25న ఆయన రాజీనామా చేయగా, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్



వెనువెంటనే ఆమోదించారు. ఇక రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకోవాలని భావించిన విజయసాయి నెలరోజుల పాటు విదేశాల్లో విశ్రాంతి తీసుకుంటాననీ,పిటిషన్ దాఖలు చేశారు.

# 10 రోజుల్లో రూ.10 కోట్లు..

## అసలు విషయం చెప్పిన మోనాలిసా!

**ప్రయాగ్ రాజ్ :**అవును.. మహా కుంభమేళాలో దండలమ్మే మోనీ అలియాస్ మోనాలిసా సోషల్ మీడియాలో ఒక్కసారిగా ఫుల్ ఫేమస్ అయిపోయిన సంగతి తెలిసిందే.యూపీలోని ప్రయాగ్ రాజ్ లో జరిగిన మహా కుంభమేళాలో ఇండోర్ కు చెందిన దండలమ్మే అమ్మాయి మోనీ భోంస్లే సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. ఆమె కళ్లకు, ఆ చూపులకు, ఆమె స్కిన్ టోన్ కు, అమాయకంగా కనిపించే ఆ నవ్వుకు రాత్రికి రాత్రి అన్నట్లుగా సోషల్ మీడియాలో ఫ్యాన్స్ పుట్టుకొచ్చేశారు.ఇక అక్కడ నుంచి కుంభమేళాకు వెళ్లిన ఆమె ఫ్యాన్స్ ఒకసారి కలుసుకోవడం, ఫోటోలు దిగడం, మీడియా ఛానల్స్ ఇంటర్వ్యూలు చేయడం మొదలైపోయింది. దీనివల్ల ఆమె పని పోతుందనే ఆవేదన ఆమె వ్యక్తం చేసిన పరిస్థితి. ఈ సమయంలో.. 10 రోజుల్లో ఆమె రు.10 కోట్ల వరకూ సంపాదించిందనే ప్రచారం నెట్టింట మొదలైంది. దీనిపై ఆమె స్పందించింది.అవును.. మహా కుంభమేళాలో దండలమ్మే మోనీ అలియాస్ మోనాలిసా సోషల్ మీడియాలో ఒక్కసారిగా ఫుల్ ఫేమస్ అయిపోయిన సంగతి తెలిసిందే. ఫలితంగా.. ఆమె తన పాపులారిటీతో గడిచిన 10 రోజుల్లో సుమారు రూ.10 కోట్లు సంపాదించిందంటూ ప్రచారం మొదలైంది. ఈ నేపథ్యంలో



ఈ ప్రచారంపై మోనాలిసా స్పందించింది. ఆ ప్రచారాన్ని ఖండించింది.
ఈ సందర్భంగా... తాను అంత డబ్బు సంపాదించినట్లయితే.. ఇక్కడ ఎందుకు నివసిస్తున్నాను.. ఇంకా దండలు ఎందుకు అమ్ముతున్నాను? అంటూ ఎదురు ప్రశ్నించింది. దీంతో... సోషల్ మీడియా అంటే అంతే.. ఎవరిని ఎప్పుడు ఫేమస్ చేస్తుందో.. ఎవరిపై ఎప్పుడు డ్యామేజ్ చేస్తుందో తెలియదు అనే విషయం మోనాలిసాకు తెలిసి ఉంటుందని అంటున్నారు.వాస్తవానికి ఇండోర్ కు చెందిన మోనాలిసా తన కుటుంబంతో కలిసి మహా కుంభమేళాలో రుద్రాక్షలు, ముత్యాల దండలు అమ్ముతూ కనిపించింది. ఈ సమయంలో ఆమె లుక్స్ కి కనెక్ట్ అయిన కొంతమంది.. ఆమెకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు నెట్టింట పోస్ట్ చేసి, "మహా కుంభ్ మోనాలిసా",
"నేచురల్ బ్యూటీ" అంటూ రాసుకొచ్చారు.దీంతో ఆమెకు నెట్టింట ఫాలోయింగ్ పెరిగిపోయింది. ఈ క్రమంలో యూట్యూబర్ ల నుంచి సాధారణ ప్రజల వరకు ఆమెను ఇంటర్వ్యూ చేయడం మొదలుపెట్టారు.. ఫోటోలు తీసుకోవడం ప్రారంభించారు. ఈ సమయంలో అప్రమత్తమైన ఆమె తండ్రి.. ఈ పరిస్థితి నుంచి తన కుమార్తెను రక్షించుకోవాలని భావించి.. ఊరికి పంపించేశారు!ఆ సందర్భంగా స్పందించిన మోనాలిసా.. తన కుటుంబం, తన భద్రత కోసం తాను ఇండోర్ కు తిరిగి వెళ్లాలని.. వీలైతే వచ్చే మహా కుంభమేళాలో కలుద్దామని తన ఫాలోవర్స్ కు చెప్పి వెళ్లిపోయింది. ఈ సమయంలోనే... ఆమె 10 రోజుల్లో రూ.10 కోట్లు సంపాదించిందంటూ ప్రచారం జరిగింది. ఆ ప్రచారాన్ని ఆమె తాజాగా ఖండించింది.

# మౌనీ అమావాస్య.. ఒక్క రోజే కుంభమేళాలో 10 కోట్ల మంది పుణ్య స్నానాలు



**ప్రయాగ్‌రాజ్:** త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నారు. ఇప్పటికే 15 కోట్ల మంది మహాకుంభ్‌లో అమృత స్నానాలు చేశారు. అయితే రేపు మౌనీ అమావాస్య సందర్భంగా .. కుంభమేళాకు ఒక్క రోజే సుమారు పది కోట్ల మందికిపైగా వచ్చే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. దీని కోసం యూపీ సర్కారు భారీగా ఏర్పాట్లు చేస్తున్నది. గడిచిన 17 రోజుల్లో ప్రతి రోజూ సుమారు కోటి మంది వరకు పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. బుధవారం మౌనీ అమావాస్య కోసం భారీ ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఏఐ ఆధారిత సీసీ కెమెరాలను అమర్చారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌ను నో వెహికిల్ జోన్‌గా ప్రకటించారు. సంగంకు వెళ్లే స్థానికులు ఫోర్ వీలర్లను కాకుండా, టూ వీలర్లను వాడాలని ప్రభుత్వం సూచించింది.మౌనీ అమావాస్య ప్రత్యేకతేంటి..మౌనీ అమావాస్య రోజున నదీ స్నానం విశేషమైంది. మహాకుంభమేళాలో అమావాస్య రోజున నిర్వహించే స్నానాన్ని అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో రేపు ఉదయం 6.45 నిమిషాలకు .. త్రివేణి సంగమంలో స్నానం ఆచరించే భక్తులపై పూలవర్షం కురిపించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. షాహి స్నానం నిర్వహించే తేదీల్లో.. నాగ సాధువులు, అకాడాలు భారీ ర్యాలీగా నదీ తీరానికి చేరుకుంటారు. అమృత స్నాన దినాల్లో అదే ఆకర్షణీయమైంది. అయితే సూర్యుడు, చంద్రుడు, బృహస్పతి.. ఒకే రేఖలోకి రావడం వల్ల.. పవిత్ర నదుల ఆధ్యాత్మిక శక్తి మరింత దిగ్విణీకృతం అవుతుందని భావిస్తారు.హిందూ క్యాలెండర్‌లోని మాఘ కృష్ణ అమావాస్య రోజున..

మౌనీ అమావాస్య వస్తుంది. అమృత స్నాన దినాల్లో.. మౌనీ అమావాస్య స్నానమే ప్రత్యేకమైందిగా భావిస్తారు. ఈ రోజున పవిత్ర నదీ జలం అమృతంలా మారుతుందని చెబుతుంటారు. మౌనీ అమావాస్యను సాధువులు స్నానం చేసే రోజు అని కూడా పేర్కొంటారు. సాంప్రదాయకర రీతిలో మౌనంగా మౌనీ అమావాస్య రోజున స్నానాన్ని ఆచరిస్తారు. జనవరి 28, 29, 30 తేదీల్లో ప్రయాగ్‌రాజ్‌లో స్కూళ్లకు సెలవు ప్రకటించారు.

# బైక్‌ను ఢీ కొట్టిన లారీ.. వ్యక్తి మృతి



**ఆదిలాబాద్ :** బైక్‌ను లారీ ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషాదకర సంఘటన ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మహారాష్ట్రలోని వర్ణికి చెందిన యువకుడు బైక్ పై తలమడుగు మండలం సుంకిడి నుంచి సంత గ్రామానికి వెళుతుండగా ఎదురుగా వస్తున్న లారీ అతడిని ఢీ కొట్టింది. దీంతో సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అదుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో స్థానికులు ఆందోళన చేపట్టారు. ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రోడ్డు ప్రమాదం జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# టిప్పర్‌ను ఢీ కొట్టిన బైక్.. పదో తరగతి విద్యార్థి మృతి




**హైదరాబాద్ :** రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం కాజా వాణి సింగారం గ్రామానికి చెందిన మోతీరాం కుమారుడు తేజ చౌదరి (14) నారపల్లి దివ్య నగర్ లోని నల్ల మల్లారెడ్డి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం తన స్కూటీపై పర్వతాపూర్ స్పాంజిల్లా గ్రేడ్ కమ్యూనిటీ కాలనీలో ట్యూషన్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. ఇదే క్రమంలో ముందు వెళ్తున్న టిప్పర్ వాహనం యూటర్న్ తీసుకుంటుండగా పక్క నుంచి వస్తున్న తేజ టిప్పర్‌ని ఢీ కొట్టాడు ఈ ప్రమాదంలో ముందు టైర్ కింద పడి అక్కడి కక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు మృతదేహాన్ని గాంధీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తేజ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

# తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వైభవంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



**తిరుపతి :** తిరుపతిలోని తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో ఫిబ్రవరి 4న జరుగనున్న రథసప్తమిని పురస్కరి ంచుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులకు సర్వదర్శనం కల్పించారు.ఆలయంలో ఏడాదికి నాలుగు సార్లు రథసప్తమి, పవిత్రోత్సవాలు, వసంతోత్సవాలు, బ్రహ్మోత్సవాలకు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు.8 పరదాలు అమ్మవారికి బహుకరణహైదరాబాద్‌కు చెందిన వెంకట రామ ప్రసాద్ శర్మ దంపతులు పద్మావతి అమ్మవారి ఆలయంలో 8 పరదాలను బహుకరించారు. ఈ పరదాలను డిప్యూటీ ఈవో గోవిందరాజన్, అర్చకులు బాబు స్వామికి దాత అందజేశారు.

# సిలిండర్ పేలి ఇద్దరు మృతి.. మరో 8 మందికి గాయాలు



**అమరావతి :** ఏపీలోని నంద్యాల మండలంలో విషాదం చోటు చేసుకుంది. ఓ ఇంట్లో వంట చేస్తుండగా సిలిండర్ పేలి ఇద్దరు మృతి చెందారు. మండలంలోని చాపిరేవులలో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో నివాసముంటున్న వెంకటమ్మ అనే మహిళ ఇంట్లో మంగళవారం వంట చేస్తుండగా ఒక్కసారిగా సిలిండర్ పేలింది.ఘటనలో వెంకటమ్మ(62), ఆమె మనవడు దినేష్(9) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే చనిపోయారు. గాయపడిన మరో 8 మందిని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. సిలిండర్ పేలుడు దాటికి ఇంటి పక్కనే ఉన్న రేకుల షెడ్డు కుప్పకూలింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మహాకుంభమేళా వేళ.. అయోధ్యకు పోటెత్తుతున్న భక్తులు.. ఒక్క రోజే 25 లక్షల మంది దర్శనం



**ప్రయాగ్‌రాజ్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయా గ్‌రాజ్‌లో మహాకుంభమేళా కొనసా గుతోంది. గంగా, యమున, సరస్వతీ నదు లు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్య స్నా నాలు ఆచరించేందుకు ప్రపంచం నలు మూలల నుంచి అంచనాలకు మించి తరలి వస్తున్నారు. మహాకుంభమేళా వేళ యూపీలోని ప్రఖ్యాత ప్రదేశం అయోధ్యకు కూడా భక్తులు పోటెత్తుతున్నారు. అయోధ్య రామ మందిరాన్ని సందర్శిస్తున్నారు. ముఖ్యంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున అయోధ్యలోని రామ మందిరాన్ని 25 లక్షల మందికిపైగా భక్తులు సందర్శించినట్లు ఆలయ ట్రస్ట్ తెలిపింది. భక్తులు రామ్ లల్లాతోపాటు హనుమాన్‌గర్హి ఆలయాన్ని సందర్శిస్తున్నట్లు పేర్కొంది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు వస్తున్న భక్తులు అటునుంచి అయోధ్యకు వస్తున్నట్లు తెలిపింది. కాగా, భక్తుల రాకతో అయోధ్యా నగరి రద్దీగా మారింది. మరోవైపు రానున్న రోజుల్లో అయోధ్యకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఈ మేరకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రద్దీ దృష్ట్యా రామ మందిరం, హనుమాన్ గర్హి ఆలయాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించింది. 15 కోట్ల మంది పుణ్య స్నానాలుత్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు కోట్ల సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నారు. ఇప్పటికే 15 కోట్ల మంది మహాకుంభ్‌లో అమృత స్నానాలు చేశారు. అయితే రేపు మౌనీ అమావాస్య సందర్భంగా .. కుంభమేళాకు ఒక్క రోజే సుమారు పది కోట్ల మందికిపైగా వచ్చే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. దీని కోసం యూపీ సర్కారు భారీగా ఏర్పాట్లు చేస్తున్నది. గడిచిన 17 రోజుల్లో ప్రతి రోజూ సుమారు కోటి మంది వరకు పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. బుధవారం మౌనీ అమావాస్య కోసం భారీ ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వం పేర్కొన్నది.

## పార్టీ మార్పుపై వైసీపీ మరో ఎంపీ కీలక వ్యాఖ్యలు




**అమరావతి :** వైసీపీ కీలక నాయకుడు విజయసాయి రెడ్డి తన రాజ్యసభ సభ్యాత్వానికి రాజీనామా చేసి సంచలనం సృష్టించాడు. అదే బాటలో మరో ఎంపీ కూడా పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలపై వైసీపీ ఎంపీ అయోధ్యరామిరెడ్డి స్పందించారు. తాను పార్టీ మార్పు వార్తలు అవాస్తవమని పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో అప్ అండ్ డౌన్స్ ఉంటాయని, ఎన్నికల్లో ఓడినప్పుడు వచ్చే ఒత్తిళ్లను తట్టుకుని నిలబడే వ్యక్తి అసలైన రాజకీయ నాయకుడని అన్నారు. ఎమ్మెల్సీలపై కూడా ఒత్తిడి ప్రభావం ఉంటుందని అన్నారు. విజయసాయి రెడ్డి ఎందుకు పార్టీకి రాజీనామా చేసిన విషయాన్ని ఆయనే స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. సాయిరెడ్డి ఒత్తిళ్లకు తలొగ్గే వ్యక్తి కాదు. ఆయన రాజకీయాలకు ఎందుకు దూరంగా ఉంటున్నారో ఆయన వ్యక్తిగతమని వెల్లడించారు. కష్టాలు వచ్చినప్పుడే పోరాటాలు చేయాలి. నిలబడాలి. అప్పుడే పార్టీ మనుగడ కొనసాగుతుందని అన్నారు. రాజకీయాల్లో నుంచి వచ్చిన వారికి కష్టాలు తెలుస్తాయి. ఇతర రంగాల నుంచి వచ్చిన వారికి ఆ కష్టాలు అంతగా తెలియవని పేర్కొన్నారు.

## కెస్లాపూర్‌లో ప్రారంభమైన నాగోబా జాతర పూజలు



**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్‌లో మెస్రం వంశీయులు మంగళవారం నాగోబా జాతర పూజలను ప్రారంభించారు. గంగా జలాన్ని, ఆలయ ప్రాంగణంలోని మురాడి వద్దకు మెస్రం వంశీయులు తీసుకొచ్చారు. గ్రామంలోని పాత ఆలయం నుంచి నాగోబా విగ్రహాన్ని ఊరేగింపుగా గర్భగుడిలో భద్రపరిచారు. అనంతరం ఆలయ సమీపంలోని కోనేరు నుంచి మట్టి కుండల్లో నీటిని తీసుకువచ్చి పుట్టలు చేస్తారు. అర్ధరాత్రి 11:30 సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జాతర ప్రారంభం కానుంది. పూజా కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు మెస్రం వంశీయులు పాల్గొంటారు. ఐదు రోజులపాటు జరిగే జాతరలో తెలుగు రాష్ట్రాల నుంచి కాక మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిషా రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరవుతారు.

## అమీన్‌పూర్‌లో మళ్లీ మొదలైన హైడ్ర కూల్చివేతలు



**సంగారెడ్డి :** హైడ్రా కూల్చివేతలు మళ్లీ మొదలయ్యాయి. సంగారెడ్డి జిల్లాలోని అమీన్ పూర్ పద్మావతి లే అవుట్‌లో మంగళవారం అధికారులు అక్రమ కట్టడాలను నేలమట్టం చేశారు. ఏపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కాటసానికి చెందిన ఫెన్సింగ్‌ను తొలగించారు. అలాగే వందనపురి కాలనీలో మరికొన్ని నిర్మాణాలను కూల్చివేశారు. కాగా, అమీన్‌పూర్ పెద్ద చెరువును ఆనుకుని ఉన్న పద్మావతి నగర్ లే అవుట్.. 193, 194, 323 సర్వే నెంబర్లలో 24 ఎకరాల్లో విస్తరించి ఉన్న లే అవుట్ కబ్జాకు గురైందని బాధితులు గతంలోనే అధికారులకు ఫిర్యాదు చేశారు. రాజకీయ పలుకుబడితో చుట్టూ ప్రహరీ నిర్మించారని భాదితులు ఆరోపిస్తున్నారు. సుమారుగా 2006 నుంచి ఈ అంశం పై పోరాడుతున్నామని తెలిపారు. మొత్తం 294 ప్లాట్స్ తో ఏర్పాటు చేసిన పద్మావతి నగర్ లే అవుట్ విషయంపై నాలుగు నెలల క్రితం బాధితులు మొదటగా హైడ్రాను ఆశ్రయించకారు. సర్వే చేసి మూడు నెలల క్రితం చుట్టూ నిర్మించిన గోడను హైడ్రా అధికారులు కూల్చివేశారు. అయితే కూల్చివేతల తర్వాత కబ్జాదారులు కొద్ది రోజులకే ఐరన్ ఫెన్సింగ్ వేశారు. దీంతో మరోసారి బాధితులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన హైడ్రా మళ్లీ కూల్చివేతల పనులను చేపట్టింది.

## ఏపీలో కూటమి పాలనపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఫైర్




**అమరావతి :** ఏపీ కూటమి పాలనపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా దాటవేస్తున్న సీఎం చంద్రబాబు వైఖరిని పవన్ కల్యాణ్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు పాలన సర్వం మోసంగా మారిందని, అన్నదాత సుఖీభవ కాస్తా.. అన్నదాత అప్పోభవగా అయ్యిందని ఆరోపించారు. ఆడబిడ్డ నిధి కాస్తా ఏడుపు విధిగా, తల్లికి వందనం కాస్తా తల్లికి తద్దినంగా మారిందని దుయ్యబట్టారు. ఎన్నికల్లో నారా భుజాలను మోసిన డిప్యూటీ సీఎం పవన్ ఇప్పుడు ఏ గుడి మెట్లు కడుగుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా హామీలు అమలు చేస్తామన్నారు. ఇప్పుడు పచ్చి అబద్దాలు చెబుతూ ఆచరణ సాధ్యం విమర్శించారు.

# ఫిలింనగర్‌లో బైక్‌ను ఢీకొట్టిన లారీ.. పదేండ్ల బాలిక మృతి

## హైదరాబాద్‌లోని షేక్‌పేటలో ఘోర రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని షేక్‌పేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మంగళవారం ఉదయం షేక్‌పేట పరిధిలోని ఫిలింనగర్‌లో వేగంగా దూసుకొచ్చిన లారి ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో పదేండ్ల బాలిక అక్కడికక్కడే మృతిచెందింది. గడ్డం హేమ సుందర్ అనే వ్యక్తి ఐదో తరగతి చదువుతున్న తన కుమార్తె అథర్విని స్కూల్‌లో వదిలేందుకు బైక్‌పై వెళ్తున్నారు. ఫిలింనగర్ వద్ద ఓవర్‌టేక్ చేసే క్రమంలో అదుపుతప్పిన లారీ.. వీరి బైక్‌ను బలంగా గుద్దింది. దీంతో లారీ వెనుక చక్రాల కింద పడిన బాలిక అక్కడికక్కడే మరణించింది. తండ్రి సుందర్ గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రుడిని దవాఖానకు తరలించారు. అతడు ఓ ప్రముఖ న్యూస్ చానల్ డిజిటల్ హెడ్‌గా పనిచేస్తున్నారని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి




దర్యాప్తు చేస్తున్నారు. ఆరాంఘర్ ఫ్లైఓవర్‌పై.. మితిమీరిన వేగం, నిర్లక్ష్యానికి ముగ్గురు యువకులు బలయ్యారు. రాజేంద్రనగర్‌లోని శివరాంపల్లి వద్ద ఆరాంఘర్ ఫ్లైఓవర్‌పై ఓ బైక్ డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరు దవాఖానలో ప్రాణాలు కోల్పోయారు. మృతులను బహదూర్‌పురా, తలాబ్‌కట్టకు చెందినవారిగా గుర్తించారు. మంగళవారం తెల్లవారుజామున బహదూర్‌పురాకు చెందిన అహ్మద్, మాజ్ ఖాద్రి, తలాబ్‌కట్టకు చెందిన సయీద్ అనే ముగ్గురు ఆరాంఘర్ ఫ్లైఓవర్‌పై బహదూర్‌పురా నుంచి ఆరాంఘర్ వైపు ఒకే స్కూటర్‌పై వెళున్నారు. స్టంట్లు చేస్తూ అతివేగంతో దూసుకెళ్తున్నారు. ఈ క్రమంలో శివరాంపల్లి సమీపంలోకి రాగానే అదుపుతప్పి ఫ్లైఓవర్‌పై ఎలక్ట్రిక్ పోల్‌ను ఢీకొట్టింది. అనంతరం అది డివైడర్ వైపు దూసుకెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడంతో ఇద్దరు ఘటనా స్థలంలో మరణించారు. మరొకరు హాస్పిటల్‌లో చనిపోయారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతులు మైనర్లని వెల్లడించారు.

# హత్యకు ముందు గురుమూర్తికి క్లీన్ చిట్.. అలాంటోడు అలా చేశాడా?



**హైదరాబాద్:** సాయం అడిగితే కాదనకుండా చేస్తాడని.. అలాంటి వ్యక్తి ఇంత దారుణంగా ప్రవర్తించాడో తమకు అర్థం కావట్లేదంటూ చెబుతున్న విషయాలు పోలీసులు సైతం ఆశ్చర్యానికి గురవుతున్నట్లుగా చెబుతున్నారు. భార్యను చంపి.. శవాన్ని మాయం చేసే క్రమంలో అత్యంత రాక్షసంగా.. కిరాతకంగా వ్యవహరించిన గురుమూర్తి వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగానే కాదు.. జాతీయ స్థాయిలోనూ నివ్వెరపోయేలా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గురుమూర్తిది ఎలాంటి తీరు? తాను పని చేసే చోట ఎలా వ్యవహరిస్తాడు? అతని వైఖరి ఎలా ఉంటుంది? లాంటి అంశాలపై పోలీసులు ఫోకస్ చేయగా.. విస్మయకర నిజాలు వెలుగు చూశాయి. గురుమూర్తిది మెతక స్వభావమని.. తాను పని చేసే చోట ఇతరులతో చక్కగా ప్రవర్తించటమే కాదు.. విధుల్లోనూ క్రమశిక్షణకు మారుపేరు అన్నట్లుగా ఉంటాడ నిపేర్కొన్నారు. సాయం అడిగితే కాదనకుండా చేస్తాడని.. అలాంటి వ్యక్తి ఇంత దారుణంగా ప్రవర్తించాడో తమకు అర్థం కావట్లేదంటూ చెబుతున్న విషయాలు పోలీసులు సైతం ఆశ్చర్యానికి గురవుతున్నట్లుగా చెబుతున్నారు. మీర్ పేట వివాహిత కిరాతక హత్య కేసుకు సంబంధించి నిందితుడు గురుమూర్తి (భర్త) తీరుపై పోలీసులు విచారణ చేపట్టారు. అతను పని చేసే చోట సహోద్యోగులు చెప్పిన మాటలు ఆసక్తికరంగా మారాయి. నిందితుడు గురుమూర్తి డీఆర్ డీవోలో కాంట్రాక్టు విధానంలో సెక్యూరిటీ సిబ్బందిగా పని చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో.. అతడి తీరు గురించి తెలుసుకునేందుకు అతడు పని చేసే చోట అతని గురించి విచారించారు పోలీసులు. ఈ క్రమంలో అతడి క్రమశిక్షణ గురించి సహోద్యోగులు చెప్పిన మాటలు..అతను చేసిన ఘోరానికి భిన్నంగా ఉన్నాయి. సాయం చేసే వ్యక్తిత్వమని.. ప్లాస్టిక్ వస్తువులు వాడేందుకు ఇష్టపడడని.. ఛాయ్ తాగేందుకు.. భోజనం తెచ్చే క్యారేజీ కోసం ప్లాస్టిక్ ఉపయోగిండని పేర్కొన్నారు. ఇటీవల తనకు తెలిసిన ఒక వ్యక్తికి జాబ్ లోకి పెట్టించినట్లుగా పోలీసుల విచారణలో వెలుగు చూసింది. ఇరుగు పొరుగుతో గురుమూర్తి ఎక్కువగా మాట్లాడేవాడు కాదని స్థానికులు చెబుతునారు. భార్య శవాన్ని ఎలాగైనా మాయం చేయాలన్న ఉద్దేశంతో ఇంత దారుణంగా వ్యవహరించి ఉంటారని భావిస్తున్నారు. హత్య జరిగిన రోజు ఏం జరిగిందనే కోణంలో పోలీసులు.. ఇరుగుపొరుగు నుంచి మరిన్ని వివరాలు సకరించారు. గురుమూర్తి ఉండే భవనంలోని మరో వ్యక్తి 15వ తేదీ ఉదయం బయటకు వెళ్లి ఇంటికి వచ్చాడు. అప్పటికే భార్యను చంపిన గురుమూర్తి ఇంట్లో ఉన్నాడు. ఇంట్లోకి వెళ్లే సమయంలో దుర్వాసన ఎక్కువగా రావటాన్ని గమనించాడు. అనుమానాస్పదంగా ఉన్నప్పటికీ.. పండగ సమయంలో ఎవరో మాంసం వండుకుంటున్నారనే భావనతో పట్టించుకోకుండా .ఖాళీ చేసి వెళ్లిపోయినట్లుగా గుర్తించారు.

# మిగిలిన ఐదుగురు ఎవరు? పోలీసులతో గొడవపడే ధైర్యం ఎక్కడిది?

**గుంటూరు :** కేసులో కీలక నిందితుడిగా అనుమానిస్తున్న గుడివాడ టీడీపీ నేత కామేపల్లి తులసిబాబును కస్టడీలోకి తీసుకున్న పోలీసులు పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబడుతున్నట్లు చెబుతున్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ క్రిష్ణంరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడు కామేపల్లి తులసిబాబును ఒంగోలు ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆధ్వర్యంలో పోలీసులు విచారిస్తున్నారు. ఒక సామాన్యుడైన తులసిబాబు సీఐడీ డీజీని ఎలా కలిసేవారని, ఆయన హోదా ఏంటని పోలీసులు తెలుసుకుంటున్నారు. అదే సమయంలో పోలీసు విచారణకు రమ్మంటే ఎస్పీ కార్యాలయం ముందు గొడవ పడేంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక విషయాలు తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. కేసులో కీలక నిందితుడిగా అనుమానిస్తున్న గుడివాడ టీడీపీ నేత కామేపల్లి తులసిబాబును కస్టడీలోకి తీసుకున్న పోలీసులు పలు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబడుతున్నట్లు చెబుతున్నారు. రఘురామ గుండెలపై కూర్చొని ఎందుకు కొట్టావు? అలా కొట్టే సమయంలో వీడియో ఎందుకు తీయించావు? ఆ వీడియోను ఎవరికి చూపించావు? వంటి విషయాలను పోలీసులు అడిగినట్లు సమాచారం. అదేవిధంగా రఘురామను కొట్టాల్సిన అవసరం ఏంటి? రఘురామ కేసులో ఇన్ వాల్వ్ అవ్వాల్సిన అవసరం ఎందుకొచ్చిందనే విషయాలపైనా పోలీసులు ప్రశ్నిస్తున్నారు. అప్పటి సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ తో ఎటువంటి సంబంధాలు ఉన్నాయి. ఆయనను కలవాలంటే ఎలాంటి అపాయింట్మెంట్ లేకుండా



నేరుగా ఎలా కలిసేవాడివి? దాడి చేసిన సమయంలో రఘురామ గదిలో ఉన్న ఐదుగురు ఎవరు? ముసుగులు వేసుకుని దాడి చేసిన వారి పేర్లు ఏంటి? ఎవరెవరు ఆ గదిలోకి వచ్చి వెళ్లారు? ఎన్నిసార్లు తలుపులు మూసి తెరిచారు? వంటి విషయాలను కూపీ లాగినట్లు తెలుస్తోంది. అయితే పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు నాకు తెలియదు? సంబంధం లేదన్న మాటే తులసిబాబు చెబుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కాగా, వైసీపీ ప్రభుత్వంలో సీఐడీ చీఫ్ గా పనిచేసిన పీవీ సునీల్ కుమార్ కు కామేపల్లి తులసిబాబు ప్రధాన అనుచరుడిగా పోలీసులు చెబుతున్నారు. ఆయన ప్రోద్భలంతోనే 2021 మే 14న సీఐడీ కస్టడీలో ఉన్న తనపై తులసిబాబు దాడిచేశాడని, గుండెలపై కూర్చొని పిడిగుద్దులు బాది అంతమొందించేందుకు ప్రయత్నించాడని డిప్యూటీ స్పీకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఈ నెల 8న తులసిబాబును పోలీసులు విచారించారు. అయితే పోలీసు విచారణకు సహకరించలేదన్న కారణంతో అరెస్టు చేసి జుడీషియల్ కస్టడీకి తరలించారు. ఇక నిందితుడిని పోలీసు కస్టడీకి అప్పగించాలని విచారణాధికారి కోర్టులో పిటీషన్ వేయగా, 27వ తేదీ మధ్యాహ్నం నుంచి 29వ తేదీ మధ్యాహ్నం వరకు కస్టడీకి అప్పగిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. దీంతో గుంటూరు నుంచి ఒంగోలుకు తీసుకువచ్చి ఎస్పీ దామోదర్ ఆధ్వర్యంలో పోలీసులు విచారిస్తున్నారు. మరోవైపు ఈ నెల 8న పోలీసు విచారణకు వచ్చిన తులసిబాబు ఒంగోలు ఎస్పీ కార్యాలయం ఎదుట పోలీసులతో గొడవ పడటాన్ని ఎస్పీ సీరియస్ గా తీసుకున్నారని అంటున్నారు. ఓ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి పోలీసులపై తిరుగుబాటు చేసేటంతటి ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందని ఆరా తీస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా తులసిబాబు స్వగ్రామంలో కొందరికి అగ్రిగోల్డ్ డబ్బు చెల్లించినట్లు అభియోగాలు ఉన్నాయి. ఈ విషయంపైనా నిందితుడిని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. తనపై కస్టోడియల్ టార్చర్ కేసులో పోలీసులు సరిగా వ్యవహరించడం లేదని డిప్యూటీ స్పీకర్ రఘురామ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసులో ప్రధాన నిందితులైన ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేయకపోవడం, ముసుగు వ్యక్తులను గుర్తించే పనిని నెమ్మదిగా చేయడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ కేసులో రిటైర్డ్ ఎఎస్పీ విజయపాల్, టీడీపీ నేత కామిపల్లి తులసిబాబును పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. మరో నిందితురాలు గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతిని అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం పరారీలో ఉన్న ఆమె ఇంటికి నాలుగుసార్లు నోటీసులు అంటించారు. ఆమె ఆచూకీ కోసం జల్లెడ పడుతున్నారు.

# ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

**బెంగళూరు:** ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు క్రిస్ గోపాలకృష్ణన్, మాజీ ఐఐఎస్సీ డైరెక్టర్ బలరాంతో పాటు మరో 16 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఇన్ఫోసిస్ కో-ఫౌండర్ క్రిస్ గోపాలకృష్ణన్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదైంది. 2014లో హనీట్రాప్ కేసులో తనను ప్లాన్ చేసి, అన్యాయంగా ఇరికించి ఉద్యోగం తొలగించారంటూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ (ఐఐఎస్సీ) మాజీ ప్రొఫెసర్ దుర్గప్ప ఆరోపించారు. దీంతో.. ఒక్కసారిగా ఈ విషయం సంచలనంగా మారింది.

అవును... ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు క్రిస్ గోపాలకృష్ణన్, మాజీ ఐఐఎస్సీ డైరెక్టర్ బలరాంతో పాటు మరో 16 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ మేరకు తనను 2014లో ఓ హనీ ట్రాప్



కేసులో ఇరికించారని, ఫలితంగా ఐఐఎస్సీ ఫ్యాకల్టీ విధుల నుంచి తొలగించారని ఐఐఎస్సీ ప్రొఫెసర్ దుర్గప్ప పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో ఆయన... తాను కులపరమైన దూషణలతో పాటు బెదిరింపులను ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. 2014లో గోపాలకృష్ణన్, బలరాం మొదలైనవారు హనీ ట్రాప్ చేసి, తప్పుడు కేసులో ఇరికించారని, వీరికి మరికొంతమంది ఇతర ఫ్యాకల్టీ సభ్యులు సహకరించారని పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే.. దీనిపై క్రిస్ గోపాలక్రిష్ణన్ నుంచి స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో.. ఈ ఫిర్యాదు మేరకు 71వ సిటీ సివిల్ అండ్ సెషన్ కోర్టు ఆదేశాలతో బెంగళూరులోని సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. కాగా.. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుల్లో ఒకరైన క్రిస్ గోపాలకృష్ణన్.. 2011 నుంచి 2014 వరకూ ఆ సంస్థ వైఎస్ ఛైర్మన్ గా పనిచేశారు. అంతకంటే ముందు 2007 నుంచి 2011 వరకూ ఇన్ఫోసిస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గానూ, మేనేజింగ్ డైరెక్టర్ గానూ పనిచేశారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీ బాధ్యతల స్వీకరణ

**– ఫలించిన ప్రణవ్ వ్యూహం**



**హుజూరాబాద్, జనవరి 28:**ఎప్పుడు ఎప్పుడా అనీ ఎదురుచూ స్తున్నటు వంటి జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం మంగళవారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆసియా లో రెండవ అతిపెద్ద మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం కొలువుదీరింది. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి డి.ప్రకాష్ ఈ కార్యక్రమానికి హాజరై పదవీస్వీకరణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం మార్కెట్ చైర్మన్ గా పుల్లూరి స్వప్న-సదానందం, వైస్ చైర్మన్ ఎర్రంరెడ్డి సతీష్ రెడ్డి, డైరెక్టర్లుగా కామిడి శ్రీపతి రెడ్డి, నల్లగోని సతీష్, మాదాసి సునీల్, నాయినేని రాజేశ్వరరావు, తాళ్లపల్లి శ్రీనివాస్, ఎగ్గేటి సదానందం, మనుపటి సురేష్, గడ్డం దీక్షిత్, ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, ఎండి రషీద్ పాష, కందల తిరుపతి, దొడ్డ శ్యామ్ కుమార్, కటంగూరి శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి వొడితల ప్రణవ్ అభినందనలు తెలియజేస్తూ రైతులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, రైతు సమస్యలే ప్రధాన అజెండాగా ముందుకు వెళ్లాలని, మార్కెటింగ్ వ్యవస్థ పై మరింత నమ్మకం కలిగించేలా పాలకవర్గం పనిచేయాలని, మార్కెట్ కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి మల్లేషం, గ్రేడ్ టూ కార్యదర్శి రాజా, మార్కెట్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామకృష్ణ జూనియర్ కళాశాల ఫేర్ వెల్ డే వేడుకలు





**కోరుట్ల , జనవరి 28:**కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్లో మంగళవారం రామకృష్ణ జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఇంటర్మీడియట్ అనేది ఒక కీలకమైన దశగా పేర్కొన్నారు ఇంటర్మీడియట్ లో ఎవరైతే క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుంటారో వారు భవిష్యత్తులో మంచి స్థానాన్ని అదోహించడం జరుగుతుందని పిల్లలు ఎవరు కూడా చెడు అలవాటులకు బానిస కాకుండా ముఖ్యంగా డ్రగ్స్ వంటి అలవాట్లుకు బానిస కాకుండా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గాలి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సకినాల సిబ్బంది లావణ్య సంతోష్ నాగరాజు మహేష్ మనోహర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## సామాజిక ఉద్యమ నేతకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ అవార్డు

**సత్కరించినందుకు భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ మండల అధ్యక్షులు బొక్క వినేష్ మాదిగ మహిళా మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మాదిగ ఆధ్వర్యంలో**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 28** :భద్రాచలం మన్యశ్రీ మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గాదే మాధవ రెడ్డి ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ని కులంతోను మతంతోనూ చూడకుండా ఆయన చేసిన పోరాటాలు 30 సంవత్సరాల సుదీర్ఘ నిబద్ధతతో ప్రజలకు సేవ చేయడమే కాకుండా దేశంలో తెలంగాణలో ఆరోగ్యశ్రీ పథకాలే కాకుండా ప్రజలకు ఉపయోగకరమైన మరెన్నో పథకాలు తెచ్చి పెట్టిన ఘనతను గుర్తించి పద్మశ్రీ అవార్డును ఇచ్చినందుకు మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నందుకు మాదిగ సమాజం గర్విస్తున్నందుకు మాకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతగానో సంతోష స్తున్నాము .మరియు దళిత సీనియర్ నాయకులు ముద్దా పిచ్చయ్య మాదిగ చెట్ల రవి మాదిగ మాజీ మండల అధ్యక్షుడు పొట్ట పింజర్ ప్రకాష్ మాదిగ బొక్కా రాంబాబు మాదిగ పింగిలి నాగరాజు మాదిగ కనుక శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం మున్సిపాలిటీ పాలకపక్ష కౌన్సిలర్ల పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 28 :**ఈ కార్యక్రమంలో 23 వ వార్డు అభివృద్ధి కోసం కొత్తగూడెం పట్టణ సమగ్ర అభివృద్ధి సంక్షేమం సేవా కార్యక్రమాలు కోసం అను నిత్యం పనిచేసిన తాజా మాజీ కౌన్సిలర్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్, సెంటర్ రైల్వే డి ఆర్ యు సి సి మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డిని.మునిసిపల్ కమిషనర్ శేష అంజన్ స్వామి మరియు తాజా మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ శ్రీమతి కాపు సీతామాలక్ష్మి మున్సిపల్ అధికారులు పూలమాలలతో శాలువాలతో మెమొంటో, మెడల్ ఇచ్చి ఘనంగా సత్కరించారుఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి 23వ వార్డు తో పాటు కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి చేసిన కృషి, సేవలకు గుర్తింపుగా ప్రశంస పత్రాన్ని అందించి ఘనంగా సత్కరించారు

## చివరి చైర్పర్సన్ చివరి మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి వి ప్రజా ప్రతినిధులను సన్మానించిన టీబీజీకేఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 28 :**కొత్తగూడెం :రామవరం టీబీజీకేఎస్ ఆఫీసులో టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బృందానికి పదవి విరమణ సందర్భంగా సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి, రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం పాల్గొన్నారు.టీబీజీకేస్ ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ కి, ఎంపీపీ బాదవత్ శాంతి కి, ఎంపీ టీసీ కూసాన వీరభద్రం కి , వార్డు కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు కి, బండారి రుక్మంగాధర్ రావు కి, అంబుల వేణుగోపాల్ కి, దూడల బుచ్చయ్య కి, కేశం శెట్టి సుజాత ని సన్మానించడం జరిగింది.జాతీయ కార్మిక రత్న అవార్డు తీసుకున్నా రాసూరి శంకర్ ని, సెంట్రల్ వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ ఎన్నికైన శైలేష్ కిరణ్ ని సన్మానించడం జరిగింది. వీరి తో పాటు వివిధ యూనియన్ల లో పనిచేసిన వారు టీబిజికేస్ మీద నమ్మకంతో గతంలో టీబీజీకేస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఉండి కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిందని 20 మంది టీబీజీకేఎస్ యూనియన్ లో జాయిన్ అవ్వడం జరిగింది. జాయిన్ అయినవారు శనిగరపు( బోరింగ్ ) శంకర్, అనుదీప్, నాగరాజు, విజయ్, అన్వర్, అరుణ్, సత్యనారాయణ, రాము, రవి, వెంకట్రావు, రామారావు మరి కొంతమంది ని టీబీజీకేఎస్ బిఆర్ఎస్ కండువాగప్పి మిర్యాల రాజి రెడ్డి యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ వసికార్ల కిరణ్, కాగితపు విజయ్ కుమార్, బూర్గుల రవికుమార్, మీసాల మురళి, కంచర్ల శ్రీనివాస్,ప్రసాద్, ఆవు నూరి సంజీవరావు, లిక్కి చంద్రశేఖర్,అశోక్, సూర్య నారాయణ,సూరజ్, తిరుపతి, అమరేందర్, విజయ భాస్కర్, రాజ్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్యాం బాబు, సూరిబాబు మొయినుద్దీన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## బ్యాంకులు సరైన భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

**జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 28** :జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సమావేశ ̃మయ్యా రు.ముఖ్యంగా ఇటీవల వరంగల్ మరియు బీదర్ ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగతనాలను ఉద్దేశించి,అలాంటి సంఘ టనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంకుల లోపల మరియు వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాం కులలో ఉండే సెక్యూరిటీ అలారం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఏటీఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకో వాలని,అక్కడ సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పట ̃కప్పు డు తనిఖీ చేసుకోవాలని సూచించారు.సామాజిక బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరఫునుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా కరపత్రాల ను,పోస్టర్లను తయారుచేసి ముఖ్య మైన ప్రదేశాల్లో అతికించాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటి స్తూ చర్యలు తీసుకోవాలని తెలియ జేశారు.ప్రభుత్వ ఇన్సూరెన్స్ స్కీములకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి వారు జీవిత బీమాలు చేసుకునే విధంగా ప్రచారం చేపట్టాలని కోరా రు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ సింగ్ ఐపిఎ స్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, కొత్తగూడెం డిఎస్పీ రెహా మా న్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీం దర్ రెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేం దర్ మరియు జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొ న్నారు.

## సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ నెంబర్ వన్

**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో**
**తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి**
**మొన్నటి వరకు బిఆర్ఎస్ నాయకులు ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదన్నారు**
**ఇప్పుడేమో అర గ్యారంటీలు అమలు చేశారని అంటున్నారు**
**ఒకేసారి 4 సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుంది**
**రైతులందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉండాలి**
**మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి**
**కాంగ్రెస్ చేస్తున్న మంచి పథకాలను చూస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కుళ్లు కుంటున్నారు**
**ప్రజల నుండి వచ్చిన స్పందన చూసి ఓర్వ లేకపోతున్నారు**
**పది సంవత్సరాలు ఏ ఒక్కరికైనా రేషన్ కార్డు అందజేశారా**
**10 సంవత్సరాలలో మీరు చేయలేని పని 13 నెలలో సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపించారు**
**నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేసినందుకు వర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం**
**సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ టిపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం**



**సిద్ధిపేట** :రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిందని ఎన్నో సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ నెంబర్ వన్ గా ప్రజల గుండెల్లో నిలిచిందని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ దరిపల్లి చంద్రం అన్నారు. సిద్ధిపేటలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకేసారి నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడైనా అధికారంలో ఉంటే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. గత టిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి ఆర్థిక వ్యవస్థ నాశనం అయిందని వాటన్నిటిని ఎదిరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి జరుగుతున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో ప్రజల నుంచి ప్రభుత్వానికి మంచి స్పందన సానుభూతి వస్తున్నదని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు మొన్నటి వరకు ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని ప్రజలను తప్పుదో పట్టించే ప్రయత్నం చేశారని అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో ప్రజలను మరోసారి మోసగించేందుకు అర గ్యారంటీలు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. మీ అబద్ధపు మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకేసారి నాలుగు పథకాలను అమలు చేయడం ఆనందంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే వెనక్కి తగ్గదని రానున్న ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కింద ఆర్థిక సహాయం అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఇంత మంచి పథకాలు ప్రజలకు అందకుండా బిఆర్ఎస్ నాయకులు అడ్డుపడుతున్నారని కండ్లు ఉండి కూడా వాళ్ళు చూడడం లేదని అన్నారు. వీలైతే అర్హులైన వారికి పథకాలు అందించేందుకు కృషి చేయాలని ఇంత మంచి పథకాలు అందజేస్తున్న ప్రభుత్వానికి రాజకీయాకు అతీతంగా కలిసి రావాలని అన్నారు. రైతు భరోసా కింద ఆర్థిక సహాయం అందిస్తున్న రైతులందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉండాలని అన్నారు. మీరందరూ ఆశీర్వదిస్తే మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని మరిన్ని పథకాలు ప్రజలకు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని అన్నారు. పది సంవత్సరాల్లో ఏనాడైనా ఏ ఒక్కరికైనా రేషన్ కార్డు అందించారా అని అన్నారు. 10 సంవత్సరాలలో మీరు చేయలేని పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తుంటే చూసి ఓర్వలేక కుళ్ళు కుంటున్నారని అన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలకు ఏ ప్రభుత్వానికి అండగా ఉండాలో వారికి తెలుసు అని అన్నారు. ఈసారి నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఆత్మవిశ్వాసం పెంచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాకీ ఆనంద్, రియాజ్,పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయాసుద్దీన్ , అనిల్ , అఖిల్ అహ్మద్, రాకేష్, బైరి సాయి, విజయ్, నజ్జు, ఫయాజ్ అహ్మద్. సాజిద్, పరిశి తదిరులు పాల్గొన్నారు

## కెసిఆర్ కాలనీని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల , జనవరి 28:** కోరుట్ల పట్టణంలో గల కెసిఆర్ కాలనీని మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా కెసిఆర్ కాలనీలో నివసిస్తున్న ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని ఇప్పటివరకు తమకు ఇండ్ల పట్టాలు కూడా ఇవ్వలేదని జువ్వాడి కృష్ణారావుకు మొరపెట్టుకున్నారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఇట్టి విషయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం నాయకులు పుప్పాల ప్రభాకర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నజ్జు లక్ష్మణ్ కెసిఆర్ కాలనీవాసులు పాల్గొన్నారు

## కొమురవెల్లి ఆలయ ప్రాంగణంలో కత్తితో అఘోరి హల్చల్



**సిద్దిపేట జిల్లా:** :కొమురవెల్లి మల్లన్న గుడిలో అఘోరి నాగసా ధువు ఈరోజు నానా రచ్చ చేసింది, కత్తితో పలువురిపై దాడి చేస్తూ భక్తులను బయాంబ్రాంతులకు గురిచేసింది, ఆలయ ప్రధాన ద్వారం నుంచి స్వామివారి దర్శనానికి అనుమతి ఇవ్వాలని మొండి పట్టు పట్టింది.పూర్తి దిగంబరంగా ఆల యానికి వచ్చిన అఘోరీ ఆలయం ప్రధాన ద్వారం నుంచి తనను దర్శనానికి అనుమతించా లంటూ హల్చల్ చేసింది. అయితే వస్త్ర ధారణతో దర్శనానికి వస్తే అనుమ తినిస్తామం టూ ఆలయ అధికారులు సూచించారు.తనను ఇలాగే దర్శనానికి అనుమతించాలంటూ ఆలయ అధికారులతో వాగ్వివాదానికి దిగిన అఘోరీ కత్తితో అక్కడున్న వారిపై ఆకస్మికంగాదాడి చేసింది. అఘోరీ దాడిలో పలువురికి గాయాలయ్యా యి. మొదటి నుంచి కూడా అఘోరీ తెలుగు రాష్ట్రాల్లో తన వివాద్పద వైఖరితో ఉద్రిక్తతలు సృష్టిస్తున్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ గుడిలో పూజలతో వెలుగు లోకి వచ్చిన మహిళా అఘోరి శ్రీకాళహస్తి సహా ఏపీలోని పలు దేవాల యాల సందర్శనల సందర్భంగా గొడవకు దిగింది. ఈ విషయంలో ఆలయ అధికారులు కూడా మొండి పట్టు పట్టారు. బట్టలు వేసుకుని దర్శనానికి రావాలని సూచించారు. భక్తులు ఆమె తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్

**తిరుమల,జనవరి28:** శ్రీవారిని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణన్ మంగళవారం దర్శించుకున్నారు. బుధవారం జీఎస్ఎల్వీ ఏఫ్-15 శాటిలైట్ని ప్రయోగించనున్న నేపథ్యంలో ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. నారాయణన్కు అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. వెంకన్నను దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## వరంగల్ లో జరగనున్న బీసీ హక్కు సాధన సమితి రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి



**ఖమ్మం : జనవరి 28, :** జనవరి 31వ తేదీన వరంగల్ లోని హంటర్ రోడ్డులో గల సంతోషిమాత దేవాలయం దగ్గరలో ఉన్న ఐరన్ అండ్ సిమెంట్ సిండికేట్ కార్యాలయంలో సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు ఆయన ఖమ్మంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ. రాష్ట్రంలో అనేక బీసీ సంఘాలు దశా-దిశా లేకుండా ఒంటెద్దు పోకడలతో, వ్యక్తిగత నిర్ణయాలతో తలో విధంగా ఉద్యమిస్తున్నారని, అది బీసీ ఉద్యమానికి తీరని నష్టం కలిగిస్తుందని, రాను న్న స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలని ఒక సంఘం పిలుపునిస్తే, 40 శాతాని కి తగ్గితే ఒప్పుకునేది లేదని మరొక సంఘం ప్రకటిస్తుందని, ఇటీవల కాలంలో బీసీ ఉద్యమాన్ని నెత్తిన ఎత్తుకున్న ఒక నేత, బీసీల హక్కుల కోసం ఉద్యమించకుండా కేవలం అగ్రవర్ణాల వారిని అసభ్య పదజాలతో తూలనాడటమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

బీసీలకు ఎవరి దయా దక్షిణ్యాలు అవసరం లేదని, పోరాటం చేయడం బీసీలకు కొత్త కాదని, నాటి స్వాతంత్ర పోరాటంలోనూ అలాగే ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ సాయుధ పోరాటంలోనూ ఇటీవల జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ అసమాన త్యాగాలు చేసిన ఘన చరిత్ర బీసీలది.అలాంటి బీసీలు జనాభా దామాషా ప్రకారం తమకు రావలసిన రాజకీయ రిజర్వేషన్ సాధించుకుని తీరతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## మఠంపల్లి మండల ఎం జె ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట జిల్లా : జనవరి 28** : మఠంపల్లి మండల మాదిగ జర్నలిస్ట్ ఫోరం నూతన కమిటీ ఎన్నిక మంగళవారం హుజూర్ నగర్ నియోజకవర్గం ఎం జె ఎఫ్ అధ్యక్షులు బయ్యారపు రవీందర్ అధ్యక్షతన జరిగింది. మండల అధ్యక్షులుగా పల్లె సుధాకర్, ఉపాధ్యక్షులు చిలక సైదయ్య, కార్యదర్శిగా దేవపంగు మంగయ్య, కోశాధికారిగా కొత్తపల్లి కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో ఎం జె ఎఫ్ పాత్ర కీలకంగా ఉందని, ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు - వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు కాంపాటి సందీప్ ,జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మా దాసు గోపి, ఎం జె ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి రుద్ర పంగు శ్యామ్,మండల ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు చిన్నపంగు విజయ్, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇరుగు ప్రభు, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కూరాకుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ చే సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిది**
**ఆర్టిఐ కార్యకర్తలు ప్రజలకు,ప్రభుత్వ అధికారులకు మధ్య వారధిగా పని చేయాలి**
**జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

**సూర్యాపేట : జనవరి 28, :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా సమాచార హక్కు రక్షణ చట్టం-2005 సంవత్సర నూతన క్యాలెండర్ ను "సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్" పి . రాంబాబు ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రజలకు ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఈ చట్టం ద్వారా తెలుసుకోవచ్చని, ప్రజలు కావలసిన ఇలాంటి సమాచారాన్ని తెలుసుకోవచ్చని, ప్రజల కు ఇది వజ్రాయుధంలాంటిదని, పార్టీ ఏ కార్యకర్తలు ప్రజలకు ప్రభుత్వ అధికారులకు మధ్య వారధి లాగ పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకి తెలిసేలాగా అవగాహన సదస్సులు,చట్టాల పైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్లోని అన్ని కార్యాలయాలకు సమాచార హక్కు రక్షణ చట్టం 2005 క్యాలెండర్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నెమ్మాది వెంకటేశ్వర్లు, యాదాద్రి జోనల్ (నల్లగొండ -యాదాద్రి-సూర్యాపేట జిల్లాలు) ఇంచార్జి వంగవీటి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు గోవిందా నవీన్,జిల్లా కో- ఆర్డినేటర్ దేవపంగు నిఖిల్,జిల్లా జాయింట్ సెక్రటరీ కడప పెంటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు జే. వెంకన్న, కోదాడ మండలం అధ్యక్షులు బాలిబోయిన రామారావు, మునగాల మండల అధ్యక్షులు తాళ్ళపాక వినోద్, చిలుకూరు మండల అధ్యక్షులు నూకపంగు వినోద్, నడిగూడెం మండల అధ్యక్షులు మాతంగి సురేష్, జిల్లా సభ్యులు దేవపంగు ప్రసాద్ మొదలుగువారు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో నల్గొండకు భారీగా తరలి వెళ్లిన గ్రామాల ప్రజలు



**గుర్రంపోడు : జనవరి 28 :** నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కేంద్రం నుండి బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల నుండి నల్గొండలో జరిగబోయే మహా ధర్నాకు భారీగా బి ఆర్ఎస్ శ్రేణులు తరలివచ్చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరికి నిరసనగా గుర్రంపోడు మండల ప్రజలు భారీగా తరలి వచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పట్ల రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఆత్మీయ బంధు ఆరు గ్యారంటీ పథకాలని చెప్పి మోసం చేసిందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. తదుపరి అనంతరం గుర్రంపోడు మండలంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎం జె ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక



**చిలుకూరు : జనవరి28,** :పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్ ఆర్ పీఎస్ అనుబంధం సంఘం అయిన మాదిగ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ ఫోరమ్ (ఎమ్ జె ఎఫ్) మండల నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గ అధ్యక్ష,లు చెరుకుపల్లి శ్రీకాంత్, అధ్యక్షత వహించి కమిటీ అధ్యక్షులు గా కందుకూరి కృష్ణమూర్తి,ఉపాధ్యక్షులు గా మల్లెపంగు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు,కార్యదర్శులు గా కాంపాటి శ్రీను,కందుకూరి వంశీకృష్ణ, కోశాధికారిగా నూకపంగు వీరబాబు లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖున జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి గ్రామాలలో ప్రజలందరూ తరలి వచ్చేలాగా చైతన్యం చేయాలని, కృష్ణ మాదిగ యావత్తు ప్రజలందరికీ చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వటం చాలా ఆనందకరమని, ఎవడు దొర మరింత బాధ్యత పెంచేలాగా చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా త్వరలోనే ఏబిసిడి వర్గీకరణ చేయాలని, ఫిబ్రవరి 8 హైదరాబాదులో జరగబోయే సభను విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కందుకూరు గురుమూర్తి మాట్లాడుతూ మండల అధ్యక్షునిగా ఎన్నిక చేసిన నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్ కు మరియు ఎంజీఎఫ్ కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, కృష్ణ మాదిగ ఏ పిలుపునిచ్చిన ఎం జె పి ఏ పిలుపునిచ్చిన ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సదా విజయవంతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో,మాతంగి రవి,కాంపాటి గురవయ్య, మాతంగి సైదులు, నూకపంగు సైదులు, మల్లెపంగు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి ఏ టీ ఏ అధ్యక్షులు తలండి లక్ష్మన్ డిమాండ్



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :జనవరి 28** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ మండలంలోని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గన్నరంలో ఏ టీ ఏ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో యు పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులపై యు పి ఎస్ విధానాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు.కొత్తగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులపై యు పిఎస్ విధానాన్ని అమలు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నాము.తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉత్తర్వులు నిలుపుదల చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆర్టిఐ నిఘా న్యూస్ ఆర్టిఐ లైవ్ ఛానల్ క్యాలెండర్ను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా







**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : జనవరి 28,** : ఆసిఫాబాద్ జిల్లా సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా చేతుల మీదుగా ఆర్టిఐ నిఘా న్యూస్ మరియు ఆర్టిఐ లైవ్ ఛానల్ క్యాలెండర్ ని మంగళవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఐ నిఘా న్యూస్ అంటే చట్టం ద్వారా వెలుగులోనికి వచ్చే సమాచారాన్ని కేంద్రంగా చేసుకొని వార్తలు ప్రచురించడం, ఇందులో ప్రభుత్వం చేస్తున్న మంచి చెడులు, అవినీతి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వం ప్రజలకుఅందిస్తున్న సేవలు మొదలైన అంశాలను తెలియపరుస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం చేస్తున్న పనులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవినీతి కార్యకలాపాలను బహిర్గతం చేసి, ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వం వద్దకు చేరవేస్తుందని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జవాబుదారి వహించేలా చేస్తుందని అన్నారు. అనం తరం ఆర్టిఐ మీడియా హేమలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జనవరి 10వ తేదీన ఆర్టిఐ లైవ్ న్యూస్ లో ప్రచురితమైన వార్త నిజా నిజాలు తెలుసుకోకుండా ప్రచురించడమైనదని సబ్ కలెక్టర్ ఆఫీస్ నుండి ఒక పత్రిక ప్రకటన వెలువడింది. అట్టి వార్తను ఇతరుల పత్రిక మిత్రులు ఆ వార్త ఆర్టిఐ లైవ్ న్యూస్ లో వచ్చింది కాదని ఆర్టిఐ ఎక్స్ప్రెస్ లో వచ్చిందని, ఆర్టిఐ లైవ్ న్యూస్ కి ఆర్టిఐ ఎక్స్ప్రెస్ కు ఎలాంటి సంబంధం లేదని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎలాంటి తప్పుడు వార్తను ఆర్టిఐ లైవ్ న్యూస్ ప్రచురించదని సబ్ కలెక్టర్కు విన తిపత్రం ద్వారా విన్నవించి చదవినది. సమాచార హక్కు రక్షణ చట్టం (2005 ) సొసైటీ ద్వారా చేస్తున్న అనేక కమాలను వివరిస్తూ పత్రికలో వచ్చిన కథనాలను సబ్ కలెక్టర్ ముందు ఉంచడం అయినది. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ నిఘా %c% ఆర్టిఐ లైవ్ ఛానల్ రిపోర్టర్స్, కబీర్, లింగయ్య, రాజలింగు, సమాచార హక్కు రక్షణ చట్టం ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్, ఉపా ధ్యక్షులు హరీష్, దొంగ్రి రవీందర్, ఫయాజ్, కుర్షీద్, అవినాష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళకు కళ్లజోడును అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్ కంటి పరీక్షలు నిర్వహించి కళ్లజోడు అందజేత

**ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన వెంకటమ్మ**



**నారాయణపేట: జనవరి 28** :కంటి చూపుతో బాధపడుతున్న ఓ మహిళకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సహకారంతో కంటి పరీక్షలు చేయించి డాక్టర్ సలహా మేరకు కళ్లజోడును అందజేశారు. నారాయ ణపేట జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన పి.వెంకటమ్మ గత కొంతకాలంగా కంటిచూపు లేమితో బాధపడుతుంది. తాను కంటిచూపు సమస్యతో బాధపడుతున్న విషయాన్ని వెంకటమ్మ భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. విషయాన్ని తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి ఆమెకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైతే కళ్లజోడును అందజేసేలా చూడాలని ఫౌండేషన్ సభ్యులను ఆదేశించారు. చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సభ్యులు వెంకటమ్మకు కంటి పరీక్షలు చేయించారు. డాక్టర్ సూచన మేరకు కళ్లజోడును అందజేశారు. ఈ సందర్భంగా వెంకటమ్మ మాట్లాడుతూ తాను గత కొంతకాలంగా కంటిచూపుతో బాధపడుతున్నానని, ఈ విషయాన్ని ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సహకారంతో తనకు కంటి పరీక్షలు చేయించి, డాక్టర్ సలహా మేరకు కళ్లజోడును అందజేసినందుకు సంతోషంగా ఉందని అన్నారు. తనకు కంటి పరీక్షలు చేయించి కళ్లజోడును అందజేసిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డికి, సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. వెంకటమ్మ వెంట ఫౌండేషన్ సభ్యులు నర్సింహనాయుడు తదితరులు ఉన్నారు.

## ఆడపిల్లల సమానత్వ సమక్ష సమావేశం



**జోగులాంబ గద్వాల, అలంపూర్. జనవరి 28** :వడ్డేపల్లి మండల కేంద్రంలోని మండల మహిళ సమాఖ్య భవనంలో ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వడ్డేపల్లి మండల స్థాయిలో తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమాఖ్య కమిటీ సమావేశం నిర్వహించారు.టాస్ మండల కమిటీ లీడర్లు సభ్యులు మండలంలో బాలికల సమస్యలపై రివ్యూ చేశారు.అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వడ్డేపల్లి మండల ఎమ్మార్వో ప్రభాకర్ . మాట్లాడుతూ బాలికలకు కుటుంబాల నుండి సమాన అవకాశాలు రక్షణ తో కూడిన విద్యను అందించినప్పుడే వారూ వారి హక్కులను పొందుతారన్నారు. ఎంఈఓ నర్సింహ. మాట్లాడుతూ బాలికలు సమాజం లో ఉన్న బాలికల మీద ఉన్న వివక్ష తగ్గాలంటే పిల్లల తల్లిదండ్రులకు సమాజానికి బాలికల హక్కులమీద అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో రామకృష్ణ . మాట్లాడుతూ బాలికలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి.మండల స్థాయిలో వారికి ఉన్నత విద్య అభ్యసించడానికి జూనియర్ కాలేజీ,డిగ్రీ కాలేజ్ అందుబాటులో ఉండాలని అన్నారు.అనంతరం ఎం.వి ఫౌండేషన్ నుండి వచ్చిన రాష్ట్ర టి. ఏ. ఎస్. ఎస్. కమిటీ ట్రైనర్ శ్రీను కమిటీ సభ్యులకు లింగ సమానత్వం,బాల్యవివాహల నిర్మూలన,బాలికల హక్కులు పై అవగాహన కల్పించారు. ఎన్ వి ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ హనిమిరెడ్డి మాట్లాడుతూ బాలికల పై వివక్ష తగ్గాలంటే వారికి విద్య ఒక్కటే మార్గమన్నారు.కార్యక్రమంలో మెంబర్ రతిత, ఎం.వి ఫౌండేషన్ మండల ఇంచార్జి హనిమిరెడ్డి, ఏ.పి.ఎం. మహేష్,జిల్లా బాలరక్ష భవన్ సభ్యులు ప్రకాష్ చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ శివలీల, నవీన్, టి. ఏ. ఎస్. ఎస్ .కమిటీ లీడర్లు ఎల్లెస్వరి, శ్రీదేవి,శిరీష,గాయత్రి,పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ కార్ల వాటా పెంపే లక్ష్యం.. 20శాతం సేల్స్‌పై హ్యుండాయ్ మోటార్స్ ఫోకస్



పెట్రోల్, డీజిల్ ధరలకు తోడు కర్బన ఉద్గారాల నియంత్రణ కోసం ఆల్టర్నేటివ్ మొబిలిటీ ఆప్షన్ల వైపు మళ్లుతున్నారు. ప్రత్యేకించి ఎలక్ట్రిక్ కార్లపై మోజు పెంచుకుంటున్నారు. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా దేశీయ ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌లో దీర్ఘకాలంలో 20 శాతం వాటా సంపాదించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇటీవలే క్రెటా ఎలక్ట్రిక్ కారు ఆవిష్కరించింది హ్యుండాయ్ మోటార్ ఇండియా.ఎస్‌యూవీ కార్లలో అత్యంత పాపులర్ కారుగా నిలిచిన క్రెటాకార్లు ఇప్పటి వరకూ 11 లక్షలను చేరుకున్నాయి. క్రెటా కార్ల విక్రయాల్లో ఎలక్ట్రిక్ క్రెటా వాటా పది శాతం ఉంటుందని అంచనా వేస్తోంది. 11 లక్షల మందికి పైగా కస్టమర్ల విశ్వాసాన్ని చూరగొన్నామని, ఈవీ కార్ల సెగ్మెంట్‌లోకి ఎంటరైన క్రెటా కారును మరో మోడల్ కారు చేరుకోలేదని హ్యుండాయ్ మోటార్ ఇండియా ఎండీ యున్‌సూ కిమ్ చెప్పారు. సమీప భవిష్యత్‌లో మరో ఆవిష్కరిస్తామని తెలిపారు.

# టెలికాం వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యం




-ట్రాయ్ కాగ్ సభ్యురాలు తెలంగాణ కల్లెపు శోభారాణి

**సూర్యాపేట జిల్లా: 28 జనవరి** :సూర్యాపేట జిల్లా,చివ్వెల మండల కేంద్రం ఎం.ఎస్.ఓ భవనంలో టెలికాం వినియోగదారులకు, ప్రజలకు, విద్యార్థులకు టెలికాం సంబంధిత వినియోగాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది .ట్రాయ్ న్యూ ఢిల్లీ వారి సహకారంతో నిర్వహించిన సదస్సులో టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ కాగ్ తెలంగాణ రాష్ట్ర సభ్యురాలు కల్లెపు శోభారాణి మాట్లాడుతూ: భారత ప్రభుత్వం 1997 సంవత్సరంలో టెలికామ్ వినియోగదారుల హక్కుల కోసం టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా యాక్ట్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, ప్రపంచంలోనే మన భారతదేశం రెండవ స్థానంలో ఉందని, మొబైల్ వినియోగదారులు టెలికాం సంస్థల నుండి ఉత్తమ సేవలు పొందేల ఈ తరహా సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, మొబైల్ నెంబర్ పోర్టబిలిటీ అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు.2025 నాటికి దేశవ్యాప్తంగా 6లక్షల గ్రామాల్లో ఇంటర్నెట్ సేవలు అందు బాటు లోకి తీసుకురావడానికి కృషి చేస్తామని చెప్పారు.ఐడియా రిల యన్స్ జియో ఆధారిత సంస్థలు సేవలు అందిస్తున్నాయని పేర్కొ న్నారు.వినియోగదారుకు ఎలాంటి ఇబ్బందులు అయినా ఏర్పడితే 1930 నెంబర్ కి ఫిర్యాదు చేయాలని, సంచార్ స్వాద్ కూడా ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు.అనవసర ప్రకటనలు సంబం ధించిన కాల్ ఎస్ఎంఎస్ మెసేజ్లను నియంత్రించే అంశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. టెలి మార్కెటింగ్ కాల్స్ ను అడ్డుకోవడానికి డు నాట్ డు డి.ఎన్.డి అనే యాప్ నీ డౌన్ లోడ్ చేసి అందులో తమ నెంబర్ నీ నమోదు చేసుకుంటే అనవసర మైన వ్యాపార సంస్థల కాల్స్ రావు ఒకవేళ కాల్స్ వచ్చినచో సంబంధిత వ్యాపార సంస్థ లకు ట్రాయ్ ద్వారా జరిమానా విధించడం జరుగుతుంది.కావున ప్రతి ఒక్కరు టెలికాం రంగంలో పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎం.నరయ్య, సి.సి.లు. ఉపేందర్, వెంకన్న, మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు జయలక్ష్మి, కన్స్యూమర్ ఆక్టివిస్ట్ మహేష్, రాజేందర్, సంస్థ కోశ ర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్ ముబీన్ ఖాన్, ఫీల్డ్ ఆఫీసర్ స్పందన, కీర్తన,టెలికాం వినియోగదారులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఎక్కడ అంటూ నిలదీసిన రైతులు.. కొట్టడానికి చెయ్యెత్తిన కాంగ్రెస్ నేత



**కల్వకుర్తి:** రైతు భరోసా ఎప్పుడు వెస్తారంటూ ప్రశ్నించిన రైతులను కొట్టడానికి యత్నించాడో కాంగ్రెస్ నేత .నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌కు వివిధ గ్రామాల రైతులు పల్లీలను అమ్మేందుకు తీసుకువచ్చారు. అయితే వ్యాపారులు సరైన ధరను టెండర్ చేయకపోవడాన్ని నిరసిస్తూ హైదరాబాద్ చౌరస్తాకు చేరుకొని ధర్నా నిర్వహించారు. దీంతో రాష్ట్ర వ్యవసాయ కమిటీ సభ్యుడు, వంగూరు మండల మాజీ జెడ్పీటీసీ కేవీఎన్ రెడ్డి సహా వ్యవసాయ మార్కెట్ కమిటీ నేతలు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు అక్కడికి చేరుకున్నారు. ఇతర మార్కెట్ యార్డుల్లో పల్లీకి మద్దతు ధర దాదాపుగా రూ.7,500 ఉండగా కల్వకుర్తిలో మాత్రం రూ.5,400 ఎలా చెల్లిస్తున్నారని రైతులు వారిని ప్రశ్నించారు. వ్యాపారులు తమను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు తమకు న్యాయం చేయాలని, లేదంటే రీ టెండరింగ్ వేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఏమైందని, ఎప్పుడిస్తారని ప్రశ్నించారు.వారికి నచ్చజెప్పేందుకు కేవీఎన్ రెడ్డి యత్నించగా..

'ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం, దోపిడి రాజ్యం, సీఎం డౌన్‌డౌన్.. వద్దురా వద్దురా కాంగ్రెస్ పాలన వద్దురా' అంటూ రైతులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆయనతో వాదనకు దిగారు. దీంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కేవీఎన్ రెడ్డి.. నినాదాలు చేస్తున్న ఓ రైతును కొట్టేందుకు యత్నించారు.ఈ క్రమ ంలో రైతులు అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే కొడతారా అంటూ నిలదీశారు. ఎంత మందిని కొడతారంటూ ప్రశ్నించారు. రైతులంతా అతనిపై ఎగబడటంతో.. జోక్యం చేసుకున్న పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్కడి నుంచి పంపించారు. వెల్దండ సీఐ, కల్వకుర్తి పోలీసులు, వ్యవసాయ మార్కెట్ పాలక మండలి సభ్యులు రైతులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు.

## 30 రోజుల పెరోల్‌పై రిలీజైన గుర్మీత్ రామ్ రహీమ్



**చండీఘడ్:** డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్. హర్యానాలోని రోహతక్ జైలు నుంచి రిలీజయ్యాడు. అతనికి 30 రోజుల పెరోల్ మంజూరీ చేశారు. సిర్సాలో ఉన్న డేరా ప్రధాన కార్యాలయానికి ఆయన వెళ్లిపోయారు. రోహతక్‌లోని సునరియా జైలులో గుర్మీత్ శిక్ష అనుభవిస్తున్నారు. రేప్ కేసులో నిందితుడైన గుర్మీత్ 2017లో జైలుకు వెళ్లాడు. అయితే జైలు నుంచి బయటకు వచ్చి.. సిర్సాలోని కార్యాలయానికి ఆయన మొదటిసారి వెళ్లారు. గతంలో పేరోల్ తీసుకున్నప్పుడు అతను యూపీలోని భాగ్‌పాత్‌లో ఉన్న ఆశ్రమంలో ఉండేవారు. ఈసారి 10 రోజులు సిర్సాలో ఆ తర్వాత మిగితా రోజులన్నీ భాగ్‌పాత్‌లో ఉండనున్నట్లు తెలుస్తోంది. డేరాను విజిట్ చేయరాదు అని ఆయన ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఇద్దరు భక్తుల్ని రేప్ చేసిన కేసులో గుర్మీత్ 20 ఏళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్నాడు. గత ఏడాది అక్టోబర్‌లో ఆయనకు 20 రోజుల పాటు పెరోల్ ఇచ్చారు. అప్పుడు హర్యానా అసెంబ్లీ ఎన్నికల ముందు పెరోల్ ఇవ్వగా, ఈసారి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ముందు పెరోల్ మంజూరీ చేశారు.

## లడ్డూ మహోత్సవంలో కూలిన వేదిక.. ఏడుగురు మృతి




**ఉత్తర ప్రదేశ్ :**ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో విషాదం చోటు చేసుకుంది. బాగ్‌పత్ ఆదినాథుడి ఆలయంలో లడ్డూ వేడుక నిర్వహిస్తుండగా చెక్కతో నిర్మించిన వేదిక ఒక్కసారిగా కుప్పకూలిపో యింది ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు.పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. బరౌత్‌లోని జైన్ కమ్యూనిటీ ఇవాళ 'లడ్డూ మహోత్సవ్' నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉత్తరప్రదేశ్‌తో పాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆదినాథుడి ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భక్తుల కోసం నిర్వాహకులు చెక్కతో వేదికను నిర్మించారు. అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో బరువు ఎక్కువై వేదిక ఒక్కసారిగా కుప్ప కూలిపోయింది.ఈ ఘటనలో ఇప్పటి వరకూ ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 50 మంది గాయపడ్డారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. స్వల్ప గాయాలైన వారికి ప్రథమ చికిత్స అనంతరం ఇంటికి పంపించారు. తీవ్ర గాయాలతో పలువురు చికిత్స పొందుతున్నట్లు బాగ్‌పత్ పోలీస్ చీఫ్ అర్పిత్ విజయవర్గియా తెలిపారు. మరోవైపు ఈ ప్రమాదంపై సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. ప్రమాదం గురించి అధికారులను ఆరా తీశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## తిరుమలలో భక్తుల రద్దీ సాధారణం.. శ్రీవారి హుండీకి రూ. 3.70 కోట్లు ఆదాయం



**తిరుమల :**తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో నాలుగు కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వద ర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు.నిన్న స్వామివారిని 65,278 మంది భక్తులు దర్శించుకోగా 22,077 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు చెల్లించుకున్న మొక్కుల ద్వారా శ్రీవారికి రూ. 3.70 కోట్లు ఆదాయం ( వచ్చిందని వివరించారు.

## ఆస్ట్రేలియాలో మండిస్తున్న ఎండలు.. చెమటలు పుట్టించేలా గణాంకాలు!



**ఆస్ట్రేలియా:**ఆస్ట్రేలియాలో తాజాగా దంచికొడుతున్న ఎండలు చెప్పకనే చెప్పేస్తున్నాయి. మెల్ బోర్న్ లో సోమవారం 41 డిగ్రీల సెల్సియస్ ఉష్ణగ్రతలు నమోదు కావటం రికార్డుగా మారింది.గతంలో విన్న గ్లోబల్ వార్మింగ్ ప్రభావం ఎంతన్నది ఇప్పుడు వాస్తవంలో ఎదుర్కొంటున్న మానవాళి.. సమీప భవిష్యత్ ఎంత భయానకంగా ఉంటుందన్న విషయం ఆస్ట్రేలియాలో తాజాగా దంచికొడుతున్న ఎండలు చెప్పకనే చెప్పేస్తున్నాయి. మెల్ బోర్న్ లో సోమవారం 41 డిగ్రీల సెల్సియస్ ఉష్ణగ్రతలు నమోదు కావటం రికార్డుగా మారింది. దీనికి కారణం.. జనవరిలో సాధారణ ఉష్ణోగ్రతల కంటే ఏకంగా 14 డిగ్రీలు అధికం కావటమే దీనికి కారణం.

## డేంజర్ రైడ్: ముగ్గురి ప్రాణాలు తీసిన ట్రిపుల్ రైడింగ్



**హైదరాబాద్ :**హైదరాబాద్ మహానగరంలోని ఆరాంఘర్ ఫ్లైఓవర్ మీద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మైనర్లు దుర్మరణం పాలయ్యారు.ఈ తెల్లవారుజామున (మంగళవారం) పెను విషాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ మహానగరంలోని ఆరాంఘర్ ఫ్లైఓవర్ మీద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మైనర్లు దుర్మరణం పాలయ్యారు. రాజేంద్రనగర్ మండలం శివరాంపల్లి వద్ద చోటు చేసుకున్నఈ ప్రమాదం షాక్ కు గురి చేసేలా మారింది. దీనికి కారణం మోపెడ్ మీద ట్రిపుల్ రైడింగ్ చేయటం.. ఫ్లైఓవర్ మీద ఓవర్ స్పీడ్ తో వెళుతున్న వారు అదుపు తప్పారు. ఇదే ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు.బహదూర్ పురా నుంచి ఆరాంఘర్ వెళుతున్న వీరు.. శివరాంపల్లి సమీపంలోకి రాగానే ఎలక్ట్రిక్ పోల్ ను ఢీకొట్టారు. దీంతో వీరు ప్రయాణిస్తున్న వాహనం డివైడర్ వైపుకు దూసుకెళ్లింది. వాహనంగా వేగంగా.. బలంగా తాకటంతో వారు బండి మీద నుంచి పడ్డారు.దీంతో.. బండి మీద ప్రయాణిస్తున్న ముగ్గురిలో ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. మరొకరు తీవ్ర గాయాల బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మరణించిన ముగ్గురు బహదూర్ పురాకు చెందిన మైనర్లుగా గుర్తించారు. మితిమీరిన వేగంతో వాహనాన్ని అదుపు చేయటంలో ఫెయిల్ కావటం ఈ తీవ్ర ప్రమాదానికి కారణంగా భావిస్తున్నారు.తెల్లవారుజాము ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ ప్రమాదం నిర్ఘాంతపోయేలా చేసింది. మైనర్లకు వాహనాల్ని ఇవ్వకూడదని.. ఒకవేళ ఇచ్చిన పక్షంలో వాహన యజమానిపైనా కేసు నమోదు చేయటం.. కఠిన శిక్షలు అమలు చేస్తున్నట్లుగా పోలీసులు చెబుతున్నప్పటికి.. హైదరాబాద్ మహానగరంలో తరచూ ఈ తరహా ప్రమాదాలు చోటు చేసుకోవటం గమనార్హం. మరణించిన వారికి సంబంధించిన వివరాల్ని పోలీసులు సేకరిస్తున్నారు. ఏ పని మీద ఇంత పొద్దున్నే బయటకు వచ్చారన్నది బయటకు రావాల్సి ఉంది.

## సహజీవనం సంగతి పేరెంట్స్ కి చెప్తాం సీఎం కీలక వ్యాఖ్యలు!

**ఉత్తరాఖండ్ :**దీని విధివిధానాలకు సంబంధించిన నోటిఫికేషన్, పోర్టల్ ను ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆవిష్కరించారు.
యూనీఫాం సివిల్ కోడ్ (యూసీసీ)కి సంబంధించిన ఆసక్తికర ఘటన సోమవారం తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... యూసీసీని అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ ఆవిర్భవించింది. ఈ ఉమ్మడి పౌరస్మృతి చట్టం జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా లివ్ ఇన్ రిలేషన్ షిప్ పై సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు.అవును... ఉమ్మడి పౌరస్మృతి చట్టం నిన్నటి నుంచే ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. దీని విధివిధానాలకు సంబంధించిన నోటిఫికేషన్, పోర్టల్ ను ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన.. రాష్ట్రంలోని పౌరులందరికీ సమానమైన హక్కులు, బాధ్యతలు దక్కేలా చూస్తామని



వెల్లడించారు.ఇదే సమయంలో... యూనిఫాం సివిల్ కోడ్ అమలుతో నిజమైన మహిళా సాధికారత సాధించొచ్చని.. బాల్య వివాహాలు, బహుభర్యత్వం, ట్రిపుల్ తలాక్ వంటి దురాచారాలను పూర్తిగా రూపుమాపడానికి ఈ ఉమ్మడి పౌరస్మృతి చట్టం తోడ్పడుతుందని సీఎం పుష్కర్ సింగ్ తెలిపారు. దీన్ని ఏ మతానికో, వర్గానికో వ్యతిరేకం అని భావించొద్దని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలోనే... దీనికి సంబంధించిన పోర్టల్ ద్వారా వివాహం, విడాకులు, సహజీవనం లను ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకోవడాన్ని తప్పనిసరి చేశామని చెబుతూ... ఇందులో మొట్టమొదటిగా ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్.. తన వివాహాన్ని నమోదు చేసుకొని, సర్టిఫికెట్ పొందారు. ఈ సందర్భంగా లివ్ ఇన్ రిలేషన్ షిప్ పై కీలక వ్యాఖ్యలు చేశారు.
ఇందులో భాగంగా... రెండో వివాహం, సహజీవనంలో ఉన్న వారికి పుట్టిన ఆడపిల్లలకు ఆస్తిలో సమాన వాటా ఉంటుందని అన్నారు. ఎవరైనా లివ్ ఇన్ రిలేషన్ షిప్ లో ఉంటే... ఆ విషయాన్ని యూసీసీ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. అయితే.. ఈ విషయంపై వారి తల్లితండ్రులకు సమాచారం ఇస్తామని చెప్పిన సీఎం.. ఇది గోప్యంగానే ఉంటుందని స్పష్టం చేశారు.

## ఎల్టీటీఈ ప్రభాకరన్ బతికే ఉన్నారా?.. తమిళ మీడియా ఏం చెబుతోంది?



**శ్రీలంక :**ఎల్టీటీఈ అధినేత ప్రభాకరన్ జీవించే ఉన్నారా?.. త్వరలో జనం ముందుకు రాబోతున్నారా?.. అంటే అవుననే అంటోంది తమిళ మీడియా.లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం (ఎల్టీటీఈ) అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్ 2009 మే నెలలోనే మృతి చెందినట్లు శ్రీలంక సైన్యం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా.. ప్రభాకరన్ మృతిని ధృవీకరిస్తున్నట్లు కొన్ని ఫోటోలను విడుదల చేసింది సింహళ సైన్యం. అయితే.. ఆయన బ్రతికే ఉన్నారని.. మే నెలలో జనం ముందుకు రానున్నరని అంటోంది తమిళ మీడియా.అవును... ఎల్టీటీఈ అధినేత ప్రభాకరన్ జీవించే ఉన్నారా?.. త్వరలో జనం ముందుకు రాబోతున్నారా?.. అంటే అవుననే అంటోంది తమిళ మీడియా. ఇందులో భాగంగా... ఈ ఏడాది మే నెలలో ఆయన జనం ముందుకు రానున్నారంటూ కొన్ని తమిళ పత్రికలు పలు కథనాలు ప్రచురించాయి! దీంతో... ఈ విషయం ఒక్కసారిగా తీవ్ర సంచలనంగా మారింది.వాస్తవానికి ఎల్టీటీఈ చీఫ్ ప్రభాకర్ జీవించి ఉన్నట్లు ఈ ఏడాది మొదట్లో తమిళ జాతీయోద్యమ నేత ఒకరు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... ఆయన తన ప్రజల కోసం త్వరలో బయటకు వస్తారు అని పాళ నెడుమారన్ అనే నేత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈయన గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేశారు.ఆ సందర్భంగా నెడుమారన్ మాట్లాడుతూ... ప్రభాకరన్ సజీవంగా, ఆరోగ్యంగా ఉన్నారని.. త్వరలో బయటకు వస్తారని.. తమిళ ఈలం ప్రజల కోసం ప్రకటనలు చేయనున్నారని.. ఈ విషయాన్ని వెల్లడిస్తున్నందుకు తనకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా "పెద్ద పులి"ని త్వరలో చూస్తారని అన్నారు!కాగా.. ఎల్టీటీఈ అధినేత ప్రభాకర్ ను హతమార్చినట్లు 2009లో శ్రీలంక ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన ఫోటోలు కొన్ని విడుదలయ్యాయి. డీఎన్ఏ టెస్టుల లోనూ అతడి మరణాన్ని ధృవీకరించినట్లు తెలిపింది సింహళ సైన్యం. అప్పటి నుంచి ఎల్టీటీఈ సైలెంట్ అయిపోయిందని అంటారు!ఇక మరణించిన సమయంలో ప్రభాకర్ వయసు 54 ఏళ్లు కాగా.. అతడు మరణించిన సుమారు 14 ఏళ్ల తర్వాత ఆయన బ్రతికే ఉన్నారని, త్వరలో ప్రజల ముందుకు రాబో తున్నారని ప్రకటన రావడం.. పత్రికల్లో కథనాలు రావడం గమనార్హం.!

## వైసీపీ ఎంపీలలో వారే అట్రాక్షన్ టార్గెట్ అక్కడే ?

**అమరావతి :**వైసీపీ 2024లో రాజ్యసభకు జరిగిన ద్వైవార్షిక ఎన్నికల తరువాత రాజ్యసభలో అమాంతం బలం పెంచుకుంది. ఒక హిస్టరీ కూడా క్రియేట్ చేసింది. అదేంటి అంటే ఏపీ కోటాలో ఉన్న మొత్తానికి మొత్తం 11 రాజ్యసభ ఎంపీ సీట్లను వైసీపీ గెలుచుకుంది. అంతే కాదు విపక్షానికి నో చాన్స్ అన్నట్లుగా చెక్ పెట్టేసింది. ఇదంతా 2024 మార్చిలో వైసీపీకి ఉన్న అసెంబ్లీ బలం మీదనే జరిగింది.అసెంబ్లీలో వైసీపీకి 151 సీట్లు పైగా మద్దతుగా మరో అరడజను మంది ఎమ్మెల్యేలతో ఎదురు లేకుండా పోయింది. దాంతో చాలా మందిని రాజ్యసభకు పంపించింది. ఇక షెడ్యూల్ ప్రకారం చూస్తే 2026 జూన్ 21న నాలుగు ఎంపీ సీట్లకు ఎన్నికలు ఉంటాయి.
వైసీపీ నుంచి పిల్లి సుభాష్ చంద్రబోస్, అయోధ్య రామిరెడ్డి, పరిమళ్ నత్వానీ ఈసారి రిటైర్ అవుతారు. అంటే ఈ ముగ్గురు ఈ రోజు రాజీనామా చేసినా వారి పదవీ కాలం ఏణ్ణర్థం కంటే తక్కువ ఉంది. ఇందులో అయోధ్య రామిరెడ్డి మీద పార్టీ మారుతారు అని ప్రచారం అయితే సాగుతోంది.ఇక పరిమళ్ నత్వానీ అదానీకి సన్నిహితుడుగా పేరుంది. ఆయన వైసీపీకి పేరుకే కానీ బీజేపీకే అనుకూలం అంటారు. సో



2026లో రిటైర్ అయ్యే ఈ ముగ్గురి విషయంలో టార్గెట్ ఉన్నా పెద్దగా అయితే ఉండదని అంటున్నారు. ఎటూ కళ్ళు మూసుకుంటే ఇట్టే ఏణ్ణర్థం గడుస్తుంది ఈ పదవులు అన్నీ కూటమికి వెళ్తాయి.ఇక 2028లో జూన్ 22 నాటికి నిరంజన్ రెడ్డి తన పదవిని పూర్తి చేసుకుంటారు. అదే సమయానికి విజయసాయిరెడ్డి కూడా పదవి పూర్తి చేసుకోవాలి. కానీ ఆయన ఇటీవల రాజీనామా చేసారు. ఇక నిరంజన్ రెడ్డి జగన్ కి అత్యంత సన్నిహితులు. ఆయన కేసులు చూస్తున్న వారుగా ఉన్నారు. దాంతో ఆయనని టార్గెట్ చేసినా జంప్ చేయడం కష్టమని అంటున్నారు.ఇక 2030 ఏప్రిల్1 వరకూ పదవీ కాలం ఉన్న వారు ముగ్గురు ఉన్నారు. వీరు అత్యంత అట్రాక్షన్ గా ప్రత్యర్థులకు ఉన్నారని అంటున్నారు. ఎందుకంటే మరో అయిదేళ్ళకు పైగా వీరికి పదవీ కాలం ఉంది. ఈ ముగ్గురూ వైసీపీకి చెందిన వైవీ సుబ్బారెడ్డి, మేడ రఘునాథరెడ్డి, గొల్ల బాబూరావు. వీరిలో ఎవరు పదవులు వదులుకున్నా కూటమికి అధి జాక్ పాటే అవుతుంది. ఎందుకంటే హ్యాపీగా అయిదేళ్లకు పైగా ఈ పదవిలోకి కొత్త వారు వస్తారు.మరి ఈ ముగ్గురులో ఎవరు వైసీపీకి దూరం అవుతారు అని చూస్తే కనుక వైవీ సుబ్బారెడ్డి జగన్ కి సొంత బాబాయ్. కాబట్టి ఆయన మారకపోవచ్చు. మిగిలిన ఇద్దరి విషయంలో మాత్రం ఎవరికి తోచిన ప్రచారం వారు చేస్తున్నారు. ఏతా వాతా తేలేది ఏంటి అంటే వైసీపీకి ఇపుడు ఉన్న ఏడుగురులో కూడా ఆ నంబర్ సగానికి సగం అవుతుందా అని. అదే జరిగితే ఎంత కాలంలోగా జరుగుతుంది అన్నది మరో చర్చ. సో వెయిట్ అండ్ సీ.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మిస్సింగ్ కేసును చేదించిన పట్టణ పోలీసులు



**మందమర్రి:**-పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన బాలుడ్ని వారి తల్లిదండ్రులకు చెంతకు చేర్చి పట్టణ పోలీస్ సిబ్బంది బాలుని మిస్సింగ్ ఛేదించారు. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకా రం, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని 2వ జోన్ కు చెందిన పదో తరగతి విద్యార్థి తంగిళ్ళ సా త్విక్ (17) సోమవారం సాయంత్రం ట్యూషన్ కు వెళ్తానని చెప్పి, ఇంటి నుంచి బయటకు వెళ్లి, తిరిగి రాకపోవడంతో భయాందోళనలకు గురైన బాలుని తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తక్షణమే నాలుగు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి,
బ్లూ కోర్స్ సిబ్బందితో బాలున్ని వెతికారు. అదే విధంగా బాలుని వివరాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వ హించడంతో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఆటో యూనియన్ సభ్యులు సోషల్ మీడియాలో వచ్చిన కథనాన్ని చూసి, బాబుని గుర్తుపట్టి, పోలీసులకు బాలుని అప్పగించారు. బాలుని అతని తల్లిదండ్రులకు క్షేమంగా అందజేయడంతో పోలీస్ సిబ్బంది సేవలను ప్రజలు కొనియాడారు.

## ఆటో కార్మిక సేవ సమితి గౌరవ చైర్మన్ గా గాజుల ముఖేష్ గౌడ్



**మందమర్రి:**-ఆటో కార్మిక సేవా సమితి గౌరవ చైర్మన్ గా మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ముఖేష్ గౌడ్ కు మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో సేవాసమితి చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ గౌడ్ నియమక పత్రాన్ని అందజేసి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ, ఆటో కార్మికుల అభ్యున్నతికి, సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, కోశాధికారులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గయ్య కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి



**మందమర్రి:**-పట్టణంలోని విద్యానగర్ కు చెందిన జగటి దుర్గయ్య కుటుంబానికి ఆటో కార్మిక సేవ సమితి అండగా నిలిచింది. విద్యానగర్ లోని దుర్గయ్య స్వగృహంలో మంగ ళవారం సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో దుర్గయ్య కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వైస్ చైర్మ న్లు సూరం శ్రీనివాస్, గోవిందుల శంకర్, గంగిపల్లి అంజి, కోశాధికారి చొప్పరి లచ్చన్న, బొ ల్లు రవి, డైరెక్టర్లు సముద్రాల శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, ఎండి ఇన్నూస్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మామిడాల చారి, బొల్లం రమేష్, కోట శ్రీనివాస్, బోట్ల స్వామి, లింగాల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## మైలారంలోని రాగి గనులను పునరుద్ధరించాలి

**బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**
**ఆదివాసి, గిరిజనులకు ఉపాధి కల్పించాలి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి వినతి**



**/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని మైలారంలో గల రాగి గనులను పునరుద్ధరించి ఆదివాసి, గిరిజనులకు ఉపాధి కల్పించాలని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ కోరారు. హైదరాబాద్ కేంద్రమంత్రి నివాసంలోని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ మైలారంలో గత 40 సంవత్సరాల క్రితం రాగి గనులు ఉండేవని తెలిపారు. వాటిని మూసివేయడం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి లేకుండా పోయిందని తెలిపారు. తిరిగి రాగి గనులను పునరుద్ధరణ చేయించి ఈ ప్రాంత ఆదివాసి గిరిజన ఇతర యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రాగి గనులను తిరిగి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమస్యను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి వాటిని మునగడలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఆ ప్రాంత యువతకు ఉపాధి లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల అధ్యక్షుడు శంభు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం నాయక్, హతిరామ్ నాయక్, బాలాజీ నాయక్, శ్రీనివాస్ నాయక్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణంలో మార్పులు

**సంగారెడ్డి జిల్లా,జనవరి28:**హైదరాబాద్‌లో సగటు ఉష్ణోగ్రతలు 18 డిగ్రీల సెల్సియస్ పరిధిలో ఉంటాయి. అయితే, ఇటీవల జనవరి మధ్యకాలం నుంచి వీటిలో గణనీయమైన హెచ్చుతగ్గులు చోటుచేసుకున్నాయి. ఉదాహరణకు, జనవరిలో ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోయాయి. ఏప్రిల్ నాటికి ఉష్ణోగ్రత 36-34 డిగ్రీల మధ్యకు చేరుకుంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. గడిచిన 5 సంవత్సరాలతో పోలిస్తే ఫిబ్రవరిలో వచ్చిన వాతావరణ మార్పులు చాలా క్లిష్టంగా ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. జనవరిలోనే హైదరాబాద్ చల్లగా ఉంటుంది. ప్రతి ఏడాది జనవరిలో సగటున ఉష్ణోగ్రతలు 15.6 నుండి 28.5 వరకు నమోదు అవుతాయి. 2022లో జనవరిలో 12లో సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయింది. 2020 లో 11 డిగ్రీల ఉష్ణోగ్రతలు కూడా నమోదయ్యాయి. ఒక 2015 జనవరిలో మాత్రం 34 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సంవత్సరం వాతావరణ మార్పులు ప్రకృతిపై తీవ్రమైన ప్రభావం చూపుతాయని తెలుస్తోంది.

# విద్యార్థుల విద్యాభ్యాసం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

# ఐటీడీఏ పీవో బి. రాహుల్



**పినపాక** :గిరిజన పిల్లల విద్యాభ్యాసం మెరుగుపడి వారి భవిష్యత్తు బాగుపడాలంటే తప్పనిసరిగా మినీ గురుకులం ప్రిన్సిపాల్ ఫ్యాకల్టీలు, ప్రత్యేక దృష్టి సారించి ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించేలా శ్రద్ధ చూపాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.
మంగళవారం నాడు పినపాక మండలంలోని మినీ గురుకులంను ఆయన సందర్శించారు. చిన్నారుల విద్యా బోధన నైపుణ్యాలను ఆయన ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో వెనుక పడ్డ పిల్లలను గుర్తించి వారికి సపరేట్గా ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీలు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, సంక్రాంతి పండుగకు ఇండ్లకు వెళ్లిన పిల్లలందరినీ పాఠశాలలకు వచ్చేలా ప్రిన్సిపాల్ చొరవ చూపాలని, రాష్ట్రంలోని వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఫుడ్ పాయిజన్ అవుతుందని అనేక కథనాలు వస్తున్నందున మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ, ప్రజా ప్రతినిధులు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నందున నాణ్యతగా ఉన్న సామాన్లు, తాజా కూరగాయలు మాత్రమే తీసుకొని పిల్లలకు వంట చేసిన ఆహార పదార్థాలను ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు ప్రిన్సిపల్, డిప్యూటీ ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీలు ప్రతిరోజు ఇద్దరు చొప్పున భోజనాలు చేసిన తర్వాతనే విద్యార్థులకు పెట్టాలని, తప్పనిసరిగా పిల్లలకు వండిన ఆహార పదార్థాలను వార్డెన్, స్టాఫ్ నర్స్ తనిఖీ చేయాలని అన్నారు. ప్రతిరోజు వంటగది, పరిసరాలు శుభ్రంగా ఉండాలని, వంట సామాన్లు జిడ్డు లేకుండా సిబ్బందితో కడిగించాలని, పిల్లలకు ఆహారం సరఫరా చేసే సిబ్బంది తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని,ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించాలని, ఎవరైనా సీరియస్ గా ఉంటే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకొని రావాలని, ఏఎన్ఎం 24 గంటలు తప్పనిసరిగా సంబంధిత ఇన్స్టిట్యూషన్లలో అందుబాటులో ఉండాలని, సాయంత్రం స్టడీ అవర్స్ కు తప్పనిసరిగా ముగ్గురు ఫ్యాకల్టీలు చదివిస్తూ పిల్లలు చదువుతున్నది లేనిది గమనిస్తూ ఉండి పిల్లలకు చదివించాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ విద్యార్థినీ విద్యార్థుల ఆరోగ్య విషయంలో చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నందున ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడవలసిన బాధ్యత ప్రిన్సిపాల్, వార్డెన్ లపై ఉందని, పిల్లలు ఎవరు బయటి తినుబండారాలు తీసుకురాకుండా చూడాలని, తల్లిదండ్రులు పిల్లలకు తీసుకు వచ్చే ఆహార పదార్థాలు తప్పనిసరిగా ప్రత్యేక రికార్డులో నమోదు చేయాలని, పిల్లలు దాచుకొని తినకుండా రాత్రిపూట పనిచేసే డ్యూటీ ఫ్యాకల్టీలు గమనిస్తూ ఉండాలని అన్నారు. ప్రతి ఇన్స్టిట్యూషన్లో జీసిసి వారు సరఫరా చేసే ఆహార పదార్థాలను ప్రిన్సిపాల్ ఫుడ్ కమిటీ పిల్లలు చెక్ చేస్తూ ఉండాలని అన్నారు. అలాగే 15 రోజులకు ఒకసారి మంచినీటి ట్యాంకులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పిల్లలకు ఎప్పటికప్పుడు వేడివేడి ఆహారాన్ని వడ్డించాలని, నిలువ ఉన్న ఆహారాన్ని పిల్లల పిల్లల దరికి చేరకుండా చూడాలని, మరియుగిరిజన పిల్లల భవిష్యత్తు కోసం మనం పని చేస్తున్నామని, ప్రిన్సిపాల్ వార్డెన్ స్థానికంగా ఉండాలని, పిల్లలకు సక్రమంగా విద్యాబుద్ధులు నేర్పించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం ప్రత్యేక అధికారి స్టోర్ రూమ్ వంటగది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ మరియు ప్రత్యేక అధికారి డేవిడ్ రాజ్,
మినీ గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ శకుంతల మరియు ఫ్యాకల్టీలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించడం మన అందరి బాధ్యత

**రోడ్డు ప్రమాదాల వల్ల నష్టపోతున్న వారిలో ఎక్కువ శాతం యువతే**
**ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్**




**-మహబూబాబాద్** :రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రూ సెంటర్ మీదిగా అండర్ బ్రిడ్జి, మదర్ తెరెస్సా బొమ్మ, బస్ స్టాండ్ రోడ్డు, నర్సంపేట బైపాస్, వైస్సార్ బొమ్మ, మునిసిపల్ ఆఫస్ నుండి తిరిగి టౌన్ పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ జెండా ఊపి ప్రారంభించి బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నందునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు భద్రతా వారోత్సవాల నుంచి మాసోత్సవా లుగా. నిర్వహిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల కారణంగా నష్టపోతున్న వారిలో 60 నుంచి 70 శాతం యువతే ఉన్నారని చెప్పారు. కాబట్టి రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల కుటుంబానికి కలిగే నష్టాన్ని ఎవరు పూడ్చలేరని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. జిల్లాను యాక్సిడెంట్స్ ఫ్రీగా మార్చడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇటీవల కాలంలో ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ డ్రైవింగ్ చేసి కష్టాల పాలవకుండా బాధ్యతగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని చెప్పారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు ఒకసారి ఆలోచించాలని, గుర్తు చేశారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిరోజు రోడ్డు భద్రతపై కొంత అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ డ్రైవింగ్ కారణంగా జీవితాలను నాశనం చేసుకోకుండా, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణం స్పందించి సహాయం చేస్తున్న శ్రీనివాస్ అనే యువకుడిని సన్మానం చేసి హెల్మెట్ ను బహుకరించారు. నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సరవయ్య, ఎస్బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, బయ్యారం సీఐ రవి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,ఇన్స్పెక్టర్ శంకర్,ఇతర అధికారులు పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక డాక్టర్ పై సిబ్బంది చేస్తున్న ఆరోపణలు సరైనవి కావు

**పని చేసే డాక్టర్ పై ఆరోపణలు చేస్తే సహించేది లేదు**
**జాతీయ ఆదివాసి అభ్యుదయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కె దొర**



**పినపాక** :పినపాక మండల వైద్యురాలు దుర్గ భవాని పై వస్తున్న ఆరోపణలు సరేనవి కాదని జాతీయ ఆదివాసి అభ్యుదయ సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే దొర అన్నారు. మారుమూల ఏజెన్సీ మండలంలో వైద్య సేవలు పగలనక రాత్రి అనక వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పై ఆరోపణలు, నిందలు వేయడం సరైనది కాదు. వ్యక్తిగత కక్షలు ఏమైనా ఉంటే నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవాలి కానీ ఇలా వీధిన పడటం వైద్య సిబ్బందికి తగునాని ఆయన అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే మదలించడం తప్పు ఎలా అవుతుందని, ఇది మనసులో పెట్టుకొని సిబ్బంది మూకుమ్మడిగా వైదురాలిపై నిందలు వేయడం సరికాదని, ఈ విషయంపై ఉన్నతాధికారులు ఏకపరమైన విచారణ చేపట్టి తప్పు ఒప్పులు తెలుసుకొని వైద్యురాలికి న్యాయం చేయాలని గిరిజన సంఘాల నాయకులు కోరారు. మండలంలో ప్రజలకు సేవలందిస్తున్న అధికారులపై ఎవరైనా బురద చల్లుతే గిరిజన సంఘాలు ఊరుకోవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించడానికి ఉన్నారని వ్యక్తిగత కక్షలతో పేపర్లకు ఎక్కడం సరికాదన్నారు

## దుండిగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని పరామర్శించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



**హైదరాబాద్ :** కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సి పాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్ది కుంట నవీన్ రెడ్డి, గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు న్నారు అని తెలుసుకొని వారిని నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కలిపించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, బొంగునూరి కిశోర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, శామీర్ పెట్ ప్రకాష్ రావు, ఎండీ నయీమ్, శ్రీకర్ పాల్గొన్నారు.

## నేషనల్ కిక్ బాక్సింగ్ కి ఎంపికైన షైక్పేట్ బాక్సింగ్ క్రీడాకారులు



**రాజేంద్రనగర్: హైదరాబాద్** :షేక్పేట్ జిహెచ్ఎంసి ఇండోర్ స్టేడియం లో ప్రాక్టీస్ చేసే ఇద్దరు క్రీడాకారులు 38వ నేషనల్ గేమ్స్ కు ఎంపికయ్యారు.38 వ నేషనల్ గేమ్స్ ను ఉత్తరఖండ్ లో నిర్వహించడం జరు గుతుందని క్లబ్ కోచులు పి.వినేష్ బాబు, బి.శివకుమార్ లు తెలియజేశారు.కిక్ బాక్సింగ్ లో పాల్గొనేందుకు మంగళవారం హైదరాబాద్ నుండి బాక్సింగ్ టీం సభ్యులు బయలుదేరి వెళ్లారు.జనవరి 31 నుంచి ఫిబ్రవరి 7 వరకు పాల్గొనడం జరుగుతుందన్నారు.ఎలీట్ పురుషుల విభాగంలో కే. పవన్ కళ్యాణ్ 60-63.5 ఎలీట్ మహిళ విభాగంలో సి. అపర్ణ 57-60 విభాగంలో పాల్గొనడం జరుగుతుందని వెల్లడించారు. ఇద్దరు క్రీడాకారులు నేషనల్ గేమ్స్ లో పాల్గొనడంతో షేక్పేట్ బాక్సింగ్ క్లబ్ క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేశారు.రాష్ట్రానికి మెడలో తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విస్సంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



**చిన్నగూడూర్** :మహబూ బాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రంలో విస్సంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుఈరబోయిన యాకూబ్ ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వారి ఇచ్చిన మాటను తూచా తప్పకుండా రైతు భరోసా కార్యక్రమాన్ని రైతుల ఖాతాలలో జమ చేయడం వలన రైతులు ఆనందంతో సంబరాలు జరుపుకోవడమైనది రైతులందరం తెలంగాణ రాష్ట్రంలో ఆనందంతో ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి కి మరియు డోర్నకల్ నియోజకవర్గ ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ కి బట్టి విక్రమార్క కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తుమ్మల నాగేశ్వరావు కి రైతులందరం వారికి రుణపడి ఉంటామని వారి కి పలాభిషేకం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఈ రబోయిన సుధాకర్ వీరబోయిన కృష్ణ కొమ్ము మధు గండి ప్రశాంత్ పాక వెంకన్న నరిగ యాకయ్య బోళ్ల అశోక్ వీరబోయిన సైదులు అల్లి రాజశేఖర్ కొండ మహేష్ కోల సందీప్ వీరబోయిన అనిల్ వీరబోయిన సలీం బొమ్మ కంటి రమేష్ కొండబాబు కొండ యాకయ్య తదితరులు పాల్గొన్నారు

# కేసముద్రం మున్సిపాలిటీ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన

## సమ్మయ్య గౌడ్



**కేసముద్రం** :మహబూ బాబాద్ జిల్లా కేసముద్రం నూతన మున్సిపాలిటీ మొదటి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కె.ప్రసన్న రాణి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ యొక్క అభివృద్ధికి కమిషనర్ కృషి ఎల్లవేళలా ఉండాలని వారిని కోరారు.

# బోధన సమయంలో చరవాణిని ఉపయోగించవద్దు

**విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి**
**విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు శ్రమించాలి**
**ప్రభుత్వ సూచనలు పాటించాలి**
**మండల విద్యాశాఖాధికారి డాక్టర్ ప్రభు దయాల్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం చేస్తున్న సూచనలను ఉపాధ్యాయులు పాటించి ముందుకు పోవాలని మండల విద్యాశా ఖాధికారి డాక్టర్ ప్రభు దయాల్ పేర్కొ న్నారు. మంగళవారం కొత్తగూడెం మండల విద్యాశాఖ కార్యాలయంలో మండలంలో గల సకల ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక రివ్యూ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలను బలోపేతం చేయుటకు విద్యార్థి సంక్షేమార్థం ప్రభుత్వం సూచించే ప్రతి కార్యక్రమాన్ని పథకాన్ని విధిగా అమలు చేయాలని సూచించారు. ఆపార్ నమోదుకై తక్షణ ప్రాధాన్యతను ఇస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఈ నెల 30లోపు అందరి విద్యార్థులను ఆపార్ లో నమోదు చేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు పూర్తి సన్నధం చేయాలన్నారు. ప్రత్యేక తరగతుల్లో సబ్జెక్టు పరంగా సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన లైబ్రరీ పుస్తకాలను రోజూ చివరి పీరియడ్ లో చదివించాలన్నారు. జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన ప్రత్యేక రాత పుస్తకాల వినియోగంతో విద్యార్థుల రాత సామర్థ్యాలు మెరుగవుతాయని కావున ప్రతి రోజూ వాటిని వియోగిచాలని కోరారు. పదవ తరగతి ఇంటర్నల్ రికార్డుల వెరిఫికేషన్ వచ్చే నెల 5 నుండి ప్రారంభమవుతుందన్నారు. తరగతి గది బోధన సమయంలో చరవాణి ఉపయో గించకూడదని విద్యార్థుల సంక్షేమమే ముఖ్యమని విద్యార్థుల సమగ్ర అభివృద్ధికై సాధ్యమయ్యే రీతుల్లో అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో సకల పాఠశాలల హెచ్ ఎంలు, మండల రిసోర్స్ సభ్యులు, సి ఆర్ పి లు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

## జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి



**మంచిర్యాల బ్యూరో:**-బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ, జనవరి 30వ తేదీ నుండి ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించాలని తెలిపారు. ప్రతి బడ్జెట్ సమావేశాలలో 35 లక్షల కోట్ల నుండి 40 లక్షల కోట్ల వరకు బడ్జెట్ ప్రవేశపెడితే బీసీలకు కేటాయించేది 15 నుండి 16 వేల కోట్లు మాత్రమే అని, దేశంలో ఉన్న 85 కోట్ల మంది బీసీలకు బిస్కెట్లకు కూడా సరిపోవని, బీసీల ఆర్థిక అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వానికి అత్యధిక పన్నులు కట్టేది బీసీ సమాజమేనని, ప్రభుత్వ ఖజానాలో సగభాగం బీసీ సమాజం కడుతున్న పన్నులే అని అన్నారు. బీసీ సమాజానికి కేటాయించేది అరకొర నిధులు మాత్రమేనని, ఇది బీసీలపై వివక్షగా భావిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా బీసీ జనాభా ప్రాతిప దికన బడ్జెట్ కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అకాల రమేష్, జిల్లా కార్యదర్శి శాఖ పురి భీమ్సేన్, నాయకులు భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ పూల్ లకు తక్షణమే మరమ్మతులు నిర్వహించాలి



**మందమర్రి:**-సింగరేణి ఏరియాలోని మందమర్రి, రామకృష్ణాపూర్ పట్టణాలలో గల సింగరేణి స్విమ్మింగ్ పూల్ లకు సింగరేణి కార్పొరేట్ యాజమాన్యం నిధులు వెచ్చించి, తక్షణమే మరమ్మతులు చేయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు మంగళవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం నిర్మించిన స్విమ్మింగ్ పూల్ లు ఉపయోగ లేకుండా, ఇబ్బందికరంగా ఉన్నాయని ఆరోపించారు. సిమ్మింగ్ పూల్ లో సరైన ఫిల్టరైజేషన్ లేకపోవడంతో నాచు పేరుకుపోయి, గ్రీన్ వాటర్ ఉండటం వలన అందులో ఈత కొట్టిన వారికి దురదలు, చర్మ వ్యాధుల బారినపడి అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపించారు. స్విమ్మింగ్ పూల్ ల మరమ్మతుల గురించి యూనియన్ ఆధ్వర్యంలో ఏరియా జిఎం కు ప్రతిపాదన చేశామని గుర్తు చేశారు. సమస్య ఆర్థిక పరమైనది కావడంతో ఏరియా అధికారులు కార్పొరేట్ సివిల్ అధికారులకు ప్రతిపాదన చేయగా, కార్పొరేట్ అధికారులు సమస్యపై స్పందించకుండా కాలయాపన చేయడానికి ఏఐటీయూసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆరు నెలల నుండి స్విమ్మింగ్ పూల్ లు నిరుపయోగంగా ఉన్నాయని, కార్మిక సంక్షేమం కోసం నిధులు వెచ్చిస్తామంటున్న యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వాలకు వేలకోట్ల రూపాయలు అప్పనంగా అప్పజేబుతున్నారని విమర్శించారు. కార్మికులు కష్టించి, సింగరేణి లాభాల్లో నడపడానికి కంకణ బద్దులవుతున్న, ఇటువంటి సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యం కాలయాపన చేయడాన్ని తీవ్రంగా కార్మిక వర్గం వ్యతిరేకిస్తుందని తెలిపారు. తక్షణమే కార్మిక సౌకర్యార్థం నిధులు విడుదల చేసి, స్విమ్మింగ్ పూల్ లకు మరమ్మతులు నిర్వహించి, అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# దళిత సమాజం పై ఎందుకు ఇంత వివక్ష కాంగ్రెస్ పార్టీకి

## పద్మా అవార్డులకు మందకృష్ణ పేరును ను రేవంత్ రెడ్డి ఎందుకు సిఫార్సు చేయలేదు

**దళితుల కు సముచ్చిత స్థానం ఒక్క బీజేపీ పార్టీ తోనే సాధ్యం**
**యెంకనోళ్ళ వెంకటేష్"బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**
**నాడు బాబు జగ్జీవన్ రామ్ ప్రధాని కాకుండా అడ్డుకుంది కాంగ్రెస్ పార్టీ**
**అంబేద్కర్ కు భారత రత్న పురస్కారం ఇవ్వకుండా మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ**
**విట్యాల నరసింహ" బీజేపీ ఎస్సీ మోర్చ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు**



**షాద్ నగర్ జనవరి28:**బీజేపీ పార్టీ ఎస్సీ మోర్చ షాద్ నగర్ అసెంబ్లీ కన్వీనర్ అంతిగారి నరేష్ అధ్యక్షతన స్థానిక బీజేపీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్ మరియు ఎస్సీ మొర్చ రంగారెడ్డి జిల్లా%శ్రీ% ఉపాధ్యక్షులు విట్యాల నరసింహ,ఎస్సీ మోర్చ షాద్ నగర్ మున్సిపల్ అద్యక్షులు గంగాపురి సురేష్,ఎస్సీ మోర్చ పరూక్ నగర్ మండల అద్యక్షులు సంగెం శ్రీకాంత్, కొందుర్గ్ మండలం ఎస్సీ మోర్చ అద్యక్షులు కృష్ణ,సీనియర్ నాయకులు బొబ్బిలిగామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారుయెంకనోళ్ళ వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ సమాజం పైన ముఖ్యంగా మాదిగ జాతి పైన కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఇంత వివక్ష అని,పద్మా అవార్డు లకు మందకృష్ణ మాదిగ పేరును కేంద్రానికి రేవంత్ రెడ్డి ఎందుకు సిఫార్సు చేయలేదని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత,అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రం లోనే మొదటగా అమలు చేస్తానని నమ్మపలికి ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలని ఆరోపించారు.గతంలో కూడా బాబు జగ్జీవన్ రామ్ ప్రధాని కాకుండా అడ్డుకుంది కాంగ్రెస్ పార్టీ, దళిత సమాజాన్ని ముఖ్యంగా మాదిగ జాతి పై ఎందుకు ఎంత అక్కసు కాంగ్రెస్ పార్టీ కి అని ఆవేదన వ్యక్తం చేశారు.సొంత కాంగ్రెస్ ప్రదానుల ను సైతం అవమానించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని,పీవీ నరసింహారావు భారత రత్న పురస్కారం ఇచ్చి గౌరవించిన ఘనత బీజేపీ పార్టీకే దక్కుతుందని అన్నారు

విట్యాల నరసింహ మాట్లాడుతూ, నాడు కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను,బాబు జగ్జివన్ రామ్ ను ఎలా అవమానించిందో స్వతంత్రం వచ్చి డెభై ఐదు సంవత్సరాలు గడుస్తున్నా దళితుల పైన మాదిగ జాతి పైన వివక్ష దోరణి మారలేదని అన్నారు

బీజేపీ పార్టీనే దళితుల అభివృద్ధి అభ్యున్నతికి కృషి చేస్తుందని జీర్ణించుకోలేక,ప్రజలను పక్క దారి మళ్ళిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారుబీజేపీ పార్టీ అంబేద్కర్ కు భారత రత్న ఇచ్చి గౌరవించింది,ఆయన ఫోటోను బీజేపీ పార్టీ హయంలోనే పార్ల మెంట్ సెంట్రల్ హాల్ లో పెట్టింది,

ఈ రోజు కూడా మన్యశ్రీ మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు తో గౌరవించింది బీజేపీ పార్టీ నరేంద్రమోదీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరం తరం కృషి చేస్తున్నాడని,బీజేపీ పార్టీ నే దళితుల అభివృద్ధికి కట్టుబడి వుందని, తెలిపారు.

# "అంజన్న" గెలిస్తే వదిలి పెట్టేవారా..?!

**ఎవరు బుద్ధివంతులు..? మరెవరివి దౌర్జన్యాలో అందరికీ తెలుసు**
**అంజన్న ఆస్తులపై ఈడి, ఆదాయ పన్ను శాఖలతో విచారణ జరుపుకోవచ్చు**
**అంజన్నను విమర్శిస్తే ఓవర్ నైట్ హీరోస్ అవుతారని ఆశపడుతున్నారు**
**నల్లకార్లలో నల్ల అద్దాలు వేసుకుని తిరిగితే అభివృద్దా..?**
**మున్సిపల్ పాలకవర్గానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరే స్వయంగా అభినందిస్తూ సన్మానించారు**
**మా అంజన్న మా కౌన్సిలర్లను సన్మానిస్తే కడుపు మంట ఎందుకు**
**ఎవరే అభివృద్ధి చేశారో "బస్తీమే సవాల్".. చర్చిద్దాం**
**ఎంగిలి మెతుకులకు ఆశపడ్డది ఎవరో అందరికీ తెలుసు**
**రౌడీ సీట్లు ఓపెన్ చేసేది పోలీసోళ్ళు మేం కాదు**
**అవగాహన లేనివాళ్లు మాట్లాడితే మాకు టార్గెట్ అయ్యేది "ఎమ్మెల్యే శంకరే"**
**15 రోజుల్లో చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తానన్న మంత్రి కోమటిరెడ్డి ఎక్కడ**
**మాది స్వలాభం అయితే వెంటనే మీరు మా నాయకుల కూల్చేయవచ్చు**
**షాద్ నగర్ మీడియా సమావేశంలో "బీఆర్ఎస్ ధ్వజం"**



**షాద్ నగర్ జనవరి28:**అంజన్న షాద్ నగర్ నియోజకవర్గ రాజకీయాల్లో ప్రజల మద్దతుతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది పదేళ్లపాటు ఎనలేని అభివృద్ధి చేసిన మాజీ ఎమ్మెల్యే అంజన్న గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే మొదలు పెట్టిన పనులు పూర్తి చేసేవారని, గెలిస్తే అభివృద్ధి పనులు వది లిపెట్టే వాళ్ళమా..? అంటూ షాద్ నగర్ పట్టణ బీఆర్ఎస్ అధ్య క్షులు ఎంఎస్ నటరాజన్, మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి, పట్టణ బీఆర్ఎస్ యువనాయకుడు గుండు అశోక్ ముదిరాజ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించారు. మంగళవారం ఏర్పాటుచేసిన స్థానిక మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల విమర్శలను తిప్పి కొట్టారు. కాంగ్రెస్ నాయకులు ఓవర్ నైట్ స్టార్స్ కావాలని మీడియాలో ప్రచారం కోసం పాకులాడుతున్నారని ధ్వజమెత్తారు.. షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎవరేం మాట్లాడారంటే.ఎమ్మెల్యేశంకరేఅభినందించి సన్మానిం చారు..షాద్ నగర్ మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం పూర్త యిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాలక వర్గానికి అభినందనలు తెలిపే విధంగా సన్మాన కార్యక్రమం స్వయంగా ఏర్పాటు చేశారని, అదేవిధంగా సొంత పార్టీకి చెందిన బిఆర్ఎస్ మున్సిపల్ పాలకవర్గానికి తమ పార్టీ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ కూడా సన్మానించుకున్నారని మా నాయకుడు మమ్మల్ని సన్మానిస్తే అంత కడుపు మంట కాంగ్రెస్ నాయకులకు ఎందుకని పట్టణ అధ్యక్షుడు ఎంఎస్ నటరాజన్ ప్రశ్నించారు. మా సేవలను గుర్తించి సదరు ఎమ్మెల్యే శంకర స్వయంగా సన్మానిస్తే కాంగ్రెస్ నాయకులకు కడుపుబ్బరం అయ్యిందని ఎద్దేవా చేశారు. 16 కోట్లతో పాలిటెక్నిక్, 6 కోట్లతో ఐటిఐ ఏర్పాటుకు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అంజయ్య యాదవ్ ప్రభుత్వానికి సిఫార్సు చేసి వాటి మంజూరు తీసుకువచ్చారని, ఇంతలోనే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం జరిగిందని అన్నారు. గెలిస్తే మిగిలిన పూర్తి పనులు చేసేవాళ్లం కదా..? ఆ మాత్రం అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతుండడం సిగ్గుచేటని విమర్శించారు. గెలిస్తే ఏ అభివృద్ధి పని వదిలిపెట్టే వాళ్ళం కాదని వివరించారు. ఎమ్మెల్యే అంజయ్య పై మీ ప్రభుత్వం ద్వారానే ఈడి, ఆదాయపన్ను శాఖల ద్వారా విచారణ జరుపుకోవచ్చని సవాల్ విసిరారు. ఫరూక్ నగర్ హై స్కూల్ కోసం తన తల్లిదండ్రులు 480 గజాల స్థలాన్ని ఆనాడు పాఠశాలకు ఇచ్చారని గుర్తు చేశారు. పాఠశాల ఆవరణలో ఒక పాత భవనం తప్ప మిగతా భవనాలని కొత్తగా నిర్మించామన్న విషయం మర్చిపోవడం దారుణమని అన్నారు. హై స్కూల్ పై నిజనిర్ధారణ కమిటీ వేసి విచారించాలని తాము కూడా వస్తామని సవాల్ విసిరారు.అంజన్న అభివృద్ధి చూపిస్తాం.మాజీ ఎమ్మెల్యే అంజన్న చేసిన అభివృద్ధిని కళ్ళరా చూపించడానికి సిద్ధంగా ఉన్నామని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీనరసింహారెడ్డి కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. అంజన్న అభివృద్ధి నచ్చి నియోజకవర్గ ప్రజలు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించారని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం స్వల్ప మెజార్టీతోనే ఓడిపోయారు అన్న విషయం గుర్తుపెట్టుకోవాలని లక్ష్మీ నరసింహా రెడ్డి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అంజన్న ఆయన కుమారుల సంపాదన గురించి మాట్లాడడం పద్ధతి కాదని, అనదు ఎన్నికల్లో నిలబడడానికి డబ్బులు లేకపోతే సొంత ఆస్తులు అమ్ముకున్నారని గుర్తు చేశారు. ఆయన కుమారులు వ్యాపారాలు చేశారని, ఏ అన్యాయం అక్రమం చేయలేదని వివరించారు. కడివిడి నీళ్లు లేని కాలంలో ప్రతి ఇంటికి భగీరథ నీళ్లు తెచ్చారని నీటి సమస్య లేకుండా చేసిన ఘనత అంజయ్య యాదవ్ దని అన్నారు. అంజన్నకు మిలా అడ్డమైన వ్యాపారాలు లేవని, నేటికీ ఆయన లైఫ్ స్టైల్ ఎంతో సహజసిద్ధమని అన్నారు. ఎవరు దౌర్జన్యాలు దారుణాలు చేస్తున్నారు ప్రజలకు తెలుసని, వాటిని అంజన్నకు ఆపాదించడం కాంగ్రెస్ విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఉద్యమకారులపై కేసులు పెట్టామని చెబుతున్న మరో ఉద్యమ నాయకుడు దిలీప్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఉద్యమకారులకు మాత్రమే ఆయన పదవులు ఇచ్చారని వివరించారు. ఎంగిలి మెతుకులకు ఆశపడేది మేమా..? నువ్వా? దగ్గర పదేళ్లపాటు ఎంగిలి మెతుకులు తిన్న కాంగ్రెస్ నాయకుడు దిలీప్ కుమార్ తన రాజకీయ పబ్బం గడవక పూటకో పార్టీ మార్చి కాంగ్రెస్ ఎంగిలి మెతుకులకు ఆశపడి బీఆర్ఎస్ పార్టీని వదిలాడని బీఆర్ఎస్ పట్టణ యువనాయకుడు గుండు అశోక్ ముదిరాజ్ విమర్శించారు. అంజన్న ఉద్యమకారులకు ఎంతో పెద్దపీట వేశారని గుర్తు చేశారు. దళిత నాయకుడు లింగారం పెంటయ్యకు చైర్మన్ పదవి ఇచ్చారని, మన్నె నారాయణకు కూడా చైర్మన్ పదవి అప్పగించారని, అదేవిధంగా రాజ్యలక్ష్మి కి శిశు సంక్షేమ శాఖ పదవి కట్టబెట్టారని, రాంబల్ నాయక్ కు ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు పదవి ఇచ్చారని, రాజా వరప్రసాద్ కు రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ పదవి వచ్చేలా చేశారని,లక్ష్మీనరసింహారెడ్డికి గ్రంథాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బాధ్యతలు అప్పగించారని, ఇంకా మరెందరికి అనేక పదవులు ఇచ్చి గౌరవించిన ఘనత అంజయ్య యాదవ్ దని హితవు పలికారు.అంజన్న హయాంలో అభివృద్ధి పనులు వేగం పెంచితే ఆ వేదాన్ని అందుకోలేక అధికారులు పరుగులు తీశారని చేతకాని అధికారులు సైతం ఇక్కడి నుండి బదిలీ చేసుకోనీ వెళ్లిపో యారని అన్నారు. పదేళ్లపాటు అభివృద్ధిని పరుగులెత్తించారని, ఆర్థిక ప్రగతి విషయంలో కాంట్రాక్టర్లకు డబ్బులు అందనిదే ఇప్పటివరకు సిసి రోడ్లు ఆయా ప్రభుత్వ భవనాల నిర్మాణాలు ఎలా జరిగాయని ప్రశ్నించారు. 15 రోజుల్లో చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పండ్లను చేపడతానని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే శంకర్ మీడియా సాక్షిగా చెప్పారని, ఇప్పటికీ ఎన్ని రోజులు గడిచాయని దీనిపై సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వం మీదే మీరు ఇలాంటి డిజైన్లు మార్చుకుంటారో మార్చుకోండి ప్రజలకు సేవలు చేయండి తమకేమీ అభ్యంతరం లేదని అవాకులు చెవాకులు పేలితే మాత్రం ఊరుకోమని హెచ్చరించారు. పనికిమాలిన నాయకులు కొంతమంది గొట్టంగాళ్లకు మీడియాలో ప్రచారం పిచ్చి పట్టుకుందని ఒక రోజులోనే అంజయ్యను విమర్శించి హీరోలు అవుదామని అనుకుంటున్నారని వారి అవివేకం వల్ల ఎమ్మెల్యే శంకర్ టార్గెట్ అవుతాడని ఇది గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ స్థానిక నాయకులు లక్ష్మీ నరసింహారెడ్డి, మన్నే నారాయణ, సుధాకర్, చీపిరి రవి యాదవ్, పులిజాల నవీన్, పిల్లి శేఖర్, గుద్దు యాదవ్ శీలం శ్రీకాంత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# కొందుర్గు ఎంపీడీవో చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల



**షాద్ నగర్ జనవరి28:**రంగారెడ్డి జిల్లా కొదుర్గు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ను కొందుర్గు ఎంపీడీవో చేతులు మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయితీ వర్కర్ల కు కనీస వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయి ఆవేదన వ్యక్తం చేశారుచిన్న ఉమ్మెత్తలా గ్రామంలో గ్రామ పంచాయతీ వర్కర్లకు 9 500 ఇవ్వాల్సింది ఉండగా 7000 మాత్రమే పంచాయతీ సెక్రటరీ ఇవ్వడం జరుగుతుంది పులుచుమామిడి గ్రామపంచాయతీ పరిధిలో ముగ్గురు కార్మికులు పనిచేస్తుంటే ఇద్దరికి మాత్రమే వేతనాలు వస్తున్నాయి ముగ్గురు పంచుకొని పనులు చేస్తున్న పరిస్థితి ఉంది ఇలా చాలీచాలని వేతనాలతో గొడ్డు చాకిరి చేస్తున్నారు అని ఎంపీడీవో దృష్టికి తీసుకువచ్చారు గ్రామపంచాయతీ వర్కర్స్ కు ఎవరి వేతనాళాలను వారికివేస్తూనే కనీస వేతన చట్టం ప్రకారం 26000 ఇవ్వాలని వారు ఎంపీడీవో ని కోరారు పిఎఫ్ లేదు ఇన్సూరెన్స్ లేదు ఈఎస్ఐ సౌకర్యం లేదు నెలకు ఒకసారి సబ్బులు బ్లౌజులు కూడా ఇవ్వడం లేదని ఇలా అయితే గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎలా పని చేయాలని అడిన వెంటనే గ్రామపంచాయతీ వర్కర్లకు సంబంధించిన సమస్యలన్నీ పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సెక్రటరీలతో మీటింగ్ ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ కార్మికులకు సంబంధించిన సమస్యలు ఏమన్నా ఉంటే చర్చించి పరిష్కరిస్తాం వేతనాలకు సంబంధించిన సమస్యలు కావచ్చు పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సంబంధించినవి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బాగళ్ల నరసింహ ఏఐటీయూసీ చౌదరిగుడా మండల గౌరవ అధ్యక్షులు జి వెంకటేష్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కొందుర్గు మండల అధ్యక్షులు ఎన్ రాములు కార్యదర్శి జంగయ్య బికేఎంయు జిల్లా కోశాధికారి ఎం కృష్ణ నాయకులు యాదయ్య యాదమ్మ జంగమ్మ సత్తయ్య రాములు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రెండు గ్రామపంచాయతీలను అమీన్ పూర్ మున్సిపాలిటీలో చేర్చండి

**– మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీని కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్**



**పటాన్ చెరు :** అమీన్ పూర్ మండలంలో మిగిలిన జానకంపేట, వడక్ పల్లి గ్రామాలను అమీన్ పూర్ మున్సిపాలిటీలో చేర్చాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఎంఏయుడి కార్యాలయంలో ఇందుకు సంబంధించిన ప్రతిపాదన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. అమీన్ పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామపంచాయతీలలో ఆరు గ్రామపంచాయతీలను ఇటీవల అమీన్ పూర్ మున్సిపాలిటీలో విలీనం చేయడం జరిగిందని తెలిపారు. రెండు గ్రామాలు విలీనం కాకపోవడంతో పరిపాలనాపరంగా అభివృద్ధి కోణంలో తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. మిగిలిన రెండు గ్రామాల అంశంలో వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ పర్యటనను విజయవంతం చేయండి

**ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**కరీంనగర్, జనవరి 28–** నేడు హైదరాబాద్ నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ కరీంనగర్ పట్టణంలో పర్యటించనున్నట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఎంఐఎం ఆఫీస్ దారుసలామ్ లో, కరీంనగర్ పట్టణంతోపాటు, జిల్లాలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం హైస్కూల్లలో ఎస్సెస్సీ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఉర్దూ మీడియం స్కూళ్లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా పంపిణీ చేసే ఈ ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను, మోడల్ క్వశ్చన్ పేపర్లను స్వీకరించేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని, కరీంనగర్ పట్టణంతోపాటు జిల్లాలోని ఎంఐఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గులాం అహ్మద్ హుస్సేన్ కోరారు.

# సుప్రీంకోర్టు డెడ్‌లైన్‌తో కొల్లేరులో మళ్లీ టెన్షన్

**అమరావతి,జనవరి28:** కొల్లేరు మళ్లీ టెన్షన్ పెడుతోంది. చేపల చెరువులు పట్టుకునేవారికి నిద్ర పట్టడంలేదు. సుప్రీం కోర్టు డెడ్‌లైన్‌తో రాజకీయ నాయకులకు సయితం దిక్కుతోచని పరిస్థితి వస్తోంది. కొల్లేరు అభయారణ్యం పరిధి, అక్రమ చెరువుల అంశం మరోమారు చర్చనీయాంశంగా మారింది. కొల్లేరులోని అక్రమ చెరువులను కొట్టేయాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో కొల్లేరు కబ్జాదారులు కంగు తిన్నారు. నిన్న మొన్నటి వరకు తమ చదరంగంలో కొల్లేరును పావుగా వాడుకున్న రాజకీయ పార్టీల పరిస్థితి ఇప్పుడు అయోమయోంలో పడింది. కొల్లేరు కాంటూరు పరిధిని తగ్గించాలని.. కొల్లేరు వాసులు దశాబ్దాలుగా చేస్తున్న వినతి సుప్రీం కోర్టు తాజా ఆదేశాలతో పుట్టదాఖలయ్యే పరిస్థితి కనిపిస్తోంది. కొల్లేరు రాజకీయ పార్టీలకు ఎప్పుడూ తరగని సొమ్ములిచ్చే అక్షయ పాత్రే. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా కొల్లేరు పరిధిలో ఉండే ఎమ్మెల్యేలు అక్రమంగా చేపల చెరువులు తవ్వడం, తద్వారా కోట్లాది రూపాయలు వెనకేసుకోవడం పరిపాటిగా మారింది. మరోవైపు చూస్తే ప్రతి రాజకీయ పార్టీ కొల్లేరు కాంటూరును కుదిస్తామంటారు. అధికారంలోకి వచ్చాక అధి మాపని కాదని వ్యవహరిస్తారు. 2006 వరకు కొల్లూరు వాసులకు ఈ సమస్య లేదు. తర్వాత ప్రారంభమైన ఈ సమస్య కొల్లేరు గ్రామవాసులకు ఉపాధి ఆహరం లేకుండా చేసింది. వేలాది మంది ప్రజలు వలసలకు దారి తీసింది. కొల్లేరులోని 77,138 ఎకరాలను అభయారణ్యంగా ప్రకటిస్తూ 1999లో అప్పటి టీడీపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఆ జీవో ప్రకారం ఎటువంటి ఆక్రమణలు అక్రమ చెరువు చేపలు ఉండకూడదు. జీవో జారీ చేసిన టీడీపీ ప్రభుత్వం దాన్ని అమలు చేయకుండా వదిలేయడంతో కొల్లూరు వాసుల ఉపాధికి, అక్రమ చెరువులకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు. అయితే 2006లో జీవో అమలు చేసే క్రమంలో అప్పటి వైఎస్సార్ ప్రభుత్వం కొల్లేరులోని అన్ని చెరువులను ధ్వంసం చేసింది. దాంతో ఆ చెరువులపై ఆధారపడిన కొల్లేరు వాసులకు ఉపాధి లేకుండా పోయింది. కొన్ని గ్రామాల ప్రజలైతే ఇతర రాష్ట్రాలకు చెరువుల్లో పని చేయడానికి వలస వెళ్లిపోయారు. కానీ 2009లో రానున్న ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని అప్పటి వైఎస్ సర్కార్ కొల్లేరు అభయారణ్యాన్ని 5వ కాంటూరు నుంచి 3వ కాంటూరుకు కుదించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి అప్పటి యూపీఏ సర్కార్‌కు పంపింది. అలా తగ్గించడం వలన అభయారణ్యం విస్తీర్ణం దాదాపు 40 వేల ఎకరాలకు తగ్గి అవన్నీ పేదలకు అందుబాటులోకి వస్తాయనేది ఈ తీర్మానం సారాంశం. కేంద్ర రాష్ట్రాల్లో రెండోసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మీళ్లీ ఈ సమస్య ఎదురవ్వడంతో అప్పటి పర్యావరణ మంత్రి జయరాం రమేష్ స్వయంగా కొల్లేరులో పర్యటించారు. తర్వాత ఆయన నియమించిన అజీజ్ కమిటీ కొల్లేరులో పర్యటించి కాంటూరు కుదింపు అంశంపై అధ్యయనం చేసింది. అదే కమిటీ కొన్ని నెలల తర్వాత కుదింపు సాధ్యం కాదని తేల్చింది. 2014, 2009 ఎన్నికల్లోనూ కాంటూరు కుదింపు అంశం తెరపైకి వచ్చింది. అన్ని పార్టీలు ఒకే తరహాలో కాంటూరును కుదించేస్తామంటూ హామీలు గుప్పించాయి. అయినా ఫలితాలు శూన్యం. 2024 ఎన్నికల్లో కొల్లూరు అంశం రాజకీయ పార్టీలకు తూరుపు ముక్కగా మారింది. 2019 ఎన్నికల్లో ఈ అంశానని జగన్ తన ఎన్నికల ఎజెండాలో ప్రధాన సమస్యగా ప్రస్తావించారు. ఒక్క అవకాశం ఇవ్వండి కాంటూరు పరిధిని తగ్గించి చూపిస్తానంటూ చెప్పడంతో అక్కడి ప్రజలు నమ్మారు. ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చిన జగన్ తర్వాత ఆ ఊసే ఎత్తలేదు. 2024 ఎన్నికల్లో వైసీపీ, టీడీపీలు కొల్లూరు ఓటర్ల ఓట్లు కోసం అన్ని ప్రయత్నాలు చేశాయి. ఈ విషయంలో కొల్లేరు వాసులు టీడీపీని నమ్మి ఆ పార్టీ పక్షాన నిలబడ్డారు. కూటమి అధికారంలోకి రావడంతో కొల్లేరు వాసులకు కాస్త ఊరటనిచ్చాయి. ఈ పరిస్థితుల్లో కొల్లూరు ఆక్రమణలపై సుప్రీం విచారణ చేపట్టింది. దాంతో అటవిశాఖ అధికారులు కొల్లేరులో అక్రమ చెరువులు ధ్వంసం చేయడం మొదలుపెట్టారు. ఈ విషయాన్ని ఇటీవల జరిగిన విచారణలో న్యాయస్థానికి న్యాయవాదులు వివరించారు. ఇంకా 17వేల ఎకరాల్లో అక్రమచెరువులు ఉన్నాయని కోర్టుకు విన్నవించారు. వాటిని కూడా మార్చిలోగా తొలగించాలని న్యాయమూర్తులు ఆదేశించగా ప్రస్తుత అధికారులు ఆ పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పుడు ఈ పరిణామాలు అటు ప్రభుత్వానికి ఇటు ప్రజాప్రతినిధులకు మింగుడు పడని విధంగా మారింది.

# గీతంలో కంటెంట్ రైటింగ్ వర్క్ షాప్ ప్రారంభం

**- నాలుగు రోజుల పాటు కొనసాగనున్న కార్యశాల**

**- నైపుణ్యాలను పెంపొందించనున్న పరిశ్రమ నిపుణులు**





**పటాన్ చెరు వార్తలు :**కంటెంట్ సృష్టి, కమ్యూనికేషన్ యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న వాతావరణానికి అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా నాలుగు రోజుల 'కంటెంట్ రైటింగ్ వర్క్ షాప్'ను గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) మంగళవారం ప్రారంభించారు. మీడియా స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం, విద్యార్థుల వ్యక్తిగత, వృత్తిపరమైన అభివృద్ధిలో జీవితకాల పెట్టుబడిగా రూపొందించారు. ఈ వర్క్ షాప్ ను జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ లాంఛనంగా ప్రారంభించి, సాంకేతికత పరిజ్ఞానం యొక్క మార్పుకు అనుగుణంగా, ముఖ్యంగా కంటెంట్ రైటింగ్ వృత్తిపై కృత్రిమ మేధస్సు ప్రభావాన్ని స్వీకరించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యశాల ప్రాంగణ నియామకాలకు సిద్ధం కావడం గురించి మాత్రమే కాదని, కాలానుగుణంగా అభివృద్ధి చెందడం గురించన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కెరీర్ గైడెన్స్ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ మమతా రెడ్డి మాట్లాడుతూ.. కొత్త సాంకేతికతలను స్వీకరించడం యొక్క ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించారు. 'మిమ్మల్ని ప్రత్యేకంగా నిలబెట్టే ఒక ప్రత్యేక ఆలోచనా విధానాన్ని మీరు అభివృద్ధి చేసుకోవడం చాలా ముఖ్యం' అని ఆమె హితబోధ చేశారు. ఈ కార్యశాల నిరంతర అభ్యాస సంస్కృతిని పెంపొందించడంలో నిర్వాహకుల దూరదృష్టికి నిదర్శనంగా ఆమె అభివర్ణించారు. మొదటి సెషన్ రిసోర్స్ పర్సన్ గా జియో మారియా పాల్గొని, కంటెంట్ రైటింగ్ ప్రాథమిక అంశాలు, కంటెంట్ రకాల, ఎస్ఈవో టెక్నిక్ వంటి కీలక అంశాలను విద్యార్థులకు పరిచయం చేశారు. తరువాతి రెండు సెషన్లలో కంటెంట్ కమ్యూనికేషన్, వ్యక్తిగత బ్రాండింగ్ వంటి వాటిని వివరించారు. మరో మూడు రోజులు కొనసాగే ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిపుణులు పాల్గొని ఆయా అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, మీడియా స్టడీస్ విభాగాధిపతి ఎస్ ఆర్ సంజీవ్ కుమార్ తదితరులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కంటెంట్ రైటింగ్ పరిశ్రమ యొక్క సవాళ్లు, అవకాశాలకు సిద్ధం చేయడం లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో దాదాపు 40 మంది యూజీ, పీజీ విద్యార్థులు పాల్గొంటున్నారు.

# ప్రజల గొంతుకలు మన వార్తాపత్రికలు !

**(29 జనవరి "భారతీయ వార్తాపత్రికల దినోత్సవం" సందర్భంగా)**

ఉదయం తలుపులు తెరవగానే వార్తాపత్రిక శుభోదయం అంటూ ముడిచుకుపోయి పలకరిస్తుంది. ప్రతి రోజు ఉదయం వార్తల విందును వడ్డిస్తుంది. దినపత్రిక చూడని రోజు ఏదో తెలియని వెలితి వెంటాడుతుంది. వార్తాపత్రిక రాని వేళ మనసు నిలవదు, దినచర్య సజావుగా సాగదు. కాఫీ చప్పరిస్తూ పేపర్ చదివితే ఆ మజానే వేరు. దినపత్రిక ఉషోదయాన చదవడమనే అలవాటు ఉన్న వారు ఎందరో. ప్రజాస్వామ్య సౌధానికి, పార్లమెంటరీ వ్యవస్థకు 4వ పిల్లర్‌గా పిలువబడే మీడియా నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నది. ఇలాంటి పలు రకాల మీడియాల్లో వార్తాపత్రికలు ప్రముఖంగా నిలబడుతూ ప్రతి దినం ప్రపంచ వార్తలను మన కళ్ల ముందు ఉంచుతాయి. దేశ గళాలుగా పత్రికలు నిలుస్తున్నాయి. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య పటిష్టమైన వారధిగా పత్రికలు సేవలు చేస్తున్నాయి. అవినీతిని బయట పెట్టడం, అక్రమార్కుల భరతం పట్టడం, సమ్మిళిత అభివృద్ధికి ఉత్ప్రేరకంగా నిలవడం, పేదల పక్షాన నిలబడి పోరాడడం లాంటి ప్రధాన కర్తవ్యాలను నిర్వహిస్తున్న వార్తాపత్రికల మనుగడను నేటి డిజిటల్ సాంకేతిక వేదికలు మసకబార్చుతున్నాయి. భావ ప్రకటన స్వేచ్ఛకు ప్రతిరూపంగా వార్తాపత్రికలు నిలవాలి. నేటి ఆధునిక భారతంలో వార్తాపత్రికలు ప్రభుత్వాలకు వంత పలకడం, ఏదో ఒక పక్షాల నిలిచి వార్తలను తమకు అనుకూలంగా రాయడం లాంటి పోకడలతో ప్రజల్లో వార్తాపత్రికల మీద ఉన్న సదాభిప్రాయాన్ని సన్నగిల్లేలా చేస్తున్నానే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. విలువలతో కూడిన నిష్పక్షపాత వార్తలను అందించే పత్రికలు రోజు రోజుకు తగ్గుతున్నాయనే అభిప్రాయం కూడా క్రమంగా బలపడుతున్నదని నిపుణులు, విశ్లేషకులు వాపోతున్నారు.

**భారత తొలి వార్తాపత్రిక 'హిక్కీస్ బెంగాల్ గెజిట్':**

మానవాళి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, సామాజిక న్యాయాలు, ప్రభుత్వ పాలనలో మంచి చెడ్డలు, పౌరసమాజాన్ని జాగృత పరచడం, పౌరులకు అవసర సమాచార వితరణ లాంటి ప్రధాన భూమికలు నిర్వహిస్తున్న నేటి వార్తాపత్రిక ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడంతో పాటు జర్నలిస్టులు, ఎడిటర్లు, పబ్లిషర్ల అమూల్య సేవలను ప్రస్తుతించడానికి ప్రతి ఏట 29 జనవరి రోజున మన దేశంలో "భారతీయ వార్తాపత్రికల దినోత్సవం(ఇండియన్ న్యూస్ పేపర్స్ డే)" నిర్వహించుట ఆనవాయితీగా మారింది. భారతదేశంలో తొలిసారి జేమ్స్ ఆగస్టస్ హెక్కీ నాయకత్వంలో "హిక్కీస్ బెంగాల్ గెజిట్" అనే వారపత్రిక కలకత్తా నుంచి 29 జనవరి 1780న వెలువడింది. ఈ వార్తా పత్రిక నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వార్తలను ప్రజలకు చేర్చడంతో భయపడిన నాటి బ్రిటీష్ ప్రభుత్వం 1782లో దానిని రద్దు చేయడం కూడా జరిగింది.

**వార్తాపత్రికల ప్రాధాన్యం:**

ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య అనుసంధాన కర్తలుగా నిలవడం, భావప్రకటనా స్వేచ్ఛను కాపాడడం, అవినీతి అక్రమాలు జరుగకుండా 'వాచ్‌డాగ్' వలె పని చేయడం, పేదల పక్షపాతిగా నిలవడం, సమయానుకూలంగా ప్రపంచ వార్తలను మన ఇంటికి/కంటికి/మనసు లోతుల్లోకి చేర్చడం, ప్రజలను బలోపేతం చేయడం, ప్రభుత్వాలు నిర్ణయాలను తీసుకోవడంలో సహకరించడం, ప్రజల బతుకు వెతలను వేలెత్తి చూపడం, ప్రజలను చైతన్యవంతం చేయడం లాంటి అనేక ప్రధాన ప్రయోజనాలను కలిగిస్తున్న వార్తాపత్రికలు మానవాళి నిత్యజీవితంగా ఓ ప్రధానమైన భాగమై మన జీవితాలతో అవిభాజ్యమైన అనుబంధాలను కలిగి ఉన్నాయి. ఇలాంటి ప్రయోజనాలకు తోడుగా ప్రజలను విద్యావంతులుగా మార్చడం, చదివే కళను పెంచి పోషించడం, సమాచార జ్ఞాన నైపుణ్యాలను పెంచడం, పారిభాషిక పదకోశాలను పెంచడం, భాషపై పట్టు సాధించే సాధనాలుగా ఉపయోగం, సమకాలీన సమస్యలను లోతుగా విశ్లేషించడం, పౌరసమాజ మంచి చెడ్డలను బయట పెట్టడం, రహస్య చీకటి ఒప్పందాలను బయట పెట్టడం లాంటి పలు అదనపు ప్రయోజనాలను వార్తాపత్రికలు కలిగి ఉన్నాయి. పత్రికా స్వేచ్ఛయే ప్రజాస్వామ్యం అని, జర్నలిజం లేకుండా నిజమైన స్వేచ్ఛరాదని తెలుసుకుందాం. సమ్మిళిత సామాజిక అభివృద్ధికి పత్రికలు ఉత్ప్రేరకాలు అని, వార్తాపత్రికలు ప్రజలకు అమూల్య సేవకులని భావించాలి.

**వార్తాపత్రికలు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లు:**

డిజిటల్ టెక్నాలజీ వరదలో సంప్రదాయ వార్తాపత్రికల ఆదరణ క్రమంగా కొట్టుకుపోతున్నది. ఆన్‌లైన్ పత్రికలు, సోషల్ మీడియా పోస్టింగ్స్‌తో పాఠకుల్లో వార్తాపత్రికల పట్ల దృష్టికోణం మారుతున్నది. క్షణాల్లో డిజిటల్ వేదికల్లో ప్రపంచ వార్తలు ప్రజలకు చేరుతున్నాయి. టివీ చానెల్స్ 24 గంటల వార్తలతో పేపర్ చదవాలనే వాంఛ కూడా క్రమంగా తగ్గుతున్నది. వార్తాపత్రికల్లో ప్రకటనల రెవిన్యూ తగ్గడం, వినియోగదారుల అభిరుచులు మారడం, వార్తాపత్రికల మధ్య పోటీతత్వం పెరగడం, వార్తాపత్రికల ముద్రణ/నిర్వహణ ఖర్చులు పెరగడం, ప్రాంతీయ భాషలు పుట్టుకురావడం, డిజిటల్ వేదికలు ఏకీకరణ కాకపోవడం, వార్తాపత్రికపై నమ్మకాలు సన్నగిల్లడం, పర్యావరణ అంశాలు, ఎల్లో జర్నలిజం, కరోనా విపత్తు లాంటి సవాళ్ల నడుమ వార్తాపత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది, మారుతూనే ఉన్నది. రానున్న రోజుల్లో వార్తాపత్రిక మనుగడ సుసాధ్యం కావడానికి నిక్కచ్చి వార్తలను అందించడం, నాణ్యమైన సమాచారం చేరవేయడం, డిజిటల్ ఇంటిగ్రేషన్ సాధించడం, ప్రతిభావంతులైన నిజాయితీపరులు మాత్రమే విలేకరులుగా సేవలు అందించడం, తటస్థ పాత్రలో పత్రికలను నడపడం, పాఠకుల అభిరుచుల ఆధారంగా పత్రికల్లో సమయానుకూలంగా మార్పులు చేయడం, ప్రభుత్వాలు తమ ప్రకటనలతో ప్రోత్సహించడం, మెరుగైన ఖచ్చితమైన సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం లాంటి చర్యలు తీసుకోవడం పత్రికా యాజమాన్యాలకు తప్పనిసరి అని గమనించాలి.

వేగవంతమైన డిజిటల్ నరుడికి పేపరు చదివే ఓపిక సన్నగిల్లడంతో సంప్రదాయ వార్తాపత్రికల మనుగడ ప్రమాదకరంగా మారుతున్నది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని "భారతీయ వార్తాపత్రికల దినోత్సవ" వేదికగా పౌర సమాజం పత్రికను ఆదరిస్తూ, అన్ని విషయాలను అంశాలను అవగాహన చేసుకుంటూ బాధ్యతగల పౌరులుగా నిలుద్దాం, మన వార్తాపత్రికలను మనమే కాపాడుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# అసలైన స్వదేశీ అమెరికన్లు ఎవరు ?

అసలైన అమెరికన్లు ఎవరు ? అమెరికాలో మానవ మనుగడ ఎప్పుడు మొదలైంది ? అమెరికాలో ఉన్న అందరూ వలసదారులేనా ? ఇలాంటి విచిత్ర ప్రశ్నలు ఎన్నో పుట్టుకొస్తున్నాయి. గత 20,000 ఏండ్ల క్రితం వరకు అమెరికా "నో మ్యాన్స్ ల్యాండ్ లేదా మానవజాతి లేని ప్రదేశం"గా ఉండేది. కొలంబస్ (క్రీ శ 1451–1506) అమెరికాను కనుగొనక పూర్వమే దాదాపు 20,000 సంవత్సరాల క్రితం 'పాలియో-ఇండియన్స్' అనే ఆదివాసీ ఆసియా తెగలు ఉత్తర అమెరికాను కనుగొని ఆ ప్రాంతాలను ఆక్రమించి జీవించడం ప్రారంభించారు. ఆసియా, సైబీరియా ప్రాంతాల నుంచి ఆదివాసీ లేదా గిరిజన తెగలు ఉత్తర పసిఫిక్ తీరప్రాంతాల నుంచి తమ సాదు జంతువుల మందలను తోలుకొని సైబీరియా, అలస్కా (ఆసియా, ఉత్తర అమెరికాలో మధ్య) మధ్య ఉన్న 'బెరింజియా' అనే భూ వారధి గుండా ఉత్తర అమెరికా ప్రాంతాలకు వలస వచ్చి అసలైన తొలి తరం అమెరికన్లుగా మానవ మనుగడను ప్రారంభించారని చరిత్ర చెబుతున్నది. 20,000 ఏండ్ల క్రితం నుంచి 12,000 ఏండ్ల క్రితం వరకు ఆదివాసీ తెగలు ఉత్తర అమెరికాకు వలసలు రావడం కొనసాగిందని తెలుస్తున్నది.

**'క్లోవిస్ తెగ'కు చెందిన ?**

**తొలితరం ఒరిజినల్ అమెరికన్లు :**

తొలి తరం ఉత్తర అమెరికన్లను 'క్లొవిస్ తెగ'గా నామకరణం చేశారు. ఒరిజినల్ అమెరికన్లను 'స్వదేశీ', 'ఫస్ట్ నేషన్స్', 'స్వదేశీ అమెరికన్లు' లేదా 'అమెరికన్ ఇండియన్స్' అనే పేర్లతో కూడా పిలుస్తున్నారు. అసలైన అమెరికన్లు నేటికీ నవ్య అమెరికన్ సమాజానికి దూరంగా తమ తమ గిరిజన అటవీ ప్రాంతాల్లో ఆనాటి ఆచార వ్యవహారాలతోనే జీవితాలు గడుపుతున్నారని, వీరే అసలైన లేదా ఒరిజినల్ అమెరికన్లు అని రుజువు చేయబడింది. ఒరిజినల్ అమెరికన్లు అయిన 'పాలియో ఇండియన్' స్వదేశీ తెగలో 'క్లోవిస్', 'ఫోల్సమ్' అనే ముఖ్య జాతులుగా కూడా పిలవడం జరిగింది.

**నేటికీ అసలైన అమెరికన్లు 51 లక్షలే ఉన్నారా !**

"ఇండియన్" అనే పదాన్ని క్రిస్టోఫర్ కొలంబస్ వాడాడని, 1492లో ఆసియా ప్రాంతాన్ని చేరాలనుకొని అమెరికాలో కాలు మోపారని, అందువల్లనే "అమెరికా అనే కొత్త ప్రపంచాన్ని కనుగొన్న వ్యక్తి"గా కొలంబస్‌కు పేరుంది. నేటి నవ్య అమెరికాలోని 34 కోట్ల జనాభాలో కేవలం దాదాపు 51 లక్షల వరకు (1.5 శాతం) మాత్రమే ఒరిజినల్ అమెరికన్లు (ఇండిజీనస్ పీపుల్) ఉన్నారు. వీరు నేటికీ ఆధునిక సమాజానికి దూరంగా గిరిజనులుగా తమ ప్రాచీన సరళిలోనే జీవితాలను గడుపుతున్నారు. దీనిని బట్టి నేటి అమెరికన్లలో 33.5 కోట్ల మంది వలసదారులే అని భావించాలి. నేటికీ అసలైన అమెరికన్లను ఆదివాసులు లేదా గిరిజన తెగలుగానే పిలవడం జరుగుతున్నది. కాల క్రమంలో గత కొన్ని శతాబ్దాలుగా అమెరికాకు జీవనభృతి వెతుక్కుంటూ వచ్చిన వలసదారుల్లో యూరోపియన్, ఏసియన్, లాటిన్ అమెరికన్, గుర్తింపులేని వలసదారులు అనేకులు అమెరికాలోకి ప్రవేశించి తామే అసలైన అమెరికన్లమని ఫీజులు కొట్టడం విచిత్రంగా ఉన్నది.

**బ్రిటీష్ పాలనతో అమెరికాలో ఆంగ్ల భాష:**

1600 – 1700 కాలంలో బ్రిటీష్ రాజు అమెరికాలోని 1607లో తొలి వర్జీనియా ఇంగ్లీష్ కాలనీని ఏర్పరచి, అలాంటివే మరో 12 కాలనీలను ఆక్రమించి పాలన కొనసాగించారు. 1600 నుంచి 1776 వరకు అమెరికాలోని కాలనీలను బ్రిటన్ పాలించడంతో ఆ ప్రాంత భాషగా ఇంగ్లీషు స్థిరపడిందని తెలుసుకోవాలి. 04 జూలై 1776 రోజున బ్రిటీష్ వలస పాలన నుంచి అమెరికాకు స్వాతంత్ర్యం సిద్ధించడం జరిగిందని మనకు తెలుసు. 1776లో అమెరికా స్వాతంత్ర్యం పొందిన తర్వాత దాదాపు 10 కోట్ల మంది ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చి అమెరికన్లుగా స్థిరపడ్డారు.

తనదంటూ ఏ ప్రత్యేక చరిత్ర, వారసత్వం లేని అమెరికన్లు నేడు వలసదారుల సమస్యను బూచిగా చూపుతూ, వలసదారుల సంతానానికి పౌరసత్వం రద్దు చేస్తున్నామని ట్రంపరితనం చూపడం ఆశ్చర్యకరం.ప్రపంచ నలుమూలల నుంచి మేధో వలసలతో అభివృద్ధి చెందిన అమెరికా 'సొమ్మొకడిది సోకొకడిది' అనే చందంగా వ్యవహరిస్తూ కాలర్ ఎగిరేయడం హాస్యాస్పదం, ఆక్షేపణీయం. ఇప్పటికైనా అమెరికా ట్రంప్‌కు సద్బుద్ధి కలహాలని కోరుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# రాజ్‌కోటలో పాగా ఎవరిదో?



**రాజ్‌కోట్:** భారత స్పిన్నర్లకు.. ఇంగ్లండ్ పేసర్లకు మధ్య పోరులా సాగుతున్న ఐదు టీ20ల సిరీస్ కీలక దశకు చేరుకుంది. మంగళవారం రాజ్‌కోట్‌లో ఇరు జట్ల మధ్య మూడో మ్యాచ్ జరుగనుంది. ఇప్పటికే 2–0తో ఆధిక్యంలో ఉన్న టీమిండియాకు ఈ మ్యాచ్ గెలిస్తే సిరీస్ దక్కుతుంది. అటు పర్యాటక ఇంగ్లండ్ మాత్రం తీవ్ర ఒత్తిడిలో ఉంది. వరుసగా రెండు మ్యాచ్‌ల ఓటమి వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసినట్టయ్యింది. చెన్నైలో వారికి గెలుపు అవకాశం వచ్చినా తిలక్ ధాటికి చేజారింది. ఇక సిరీస్‌లో సజీవంగా ఉండాలంటే నేటి మ్యాచ్‌లో వారికి విజయం తప్ప మరో దారి లేదు.సూర్య ఫామ్‌పై ఆందోళన: గతేడాది సూర్యకుమార్ టీ20 జట్టు పగ్గాలు చేపట్టాక భారత్ దూసుకెళ్తోంది. కానీ అతడి ఫామ్ మాత్రం ఆందోళనకరంగా మారింది. చివరి 10 ఇన్నింగ్స్‌లో ఒకే అర్ధసెంచరీ సాధించాడు. ఈ సిరీసలోనూ అతడు ఈడెన్‌లో డకౌట్ కాగా, రెండో మ్యాచ్‌లో 12 పరుగులే చేశాడు. అలాగే శాంసన్ షార్ట్ పిచ్ బంతులను ఎదుర్కోవడంలో తడబడుతున్నాడు. మరో ఓపెనర్ అభిషేక్ ఉన్న కాసేపు ధాటిగా ఆడుతున్నాడు. తిలక్ మాత్రం అద్వితీయ ఫామ్‌తో ఆకట్టుకుంటున్నాడు. జురెల్ స్థానంలో శివమ్ దూబే, రమణ్‌దీపలలో ఒకరికి చోటు లభించవచ్చు. అలాగే మధ్య ఓవర్లలో లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్‌ను ఎదుర్కొనేందుకు దూబేను బరిలోకి దింపవచ్చు. ఏకైక స్పెషలిస్ట్ పేసర్ అర్ష్‌దీప్, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి చెన్నైలో పరుగులు సమర్పించుకున్నారు. పేస్‌ను బలోపేతం చేయాలనుకుంటే బిష్ణోయ్ స్థానంలో షమిని తీసుకోవచ్చు. మరోవైపు స్థానిక పిచ్ బౌలర్లకు సవాల్‌గా మారనుంది. కాబట్టి టాపార్డర్ వేగంగా ఇన్నింగ్స్‌ను ఆరంభిస్తే ప్రత్యర్థి ముందు భారీ ఛేదనను ఉంచేందుకు చాన్స్ ఉంటుంది.

బ్యాటింగ్ బలహీనంగా..: చెన్నై మ్యాచ్ బరిలోకి దిగిన జట్టులో ఇంగ్లండ్ ఎలాంటి మార్పులూ చేయలేదు. అదే జట్టుతో రాజ్‌కోట్‌లో ఆడనుంది. ఆ జట్టు టాపార్డర్‌తో పాటు మిడిలార్డర్ కూడా పెద్దగా ఆకట్టుకోవడం లేదు. కెప్టెన్ బట్లర్ ఒంటరి పోరాటం సాగిస్తున్నాడు. ఐపీఎల్‌లో భయపెట్టిన ఫిల్ సాల్ట్‌తో పాటు మరో ఓపెనర్ డకెట్ ప్రభావం చూపడం లేదు. బ్రూక్, లివింగ్‌స్టోన్ కూడా తేలిపోతున్నారు. తన తొలి టీ20లో జేమీ స్మిత్ ఆకట్టుకున్నా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. కార్స్ భారీ షాట్లతో కాసేపు భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టగలిగాడు. అలాగే ఇంగ్లండ్.. ఈ మ్యాచ్‌లోనూ పేసర్లపైనే భారం వేయనుంది. కానీ ఆర్చర్ మాత్రం చెన్నైలో ధారాళంగా పరుగులిచ్చుకున్నాడు. స్పిన్నర్ రషీద్ మాత్రమే భారత బ్యాటర్లను కట్టడి చేయగలుగుతున్నాడు.తుది జట్లు భారత్ (అంచనా): శాంసన్, అభిషేక్, సూర్యకుమార్ (కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్, జురెల్/దూబే/రమణ్‌దీప్, సుందర్, అక్షర్, బిష్ణోయ్/షమి, అర్ష్‌దీప్, వరుణ్ చక్రవర్తి.

ఇంగ్లండ్: డకెట్, సాల్ట్, బట్లర్ (కెప్టెన్), బ్రూక్, లివింగ్‌స్టోన్, స్మిత్, ఒవెర్టన్, కార్స్, ఆర్చర్, రషీద్, ఉడ్.

పిచ్‌జిరాజ్‌కోట్ వికెట్‌పై బ్యాటర్లదే హవా. ఇక్కడ జరిగిన ఐదు టీ20ల్లో తొలి ఇన్నింగ్స్ సగటు 189. అలాగే తమ చివరి మ్యాచ్‌లో భారత జట్టు శ్రీలంకపై 228/5 స్కోరు సాధించింది. అంతేకాకుండా ఈనెలారంభంలో భారత మహిళల జట్టు రెండు వన్డేల్లో ఐర్లాండ్‌పై 370, 435 పరుగులతో బెంబేలెత్తించింది.

# దేశీయ ఒలింపిక్స్‌కు వేళాయె



**హైదరాబాద్ :** ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ క్రీడా పండుగకు ఉత్తరాఖండ్ వేదికైంది. హిమగిరుల పాదల చెంత ఉత్తరాఖండ్ కొండ ప్రాంతాల నడుమ 38వ జాతీయ క్రీడలను అట్టహాసంగా నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. సోమవారం నుంచే కొన్ని క్రీడాంశాల్లో పోటీలు మొదలవగా, మంగళవారం డెహ్రాడూన్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో ప్రధాని నరేంద్ర మోదీ అధికారికంగా జాతీయ క్రీడలను ప్రారంభించనున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన పది వేల మందికి పైగా అథ్లెట్లు 32 క్రీడాంశాల్లో పోటీ పడనున్నారు. 18 రోజుల పాటు జరగనున్న ఈ పోటీలకు డెహ్రాడూన్ ప్రధాన వేదిక కాగా, మరో ఆరు నగరాలు ఇతర వేదికలు. దేశీయ ఒలింపిక్స్‌గా పిలుచుకునే ఈ క్రీడలు వచ్చే నెల 14వ తేదీ వరకు జరగనున్నాయి. స్టార్లు లేక వెలవెల: ఒలింపియన్లు నీరజ్ చోప్రా, పీవీ సింధు, మనుభాకర్, నిఖత్ జరీన్, ఇషా సింగ్, ఆర్చరీ వరల్డ్ చాంపియన్ జ్యోతి సురేఖ వంటి స్టార్లు వివిధ కారణాలతో క్రీడలకు దూరమవడంతో స్టార్లు లేని వెలితి స్పష్టంగా కనిపిస్తోంది. ఇక.. బాక్సింగ్‌లో లవ్లీనా, అథ్లెటిక్స్‌లో యర్రాజీ జ్యోతి, జ్యోతికశ్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. తెలంగాణ నుంచి బధిర షూటర్ ధనుష్ శ్రీకాంత్, ఆర్చర్ చికితరావు, ఆంధ్రప్రదేశ్ నుంచి షూటర్ మద్దినేని ఉమామహేష్, వెయిట్‌లిఫ్టర్ పల్లవి రాష్ట్ర పతాకధారులుగా వ్యవహరించనున్నారు.క్రీడాకారుల పాలిట శాపంగా శాట్, శాప్!ఈ క్రీడల్లో తెలంగాణ నుంచి 212 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 165 మంది తలపడుతున్నారు. అయితే, రెండు రాష్ట్రాల్లోనూ శాట్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ), శాప్ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) అలక్ష్యం క్రీడాకారుల పాలిట శాపంగా మారింది.

సరైన సన్నద్ధత లేకుండా క్రీడాకారులు ఉత్తరాఖండ్‌కు బయలుదేరారు. తెలంగాణలో ఆఖరి నిమిషం వరకు క్రీడలకు బడ్జెట్ కేటాయించకపోవడంతో క్రీడాకారులకు కిట్ల పంపిణీలో తీవ్ర జాప్యం జరిగింది. కిట్ బ్యాగులపై భారత ఒలింపిక్ సంఘం లోగోను కూడా శాట్ సరిగ్గా ముద్రించలేకపోయింది. ఇక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్కటే ఒలింపిక్ సంఘం ఉన్నా శాప్ బాధ్యతరాహిత్యంతో ఇప్ప టికి సగం మంది క్రీడాకారులకు కిట్లు అందలేదు. ఏపీ ఒలింపిక్ సంఘం సొంత నిధులతో 115 మంది క్రీడాకారులకు కిట్లు అం దించింది. శాప్‌లోని ఓ అధికారి ఒంటెద్దు పోకడలతో కిట్లు లేకుండానే పలువురు క్రీడాకారులు పయనమయ్యారు.

# తులకు శుభవార్త మళ్లీ ఖాతాల్లోకి డబ్బులు

దేశవ్యాప్తంగా ఉన్న రైతులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. అది ఏంటంటే ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి స్కీం కింద రైతులకు 19వ విడత డబ్బుల సాయం అందించే తేదీ ఖారారైంది. ఈ క్రమంలో ఫిబ్రవరి 24, 2025న విడుదల చేయబోతున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. ఈ పథకం కింద ప్రధాని నరేంద్ర మోదీ బీహార్ రాష్ట్రం నుంచి ఈ 19వ విడత నిధులను విడుదల చేయనున్నారు. కిసాన్ యోజన కింద అర్హత కలిగిన రైతు ఖాతాకు రూ. 2,000 చొప్పున మంజూరు చేస్తారు.


వ్యవసాయ శాఖ మంత్రి..గత 18వ విడత, 2023 అక్టోబర్ 5న మహారాష్ట్రలోని వాషిమ్ నుంచి విడుదలయ్యింది. ఇందులో 9 కోట్ల రైతుల ఖాతాలకు రూ. 20,000 కోట్లను జమ చేశారు. ఈ విషయాన్ని బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన కర్పూరి ఠాకూర్ 101వ జయంతి వేడుకల్లో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ “వ్యవసాయం, రైతుల అభివృద్ధికి బీహార్ ప్రభుత్వం అద్భుతంగా పని చేస్తుందని ప్రస్తావించారు. ఈ క్రమంలో 19వ విడత పంపిణీకి ప్రధాని బీహార్ రాబోతున్నారని స్పష్టం చేశారు.



మూడు విడతలుగా.ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని 2019లో భారత ప్రభుత్వం ప్రారంభించింది. ఇది రైతులకు ఆర్థిక సహాయం అందించడం, వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించబడింది. ఈ పథకం కింద అర్హత కలిగిన రైతులకు ఏడాదికి రూ. 6,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారు. ఈ మొత్తం మూడు విడతలుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 2,000 చొప్పున జమ చేస్తారు. ఈ పథకం ద్వారా రైతులకు మేలు చేయడమే కాక, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి నగదు రూపంలో సాయం అందిస్తున్నారు. ఈ పథకం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 18 విడతలుగా రూ. 2 లక్షల కోట్లకు పైగా రైతుల ఖాతాలకు జమ చేశారు.పీఎం కిసాన్ లబ్ధిదారులు వారి జాబితాను ఎలా చూసుకోవాలంటే..రైతులు తమ గ్రామం, జిల్లా, రాష్ట్రం ఆధారంగాయోజన లబ్ధిదారుల జాబితాను సులభంగా తనిఖీ చేసుకోవచ్చు. లభ్యమయ్యే సమాచారాన్ని తెలుసుకోవడానికి, మీరు ఈ క్రింది విధానాలను పాటించాలి.ఆ తర్వాత నో యూవర్ స్టేటస్ పై క్లిక్ చేయండిఅక్కడ మీరు నమోదు చేసిన రిజి స్ట్రేషన్ నంబర్, క్యాప్చా ఎంటర్ చేయండి

ఆ తర్వాత మీరు అప్లై చేసుకున్న సమాచారం మీకు చూపిస్తుంది జాబితాలో మీ పేరు ఉంటే మీరు ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందవచ్చురైతుల కోసం.ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రతి సంవత్సరమూ కొనసాగించడమే కాక, క్రమం తప్పకుండా విడతలుగా రైతుల ఖాతాలకు డబ్బు జమ చేయడం ద్వారా, రైతులకు గణనీయమైన ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తోంది. ఈ పథకం రైతుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి దోహదపడుతోంది.

# స్టాక్ మార్కెట్లో నిన్నటి నష్టాలకు బ్రేక్ ఈరోజు మాత్రం



ఈరోజు భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం సానుకూలంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఉదయం 10 గంటలకు సెన్సెక్స్ 437.50 పాయింట్లు పెరిగి 75,803.67 స్థాయిలో ఉండగా, నిఫ్టీ 50 సూచీ 77.55 పాయింట్లు లేదా 0.34 శాతం పెరిగి 22,906.70 వద్ద ట్రేడైంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 699 పాయింట్లు పెరుగగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ మాత్రం 742 పాయింట్లు తగ్గింది. ప్రపంచ మార్కెట్ల మిశ్రమ సంకేతాల మధ్య భారత స్టాక్ మార్కెట్లు బలమైన లాభాలను నమోదు చేశాయి. ఈ రోజు మార్కెట్‌లో ప్రధానంగా ప్రభుత్వ రంగ కంపెనీలు, బ్యాంక్ స్టాక్‌లు కీలక పాత్ర పోషించాయి.టాప్ 5 స్టాక్స్%దూజు% సెన్సెక్స్‌లో 30 స్టాక్‌లలో 21 స్టాక్‌లు లాభపడినవిగా కనిపించాయి. అందులో యాక్సిస్ బ్యాంక్ బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్, బ్యాంక్ లాభాలను అందుకున్నాయి. కానీ సన్ ఫార్మా మహీంద్రా మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, నష్టాలను నమోదు చేశాయి. పీఎస్‌యూ బ్యాంక్ సూచీ 2.04% పెరిగి అగ్రస్థానంలో నిలిచింది. నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, రియాల్టీ వంటి సూచీలు కూడా 1% వృద్ధిని నమోదు చేశాయి. ఐటి, మెటల్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు కూడా పాజిటివ్ జోన్లో ఉన్నాయి.ఈ షేర్లపై దృష్టిఈరోజు , టెక్నోప్యాక్ పాలిమర్స్ షేర్లు ముఖ్యంగా చర్చనీయాంశంగా ఉన్నాయి. వాటి గడువు తేదీ రేపు (జనవరి 29, 2025) ముగుస్తున్న నేపథ్యంలో, షేర్లు ఎక్స్-డివిడెండ్‌గా ట్రేడ్ కానుండగా, టెక్నోప్యాక్ పాలిమర్స్ ఎక్స్-బోనస్‌గా ట్రేడవుతాయి. 2024 అక్టోబర్ నుంచి నిఫ్టీ 50 సూచీ 11.6 శాతం పడిపోయింది. ఇది గడచిన 10 సంవత్సరాలలో ఇది రెండో అతిపెద్ద పతనం అని అంచనా వేయబడుతోంది. గతంలో 2015 – 2016లో నిఫ్టీ 21 శాతం పడిపోయింది. హెల్త్‌కేర్, ఫార్మా సూచీలు వరుసగా 1.50%, 1.45% పడిపోయాయి. సూచీ కూడా 0.36% తగ్గింది. ఆటో సూచీ కూడా స్వల్పంగా 0.02% తగ్గింది. ముఖ్యంగా నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 0.97% క్షీణించగా, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 0.07% పెరిగింది.

కీలక ఒప్పందాలుసోలార్ హెూల్డింగ్స్ లిమిటెడ్, లిమిటెడ్‌తో 680 సామర్థ్యం గల ఫర్మ్ డిస్పాచబుల్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌పై విద్యుత్ కొనుగోలు ఒప్పందం పై సంతకం చేసింది. ఈ ప్రాజెక్ట్ గుజరాత్, మధ్యప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్‌లో అభివృద్ధి చెందనుంది. ట్రాన్స్‌ఫార్మర్లు రెక్టిఫైయర్లు (ఇండియా) పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, అదానీ ఎనర్జీ ఇతర సంస్థల నుంచి రూ.362 కోట్ల విలువైన ఆర్డర్‌లను పొందినట్లు తెలిపింది.

# ‘టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్’ బుమ్రా



భారత పేస్‌గన్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఐసీసీ పురుషుల ‘టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్’ అవార్డుకు ఎంపికయ్యాడు. గతేడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన బుమ్రా ఆడిన 13 మ్యాచ్‌ల్లో 14.92 సగటుతో 71 భారత పేస్‌గన్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఐసీసీ పురుషుల ‘టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్’ అవార్డుకు ఎంపికయ్యాడు. గతేడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన బుమ్రా ఆడిన 13 మ్యాచ్‌ల్లో 14.92 సగటుతో 71 వికెట్లు పడగొట్టాడు. 2024 భారత జట్టు విజయాల్లో బుమ్రాదే కీలకపాత్ర. ‘టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్’ అవార్డు కోసం ఇంగ్లండ్ ప్లేయర్లు బ్రూక్, రూట్, కమిందు మెండిస్ (శ్రీలంక) పోటీపడినా.. వారందరిన్నీ వెనక్కునెట్టి బుమ్రా అవార్డును సొంతం చేసుకొన్నాడు. 2018లో విరాట్ కోహ్లీ తర్వాత ఈ అవార్డుకు ఎంపికైన భారత ఆటగాడిగా నిలిచాడు.వన్డేల్లో స్మృతి: మహిళల అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో పరుగుల వరదపారించిన భారత డాషింగ్ బ్యాటర్ స్మృతి మంధాన ఐసీసీ మహిళల ‘వన్డే క్రికెటర్ ఆఫ్ ద ఇయర్’ అవార్డును దక్కించుకొంది. లారా వొల్వార్డ్ (దక్షిణాఫ్రికా), టామీ బ్యూమాంట్ (ఇంగ్లండ్), హేలీ మాథ్యూస్ (వెస్టిండీస్) కూడా అవార్డు కోసం పోటీపడ్డారు. అయితే, గతేడాది 13 ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 747 పరుగులు సాధించిన మంధాన ఈ అవార్డును సొంతం చేసుకొంది. 2018, 2022లో మంధాన ‘ఉమెన్ క్రికెటర్ ఆఫ్ ద ఇయర్’గా నిలిచింది.

# భారత జీఎం వైశాలికి షేక్‌హ్యాండ్ ఇవ్వనన్నాడు



ఇక్కడ జరుగుతున్న టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్‌లో ఉజ్బెకిస్థాన్ గ్రాండ్‌మాస్టర్ నోడిర్బెక్ యాకుబోయెవ్ ప్రవర్తించిన తీరు విమర్శలకు దారి తీసింది. ఎల్లెడెలా విమర్శలు వెల్లువెత్తడంతో. భారత జీఎం వైశాలికి షేక్‌హ్యాండ్ ఇవ్వనన్నాడు తర్వాత వివరణ ఇచ్చుకున్న ఉజ్బెక్ ఆటగాడువికాన్ జీ: ఇక్కడ జరుగుతున్న టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్‌లో ఉజ్బెకిస్థాన్ గ్రాండ్‌మాస్టర్ నోడిర్బెక్ యాకుబోయెవ్ ప్రవర్తించిన తీరు విమర్శలకు దారి తీసింది. ఎల్లెడెలా విమర్శలు వెల్లువెత్తడంతో తర్వాత అతడు క్షమాపణ చెప్పాడు. ఇంతకీ ఏమైందంటే..నోడిర్బెక్‌తో చాలెంజర్స్ నాలుగో రౌండ్‌కు ముందు అతడితో వైశాలి కరచాలనం చేయబోయింది. కానీ ఉజ్బెక్ ఆటగాడు అందుకు నిరాకరించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో..యాకుబోయెవ్ తీరుపై చెస్ అభిమానులు, నెటిజన్లు మండిపడ్డారు. దాంతో తన ప్రవర్తనపై 23 ఏళ్ల నోడిర్బెక్ వివరణ ఇచ్చాడు. ‘వైశాలి, ఆమె సోదరుడిపట్ల నాకెంతో గౌరవం ఉంది. మతపరమైన ఆచారాల కారణంగా ఇతర స్త్రీలను తాకను. అయితే నా ప్రవర్తనతో వైశాలి నొచ్చుకున్నట్టయితే క్షమించాలి’ అని నోడిర్బెక్ కోరాడు.

# 34 ఏళ్ల తర్వాత..పాక్ గడ్డపై విండీస్ విజయం



**ముల్తాన్:** పాకిస్థాన్‌తో మూడు రోజుల్లో ముగిసిన రెండో టెస్టులో వెస్టిండీస్ 120 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. అలాగే రెండు టెస్టుల ఈ సిరీసను 1–1తో సమం చేసింది. 1990, నవంబరులో విండీస్ జట్టు పాక్‌లో చివరిసారి టెస్టు నెగ్గింది. తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు తీసిన లెఫ్టామ్ స్పిన్నర్ జోమెల్ వారికన్ ఈ సారి 5 వికెట్లతో దెబ్బతీశాడు. 254 పరుగుల ఛేదనలో ఓవర్‌నైట్ స్కోరు 76/4తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆతిథ్య జట్టు 133 రన్స్‌కే కుప్పకూలింది. బాబర్ (31), రిజ్వాన్ (25) మాత్రమే రాణించారు. సింక్లెయిర్‌కు 3, మోటీకి 2 వికెట్లు దక్కాయి. ఓవరాల్‌గా రెండు టెస్టుల సిరీసలో స్పిన్నర్లకే 69 వికెట్లు లభించడం ఇదే తొలిసారి. తొలి ఇన్నింగ్స్‌లో విండీస్ 163, పాక్ 154 పరుగులు, విండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 244 రన్స్ సాధించాయి.

# రంజీ బరిలో కోహ్లీరంజీ ట్రోఫీ బరిలో దిగుతున్నాడు



**న్యూఢిల్లీ:** పుష్కర కాలం తర్వాత విరాట్ కోహ్లీ రంజీ ట్రోఫీ బరిలో దిగుతున్నాడు. ఈనెల 30 నుంచి ఇక్కడి అరుణ్ జైట్లీ స్టేడియంలో రైల్వేసతో జరిగే మ్యాచ్‌లో విరాట్ ఆడనున్నాడు. ఈమేరకు సోమవారం ప్రకటించిన ఢిల్లీ జట్టులో కోహ్లీ పేరు కూడా ఉంది. ప్రాక్టీస తోపాటు మ్యాచ్ సందర్భంగా కూడా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టనున్నట్టు ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ సంఘం (డీడీసీఏ) కార్యదర్శి అశోక్ శర్మ తెలిపాడు. మామూలుగా రంజీ మ్యాచ్‌లకు స్టేడియంలో ఒకటే స్టాండులో అభిమానులకు ఉచిత ప్రవేశం కల్పిస్తారు. కానీ విరాట్ ఆడుతుండడంతో మూడు స్టాండ్స్‌లో ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించాడు.ఇదిలావుండగా హరియాణాతో జరిగే మ్యాచ్‌లో కర్ణాటక తరపున కేఎల్ రాహుల్ ఆడనున్నాడు. హైదరాబాద్ తరపున పేసర్ సిరాజ్, సౌరాష్ట్ర తరపున జడేజా ఆడడానికి సమ్మతి తెలిపారు. అయితే, బీసీసీఐ అవార్డుల కార్యక్రమం కారణంగా రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్ ముంబై ఆఖరి లీగ్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండడం లేదు.

# వారానికి నాలుగు రోజులే పని.. ఉద్యోగుల సంతోషం



మీరు కార్పొరేట్ కంపెనీలో పనిచేస్తున్నారా. అయితే వారానికి ఐదు రోజులు పనిచేయాల్సిన పనిలేదు. ఎందుకంటే ఇప్పుడు వారంలో 4 రోజుల పనిదినాల నిర్ణయానికి ఆమోదం తెలిపారు. దీనిని తాజాగా యునైటెడ్ కింగ్‌డమ్ దీనిని అమలు చేస్తున్నారు. 200 కంటే ఎక్కువ కంపెనీలు తమ ఉద్యోగుల కోసం నాలుగు రోజుల పని వారాన్ని అంగీకరించాయి. ఈ సంస్థలు సమిష్టిగా 5,000 మందికి పైగా ఉద్యోగులను నియమించుకున్నాయి. వీటిలో ఎక్కువ భాగం ఛారిటీ, మార్కెటింగ్, టెక్నాలజీ వంటి రంగాలకు చెందినవి. 4 డే వీక్ ఫౌండేషన్ ద్వారా ప్రచారం చేస్తున్న ఈ నిర్ణయానికి ఇప్పుడు సానుకూలంగా నిర్ణయం వచ్చిందని చెప్పవచ్చు.

ఇప్పటికే పలు కంపెనీల్లో..ఇది ఉద్యోగులు, యజమానులు ఇద్దరికీ ఉపయోగకరమైనదని అనేక బ్రిటిష్ కంపెనీలు ఇప్పటికే ఈ విధానాన్ని విజయవంతంగా అనుసరిస్తున్నాయి. ప్రారంభంలో మార్కెటింగ్, ప్రకటనలు, ప్రజా సంబంధాలు వంటి రంగాలలో మార్పును ఆమోదించాయి.


# చిరంజీవి, కీరవాణితో మల్లిడి వశిష్ఠ.. విశ్వంభర కొత్త అప్‌డేట్ ఏంటో తెలుసా?

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి విశ్వంభర బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.తాజాగా డైరెక్టర్ వశిష్ఠ చిరంజీవి, ఎంఎం కీరవాణికి ధన్యవాదాలు తెలుపుతూ వారితో దిగిన ఫొటోను షేర్ చేశాడు. మ్యూజిక్ సిట్టింగ్స్ గురించి తెలియజేస్తూ.. ప్రేక్షకుల కోసం మీరు, కీరవాణి రెడీ చేసిన రషెస్ కోసం ఎదురుచూస్తున్నట్టు




తన ఎక్జయిట్‌మెంట్‌ను తెలియజేశాడు. ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. మే 9న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. విశ్వంభర ఉండబోతుందట.

## తారక్, హృతిక్ రోషన్ వార్ 2లో మహేశ్ బాబు.. క్రేజీ టాక్‌లో నిజమెంత..?




గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ కాంబోలో వస్తోన్న ప్రాజెక్ట్ వార్ 2. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో స్పై జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ గురించి ఆసక్తికర వార్త రౌండప్ చేస్తోంది.మూవీ లవర్స్, అభిమానులకు థ్రిల్లింగ్ ట్విస్ట్ ఇచ్చేలా టాలీవుడ్ స్టార్ యాక్టర్ మహేశ్ బాబు కూడా ఈ సినిమాలో భాగం కాబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఇందులో మహేశ్ బాబు నటించడం లేదని, వార్ 2 తెలుగు వెర్షన్‌కు వాయిస్ అందించబోతున్నాడని బీటౌన్ సర్కిల్ టాక్. అంతేకాదు హిందీ వెర్షన్‌కు రణ్‌బీర్ కపూర్ వాయిస్ అందించబోతున్నాడట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని తెలుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే వార్ 2 జూనియర్ ఎన్టీఆర్-మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న రెండో సినిమా కానుంది. మహేశ్ బాబు ఇప్పటికే తారక్ నటించిన బాద్ షా సినిమాకు వాయిస్ ఓవర్ అందించాడని తెలిసిందే. ఇప్పటికే మేకర్స్ షేర్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ

## కొన్ని సార్లు బాధపెడుతుంది.. గేమ్ ఛేంజర్‌పై అంజలి




గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటించిన ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్ శంకర్ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలు అందుకోలేకపోయింది.పలు ప్రాంతాల్లో మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించారు. అంజలి నటించిన పార్వతి పాత్రకు మంచి స్పందన వచ్చింది. కాగా అంజలి వన్ ఆఫ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లోకానుంది.

## తొలిసారి సీనియర్ హీరోతో.. ప్రభాస్ హీరోయిన్ మాళవిక మోహనన్ కొత్త సినిమా ఇదే..!



సోషల్ మీడియాలో ఎప్పటికపుడు కొత్త కొత్తగా ట్రెండీ లుక్‌లో మెరిసిపోతూ అభిమానులు, ఫాలోవర్లకు నిద్రపట్టకుండా చేస్తుంది మలబారు సోయగం మాళవిక మోహనన్. ఈ బ్యూటీ ప్రస్తుతం గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్‌తో కలిసి రాజాసాబ్ సినిమాలో నటిస్తుందని తెలిసిందే. తొలిసారి తెలుగులో నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.తాజాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ బ్యూటీ కెరీర్‌లో తొలిసారి ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేసేందుకు రెడీ అయింది. మాళవిక మోహనన్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ మోహన్‌లాల్ హృదయపూర్వంలో హీరోయిన్‌గా ఫైనల్ అయిందని ఇండస్ట్రీ సర్కిల్ సమాచారం. మాళవిక మోహనన్ ఓ సీనియర్ హీరోతో రొమాన్స్ చేయడం ఇదే తొలిసారి కావడంతో సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.ఫ్యామిలీ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని సత్యన్ అంథిక్కడ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీలో సంగీత, సిద్ధిఖీ, సంగీత్ ప్రతాప్, నిషాన్, లలు అలెక్స్, జనార్ధనన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## తారక్, హృతిక్ రోషన్ వార్ 2లో మహేశ్ బాబు.. క్రేజీ టాక్‌లో నిజమెంత..?




గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ , బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ కాంబోలో వస్తోన్న ప్రాజెక్ట్ వార్ 2. అయాన్ ముఖర్జీ డైరెక్షన్‌లో స్పై జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ గురించి ఆసక్తికర వార్త రౌండప్ చేస్తోంది.మూవీ లవర్స్, అభిమానులకు థ్రిల్లింగ్ ట్విస్ట్ ఇచ్చేలా టాలీవుడ్ స్టార్ యాక్టర్ మహేశ్ బాబు కూడా ఈ సినిమాలో భాగం కాబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఇందులో మహేశ్ బాబు నటించడం లేదని, వార్ 2 తెలుగు వెర్షన్‌కు వాయిస్ అందించబోతున్నాడని బీటౌన్ సర్కిల్ టాక్.అంతేకాదు హిందీ వెర్షన్‌కు రణ్‌బీర్ కపూర్ వాయిస్ అందించబోతున్నాడట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని తెలుస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే వార్ 2 జూనియర్ ఎన్టీఆర్-మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న రెండో సినిమా కానుంది. మహేశ్ బాబు ఇప్పటికే తారక్ నటించిన బాద్ షా సినిమాకు వాయిస్ ఓవర్ అందించాడని తెలిసిందే.ఇప్పటికే మేకర్స్ షేర్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.

## పాకిస్థాన్‌లో పెళ్లి.. స్విట్జర్లాండ్‌లో హనీమూన్.. మూడో పెళ్లిపై రాఖీ సావంత్ సంచలన ప్రకటన



బాలీవుడ్ సెక్స్ క్వీన్‌గా పేరుగాంచిన రాఖీ సావంత్ తన చేష్టలు, మాటలతో తరచూ వార్తల్లో నిలుస్తుంటుంది. కర్ణాటకకు చెందిన కార్ల వ్యాపారి అదిల్ ఖాన్ దురానీ రహస్యంగా వివాహం చేసుకున్న ఆమె.. ఆ తర్వాత కొన్ని రోజులకే అతడితో విడిపోయింది. తాజాగా రాఖీ సావంత్ మరో పెళ్లికి సిద్ధమైంది. ఈ మేరకు మూడో పెళ్లిపై సంచలన ప్రకటన చేసింది. పాకిస్థాన్‌కు చెందిన నటుడు నిర్మాత డోడి ఖాన్‌ను వివాహం చేసుకోబోతున్నట్లు ప్రకటించింది.ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించింది రాఖీ. పెళ్లి విషయంలో తనకు చాలా ప్రతిపాదనలు వస్తున్నట్లు తెలిపింది. పాకిస్థాన్‌కు చెందిన నటుడు, నిర్మాత డోడి ఖాన్ త్వరలో వివాహం చేసుకోబోతున్నట్లు ప్రకటించింది. గతంలో జరిగిన వివాహాల కారణంగా తాను ఎలా వేధింపులకు గురయ్యానో ఈ సందర్భంగా గుర్తు చేసుకుంది. పాకిస్థాన్‌లో తనకు చాలా మంది అభిమానులు ఉన్నారని.. ఆ దేశ ప్రజలను తాను ప్రేమిస్తున్నట్లు పేర్కొంది.డోడి ఖాన్‌తో వివాహం పాకిస్థాన్‌లో ఇస్లామిక్ సంప్రదాయం ప్రకారం చేసుకోనున్నట్లు తెలిపింది. రిసెప్షన్ మాత్రం భారత్‌లో ఉంటుందని పెళ్లి తర్వాత హనీమూన్ కోసం స్విట్జర్లాండ్ లేదా నెదర్లాండ్స్‌కు వెళ్లనున్నట్లు చెప్పింది. చివరిగా పెళ్లి తర్వాత దుబాయ్‌లో స్థిరపడనున్నట్లు రాఖీ సావంత్ వెల్లడించింది. ఇక రాఖీ ప్రకటన నేపథ్యంలో డోడి ఖాన్ తన ఇన్‌స్టా ఖాతాలో ఓ వీడియో షేర్ చేశాడు. 'రాఖీ జీ మన బరాత్ భారత్‌లోనా దుబాయ్‌లోనా' అంటూ ప్రశ్నించాడు. ప్రస్తుతం ఈ వీడియో, రాఖీ సావంత్ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. ఇదంతా పబ్లిసిటీ స్టంట్ మాత్రమే అని, వాళ్లిద్దరూ పెళ్లి చేసుకోరు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా, రాఖీ సావంత్.. ఆదిల్ ఖాన్ దురానీని రహస్యంగా పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. తాము పెళ్లి చేసుకున్నాం అంటూ 2023 జనవరిలో ప్రకటించారు. అయితే వీరి వివాహబంధం ఎన్నో రోజులు కొనసాగలేదు. ఆరు నెలలైనా తిరక్కముందే వివాహ బంధానికి ముగింపు పలికారు. ఆదిల్ తనను మోసం చేశాడంటూ రాఖీ పోలీసులను ఆశ్రయించింది. తనను హింసిస్తున్నాడంటూ ఫిర్యాదు చేసింది. తన డబ్బును కూడా యథేచ్ఛగా వాడుకుంటున్నాడని ఆరోపించింది. దీంతో పోలీసులు ఆదిల్‌ను అరెస్ట్ చేశారు. ఐదు నెలల తర్వాత జైలునుంచి విడుదలైన ఆదిల్.. ఆ తర్వాత బిగ్ బాస్ 12 కంటెస్టెంట్ సోమి ఖాన్ రెండో పెళ్లి చేసుకొని అందిరికీ షాక్ ఇచ్చాడు. అదిల్ కంటే ముందు రాఖీ సావంత్.. వ్యాపారవేత్త అయిన చేసుకుంది.

## ఏం చేయడానికైనా సిద్ధమేనా అని అడిగారు.. కాస్టింగ్ కౌచ్‌పై నటి షాకింగ్ కామెంట్స్



సినీ ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్ అంశం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. అవకాశాల కోసం వెళ్లినప్పుడు, చిత్రీకరణ సమయంలో కొందరు తారలు కాస్టింగ్ కౌచ్‌కు గురవుతున్నారు. తమకు ఎదురైన ఆ చేదు అనుభవాలను ఏదో ఒక సందర్భంలో బయటపెడుతున్నారు. తాజాగా సౌత్ ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్ గురించి బాలీవుడ్ నటి ఫాతిమా సనా షేక్ షాకింగ్ కామెంట్స్ చేశారు.
అమీర్ ఖాన్ నటించిన 'దంగల్' సినిమాతో తెరంగేట్రం చేసిన ఫాతిమా సనా షేక్ తన కెరీర్ తొలినాళ్లలో ఎదురైన కాస్టింగ్ కౌచ్ అనుభవాలను ఓ ఇంటర్వ్యూలో తాజాగా పంచుకున్నారు. 'ఓ సినిమా కోసం ఆడిషన్‌కు వెళ్లాను.

## గెట్ రెడీ ఫ్యాన్స్.. పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు నుంచి అదిరిపోయే వార్త



టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ కాంపౌండ్ నుంచి వరుస సినిమాలు వస్తున్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.ఈ మూవీ మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేశారని తెలిసిందే. ఈ పాటను పవన్ కల్యాణ్ పాడగా.. దీనికి సంబంధించిన బీటీఎస్ వీడియోను జనవరి 29 మధ్యాహ్నం 2 గంటలకు లాంచ్ చేయనున్నట్టు డబ్బింగ్ స్టూడియో స్టిల్ షేర్ చేశారు.ఏం గుల్పామ్ ఏం గురాయించి చూస్తున్నవ్ భయపెట్టనీకా..? ఓహో చాలా మందిని చూసినాంలే బిడ్డా. హే మునిమాణిక్యం చూసినవా.. గురాయించి చూస్తుండు బేటా.. మన లెక్క తెల్వదు.. వినాలి.. వీరమల్లు మాట చెబితే వినాలి.. అంటూ తెలంగాణ యాసలో పవన్ కల్యాణ్ స్టైల్‌లో సాగుతున్న ఈ సాంగ్ లిరిక్స్ అభిమానులను థ్రిల్ చేస్తున్నాయి.ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు.

## ఏంటీ సినిమా షూటింగ్ మొదలైందా..? తారక్ టీం క్లారిటీ



గతేడాది కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన దేవర పార్టు 1తో బాక్సాఫీస్‌ను షేక్ చేశాడు జూనియర్ ఎన్టీఆర్ ఈ గ్లోబల్ స్టార్ కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో నటిస్తోన్న చాలా రోజుల తర్వాత ఈ క్రేజీ సినిమాకు సంబంధించిన వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ మూవీ షూటింగ్ మొదలైనట్టు వార్తలు ఊపందుకున్నాయి.అయితే ప్రస్తుతానికి ఈ వార్తలు పుకార్లు మాత్రమేనని పీఆర్ టీం నుంచి క్లారిటీ వచ్చింది. ఇక ఫిబ్రవరిలో చిత్రీకరణ మొదలు కానుందని తెలుస్తుండగా.. మేకర్స్ దీనిపై ఏదైనా అధికారిక ప్రకటన జారీ చేస్తారేమో చూడాలి. ఈ చిత్రాన్ని 2026 జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారని తెలిసిందే. ఈ చిత్రంలో సప్తసరాగాలు దాటి ఫేం రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుంది.తారక్ మరోవైపు దేవర పార్టు 2 కూడా చేస్తున్నాడని తెలిసిందే. పార్టు 2కు సంబంధించి ఇప్పటికే కొంతభాగం షూట్ పూర్తయినట్టు తెలుస్తుండగా.. మిగిలిన భాగం ఎప్పుడు పూర్తవుతుందనేది క్లారిటీ రావాల్సి ఉంది. దీంతోపాటు అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్ 2 సినిమాలో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీలో హృతిక్ రోషన్ మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు.ఈ చిత్రం బంగ్లాదేశ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథతో ఉండబోతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో కొడుతోంది.

# ధనుష్, నయనతార మధ్య వివాదం.. నెట్‌ఫ్లిక్స్ పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు

బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార తమిళ స్టార్ నటుడు ధనుష్‌మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్ గతేడాదిన నవంబర్‌లో మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై దావా వేశారు. అయితే, ధనుష్ దావాను నెట్‌ఫ్లిక్స్ సవాల్ చేసింది. ధనుష్ చేసిన కాపీరైట్ దావాను తిరస్కరించాలంటూ నెట్‌ఫ్లిక్స్ ఇండియా మద్రాసు హైకోర్టు పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది.




ఇంతకీ ఏం జరిగిందంటే..?నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు.ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో అందుకు నష్టపరిహారంగా 10కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తూ నయనతార టీమ్‌కు ధనుష్ లీగల్ నోటీసులు పంపారు. దాంతో మనసు నయనతార.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861